ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

సంపుటము ౧౫. { శుక్ల నామసంవత్సరము శ్రావణభాద్రపదమాసములు. } సంచిక ౩.

బ్ర. శ్రీ. శే. వేదము వేంకటరాయశాస్త్రి స్మృతి.

ఆంధ్రవిద్యావాచస్పతి, దోమా వేంకటస్వామి గుప్తగారు, మదరాసు.

గీ. అస్తమించితివా? సమస్తాంధ్రదేశ
గతబుధమనోంబుజాత భాస్కరుఁడ! లోక
శాస్త్రపూర్ణ సద్బిరుదాభిరామ! సుజన
గేయ! వేదము వేంకటరాయశాస్త్రి!!

సీ. ఆంధ్రగీర్వాణ విద్యామహాంభోరాశి
కలశసంభవుభాతిఁ గ్రోలె నెవఁడు?
శృంగారనైషధ శ్రీనాథకృతిసుధా
వార్ధిమంథాన మెవ్వానిప్రతిభ?
వేద మన్వయమున వెలసి, యన్వర్థకు
లాభిధానుండయి యలరె నెవఁడు?
అభినవమల్లినాథాఖ్య గౌరవమంది
వ్యాఖ్యాతృమణియనఁ బ్రబలె నెవ్వఁ?

గీ. డమరనాముక్తనూల్యదోదారవస్తు
తారకాచలభిక్షుమాకుమారుఁ డెవఁడు?
మేఘదూతదూతయనంగ మించెనేని
ప్రజ్ఞ? అతఁ డేడి? వేంకటరాయశాస్త్రి?

మ. అవురా! "సర్వదిగంత పండితచమూవ్యాహారసంభద్గతుల్
భవదీయాశయపంకజాత వికళద్వ్యాఖ్యామరందాదృతిన్
జవినింజెంది, మనోజ్ఞతం బొరయుహెచ్చై" యన్న సత్కీర్తి గా
రవమునన్, వేంకటరాయశాస్త్రి! తగసర్వత్ర స్ఫురద్రీతిఁగం
టివి; త్వద్భవ్యయశశ్శరీరము సదానిల్చుంగదా? యుర్వరన్.

సీ. నీవిమర్శన మహానిపుణతకుఁ బ్రసన్న
రాఘవకృతివిమర్శనము సాక్షి
నీనాటకరచన నిపుణతకుఁ బ్రతాప
రుద్ర సత్కావ్యచిన్ముద్రసాక్షి!
నీదు గీర్వాణవాఙ్నిపుణత కలమేఘ
దూతబోధనసువైఖరియె సాక్షి!
నీయాంధ్రవాఙ్మయనిపుణతకు న్నైష
ధాదికృతివ్యాఖ్య లలరుసాక్షి!

గీ. నీయుపన్యాస నిర్ణిద్రనిపుణతకును
వీనులను నేఁటికిన్నన్ను వినుచునున్న
నీదు శిష్యనికాయమే నెగడుసాక్షి!
రమ్యసత్కీర్తి! వేంకటరాయశాస్త్రి!!

శా. కాళీదాసముఖాది సత్కవులరంగత్సంస్కృతగ్రంథ రా
జీలీలాగతులల్ల వాక్తరుణి సుశ్రీలాస్యముల్; వాని యు
ద్వేలానందము నొంది, పిమ్మట, "స్వయంతీర్ణః పరాంస్తారయేత్"
నాలోకోక్తిఁ దెలుంగులీవిజగతిన్ సన్మోదమున్ గ్రంథముల్
చాలన్ వ్రాసియుఁ బంచిపెట్టితివి ప్రాజ్ఞశ్రేణికిన్; మాట లిం
కేలా? నీవు సమస్తరీతులను నెంతేధన్యతఁ గాంచి నా
వాలిన్; వేఁకటరాయశాస్త్రి! చనినావా స్వర్గసీమంగరన్??

శా. గీర్వాణాంధ్రః విశ్వసారమని సత్కీర్తింబొడంగన్న నీ
యుర్వీనాథ్యవినుత్య ప్రతిపీయూషంబు స్వర్గంబునం
దిర్వాణం దలంతున్నధానసము గేరింతిల్ పొసర్పంగ, ని
య్యుర్వీమండలివీడి నీవు చనినావో? నాకలోకానకున్??

శా. ఘంటాప్రోక్తిగ జెప్పనాఁడ, సనఘా! త్వన్మండలిన్ బూని, యే
లుంటాకుల్ గొనిపోవఁజాలని శుభశ్లోకంబుతో నొప్పు ని
ష్కాంటక్యప్రభ నొప్పుగ్రంథరచనం గన్నావు సత్కీర్తి విం
న్నంటన్; వేంకటరాయశాస్త్రి! మెపుడున్ నాశంబు లేకుండగన్!!

శా. ఈమద్రాసున నిన్నినాళ్ళమని, యిస్సీ! పూర్వజన్మాఘపుం
బ్రామాణ్యమ్మున నిమ్ములం దరిసి, మీపజ్జన్ దగం బొల్చి, వి
ద్యామాద్యద్భవదీయవాక్యమకరందంబుల్ వడిం గ్రోలలే;
దీనైనిస్వర్గము నీవుగాంచ, నిటులెన్నం బద్యగద్యంబులే
నీమేకొల్పుట ప్రాణవర్జితతనూ శృంగారమే కాదె? శా
నీమన్వంతరముం జిరంతనముగా నిండాఱ నాత్వద్యశో
స్సీమంతిన్యతిలాలనంబులు కరంబుల్లంబునం బొంగ నెం
తో మమ్ముం గరఁగించు, శాస్త్రిసుకవీ! వేదోదారవంశోదయా!!

శా. శాంతిన్, భూమిని వీడు వారలమతుల్ స్వర్గంబునం గాంచ, సు
స్వాంతుల్ వారిహితుల్ తలంతు; రది యట్లౌఁ గాక; నీస్వాంతపున్
శాంతిం గోరియు మేము వేఁడవలెనే చయ్యన్ రమాకాంతు? సి
ద్ధాంతంబయ్యె "భవత్కృతామలకృతివ్యాలోలభావంబు; లే
చింతాదంతురితాంతరంగునయినన్ జిత్తార్తినిం బాపి యున్
సంతోషంబును జేఁదఁజేయు"నని, యాసత్కీర్తి రయొప్పారు; శ్రీ
కాంతాంఘ్రిద్వయపంకజాతమధుపగ్రామాకయోపేత! నై
రంతర్యాంచితతృప్తికూనిత! మహారాజన్యరాజద్విర
స్సంతానోరుకిరీటరత్ననికరాంచత్పాదకంజాత; భ
వ్యాంతర్వాణివికాసగేహ! విలసత్పాండిత్యశౌండీర్య! యి
ట్లింతో యొప్పకుఁగాని లోకగతిగా హృత్పద్మశాంత్యాప్తి నీ
కెంతేఁ గొల్వఁగ వేఁడువార మొగి; ముక్తిం దూవమాస్యామనః
కాంతా! వేంకటరాయశాస్త్రి! బుధలోకధ్యేయనారాయణున్!!

మ. సతతస్వీయకవిత్వవైభవజితస్వర్వాహినీ వేఁకుఁడం
చితదిఙ్మండలమండనామలయశశ్శ్రీమూర్తి శ్రీనాథుఁ డీ
క్షితికిం బాసి, దివి జనంగ 'నట' నర్థిం బొల్చుకవ్యగ్రణుల్
మతిలో నంగడు ఖేదిఁ జెందితుము "గింక త్రవ్యతామూఢులై
వితతప్రాభవులై, బృహస్పతికి వేవేవన్నఁ జేరంగనై;
రతుల శ్రీయుతతత్త్వవిప్రభుకృతి వ్యాఖ్యాతృరత్నంబవీ
వృతగన్ బండితమండలీవినమితప్రోద్యన్మహావైభవ
స్థితిమైనాకముఁ జేర, నాకకవులెంతే స్వాంతమం దుం గలం
గి, తమోదేశములం గనం జనరె? సత్కీర్తిప్రభాయుక్తి భూ
షిత! శ్రీ వేంకటరాయశాస్త్రి! కవితాశ్రీమానితోద్యన్నతీ!!

త్రిలింగము-తెలుఁగు-తెనుఁగు-ప్రతివాదము.

శ్రీ విక్రమదేవవర్మగారు.

ఆ: సా: పరిషత్పత్త్రికయొక్క ౧౭ వ సంపుటము ౨ వ సంచికయందుఁ బ్రకటింపఁబడిన విద్యాప్రవీణ శ్రీ బులుసు వేంకటరమణయ్యగారి "త్రిలింగము-తెలుఁగు-తెనుఁగు" అను వ్యాసమునందు "మఱికొందఱు త్రిలింగమునుండి తెలుఁగు పుట్టలేదనియు ఉత్కలింగమునుండి యుత్కళము పుట్టినట్లే తలఃకళింగమునుండి తెలుఁగు పుట్టినదని చెప్పుచున్నారు. కాని దానిని విశ్వసింపఁదగిన ప్రమాణములు లేవు." అను వాక్యద్వయము గలదు. తలకళింగమునుండి తెలుఁగు పుట్టినదని చెప్పినవారు "మఱికొందఱు" గాక, నేనే యగుటవలనఁ దత్ప్రతివాదరూపముగా నే నీచిన్నివ్యాసమును వ్రాయవలసివచ్చెను. సహృదయులు సత్యము నారయుదురుగాక.

ఇప్పుడు నా కఱువదియేండ్లవయస్సు. "త్రిలింగభవము తెలుఁగు" "త్రినగభవము తెనుఁగు" అనుపదముల బొబ్బ యింత నాచిన్నతనమునుండియు నా చెవిసోఁకుచుండుటవలన నాకించుక చెవుడుగలిగినవచ్చును. అట్లుండ విద్యాప్రవీణుఁడుగారు నిజవ్యాసమునందు నప్పరీతికపదముల నట్లే నిరూపించుట నూతనవిషయముగాదు. కాని తెలుఁగుదేశముయొక్క దక్షిణసీమ మంథన సమీపమునఁగల కాళేశ్వరమనియు నుత్తరసీమ గంజాము మండలమందలి ఛత్రపురమనియు నిరూపించుట నూతనవిషయమేయగును. అట్లెల్లల నిరూపించి తెలుఁగుదేశమును గుఱుచపఱచుట శోచనీయము. ఎల్ల నేర్పఱచుటకు విద్యాప్రవీణుఁడుగారికిఁ గావలసినవి యొకలింగము నొకకొండయును మాత్రమె కనుకఁ జిన్నకొండయును రామలింగేశాఖ్యగల లింగమును గలుగు రామేశ్వరము తెలుఁగుదేశపు దక్షిణసీమ యనియు, హిమాచలమును సంయున్న కేదారేశాఖ్యగల లింగమును దదుత్తరసీమ యనియు నిరూపింపఁబడియున్నచోఁ దెలుఁగుదేశము సుదీర్ఘమై యొప్పియుండునుగదా! విద్యాప్రవీణుఁడుగారు బ్రహ్మాండపురాణమందలిదని యుదహరించిన "శ్రీశైలభీమకాళేశమహేంద్రగిరిసంయుతి"మను శ్లోకమునందలి భీమకాళేశులు కేదారేశరామలింగేశు లెట్లగుదురని కొందఱు వింతనొంది యడుగుదురేని, విద్యాప్రవీణుఁడుగారు ద్రాక్షారామభీమేశునకును మహేంద్రగిరిపైనున్న గోకర్ణేశ్వరునకు నభేద మొనర్పి సీమ నేర్పఱచుటవలన వారి యభేదసాధనమునే గైకొని భీమేశుఁడే కేదారేశుఁడు మఱి కాళేశుఁడే రామలింగేశుఁడని సమర్థింపవచ్చును. విద్యాప్రవీణుఁడుగారు గోదావరీమండలస్థిత భీమేశలింగమునకును గంజాముమండల

మందలి మహేంద్రగిరికిని ముడిపెట్టి యెల్ల నేర్పఱచుట మసిఁబూసి నేరేడుకాయ సేయుటయె.

మహేంద్రగిరిగలదేశము కళింగమని సుస్పష్టముగాఁ జెప్పఁబడిన "స ప్రతాపం మహేంద్రస్యమూర్ధ్ని తీక్ష్ణం న్యవేశయేత్" అను శ్లోకమును రఘువంశకావ్యమునందును నాయుపన్యాసమునందును విద్యాప్రవీణుఁడుగారు పఠించియుందురుగదా. అట్లయ్యు వారుమహేంద్రగిరిని దెలుఁగు దేశాంతర్గతము సేయుట యతివిచిత్రము! "శ్రీశైల భీమ కాళేశమహేంద్రగిరి సంయుత" మను శ్లోకము బ్రహ్మాండపురాణములోనిదని విద్యాప్రవీణుఁడుగారు సెలవిచ్చిరి. అది తత్పురాణమున నుండునేని, శ్రీశైల భీమకాళేశమహేంద్రగిరుల కూరుపే దానిని బ్రక్షిప్తమని చెప్పక చెప్పుచున్నది.

మన పురాణములలోనున్న పెక్కుశ్లోకములు మాత్రమే కాక, పెక్కుగాథలును బ్రక్షిప్తములనుట సుప్రసిద్ధము. "దేనియందు లేనిది బ్రహ్మాండపురాణమునందు" నను సామెత యుత్కళభాషయందుఁ గలదు. కనుక నుపరి కథితశ్లోకము నటుండ నిచ్చెదము.

అప్పకవియు నహోబలపండితుండును సీతారామాచార్యులును "త్రిలింగ" పదము ప్రకృతియనియు దాని వికృతియె "తెలుఁ" గనియుఁ జెప్పినంతనె వారిపలుకులను విజ్ఞులు విశ్వసింపరు. తెలుఁగుదేశమున నెన్నఁడును సంస్కృతము వ్యావహారికభాషగా నుండమిఁ దద్దేశము సంస్కృతసమాసయుక్తముగ "త్రిలింగదేశ" మని కాని "త్రినగదేశ" మని కాని వ్యవహరింపంబడియుండక, "తెలుంగునా" డని వాడఁబడుచుండెననుటయె యుక్తియుక్తము. కనుకఁ ద్రిలింగ త్రినగపదములను బ్రకృతులనుట యనుచితము. కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావుపంతులు లూహించినట్లు "తెలుంగు" పదమునె ప్రకృతియనుట సమంజసము. ఆపదమే "తెనుంగు" అయి పిమ్మట "తెలుఁగు" మఱి "తెనుఁగు" అయ్యెను. "త్రిలింగ, త్రినగ" ములను రెండుపదములు నర్వాచీనాంధ్రపండితులు కల్పించిన వికృతులనియె యెఱుంగఁదగును.

"తెలుంగు" పదమునకుఁ బ్రకృతి "తలకళింగ" మయియుండునని నేనే యూహించితిని; మఱి నమ్ముచున్నాను.

"శ్లో. యే నామ కేచిదిహ నః ప్రథయంత్యవజ్ఞాం
జానంతి తే కిమపి తాన్ప్రతి నైష యత్నః
ఉత్పత్స్యతేఽస్తి మమ కోఽపి సమానధర్మా
కాలో హ్యయం నిరవధిర్విపులా చ పృథ్వీ"

భాషానియమము.

వల్లాది రామకృష్ణశాస్త్రి చయనులుగారు.

వివిధభాషాభిజ్ఞులగునట్టియు ఆంధ్రభాషాభిమానము గలిగినట్టియు నాంధ్రదేశ చిరవాస్తవ్యులగు ప్రాజ్ఞలోక విజ్ఞాపనము.

దేశభాషల కన్నిటికిని వ్యాకరణములు తత్తద్దేశవాసులగు పురాతన పురుషులచే రచింపఁబడియున్నవి. వారికి పూర్వకాలమునఁగూడ నిట్టి నియామక గ్రంథములుండియుండును. భారతకాలమునఁగూడ దేశభాషలున్నట్లు విదుర యుధిష్ఠిరసంవాదమువలన తెలియనగును. తత్తద్దేశవాసులు వ్యవహారదశయం దించుమించుగా వ్యాకరణవిరుద్ధశబ్దములను ప్రదేశభేదములబట్టి వ్యవహరించుచున్నను గ్రాంథికముగా భాష నుపయోగించునప్పుడు వ్యాకరణానుసారముగనె వాడుదురు. అట్టిభాషయే పండితగ్రాహ్యమగును. కర్ణాటకభాషయందు మైసూరుప్రాంతమునకు ధార్వాడాప్రాంతమునకు చాలా వ్యత్యాసముకలదు. వ్యాకరణనియమమునకుమాత్ర మందరుబద్ధులగుదురు. కూరుచుండవలెను. అనుమాటకు కూతుకోబేకు అని మైసూరుప్రాంతమునను కూడిబేకు అని ధార్వాడాప్రాంతమునను వాడుదురు. చోళదేశమున కావలెను అను పదమునకు వేండం అనియొక ప్రాంతమునను, వేణుం అని మరియొకప్రాంతమునను వాడుదురు. ఇట్లే అన్నిదేశములందునను ప్రదేశభేదములనుబట్టి యవాంతరభేదము కలదు మనయాంధ్రదేశము.

శ్లో॥ ఆన్ధ్రత్వమాన్ధ్రభాషాచప్రాభాకర పరిశ్రమః।
తత్రాపియాజుషీశాఖానాల్పస్యతపసఃఫలం।
అహోభాగ్యమహోభాగ్యమాన్ధ్రదేశ నివాసినాం।
వ్యత్యస్తవర్ణం గాయన్తిశివనామపదేపదే।

యని దేశాన్తరస్థులగు పండితులచేత, భగవద్భక్తి యందునను భాషాప్రాశస్త్యమందునను వన్నెగాంచినది.

యైర్దేశస్త్రిభిరేషయాతి మహతీంఖ్యాతింత్రిలింగాఖ్యయా । యేషాం కాకతిరాజకీర్తినివహైః కైలాసశైలాఃకృతాః । తేదేవాః ప్రసరత్ప్రసాదమధురాశ్శ్రీశైలకాళేశ్వర। ద్రాక్షారామనివాసినః ప్రతిపదంత్వచ్ఛ్రేయసేజాగ్రతు॥

అని ప్రతాపరుద్రీయమందు చెప్పఁబడినవిధమున సుప్రసిద్ధపుణ్యక్షేత్రములెల్లలు గాఁగల త్రిలింగదేశమను నామాంతరముగూడ దీనికి గలదు.

ఇట్టిదేశమందు జన్మించిన మనలోఁ గొందరు భాషానియమములఁ బాటింపక యతిప్రాసనియమముల గమనింపక వ్యాకరణనియమముల నుల్లఘించుచు వ్యాసముల రచించుటయు, గ్రంథముల రచింపఁబూనుటయు దేశాంతరస్థులకు గూడ హాస్యాస్పదముకాక మానదు. భాషకు నైకరూప్యము స్థిరతనిచ్చును గాని యవ్యవస్థితత్వము స్థిరత నీయఁజాలదు. దేశభాషలందు తెలుఁగు లెస్స యని సకలభాషాభిజ్ఞుడగు కృష్ణదేవరాయలు నియమబద్ధయగు భాషను స్తుతించియుండును గాని గ్రామ్యమును స్తుతించియుండఁడు.

గాన ప్రాజ్ఞులందరు నేకాభిప్రాయముతోఁ బ్రాచీననియమబద్ధయగు నాంధ్రభాషయందే దృఢాభిసంధికలిగియుండుట యుక్తము. సకలదేశీయులచేత బాటింపఁబడు దేశీయవ్యాకరణనియమములను మనముల్లంఘనము చేయఁబూనుట యసంగతము. సంస్కృతభాషయందుగూడ లేని యతిప్రాసనియమములను ఆంధ్రమహాకవులు తెచ్చిపెట్టి పాటించుటకు అతీంద్రియములగు హేతువు లుండితీరును. దేశభాషలందుగూడ సర్పవృశ్చికాది విషనిరాసకములగు మంత్రములు గలవు. వానిని యథానియమముగా నుచ్చరింపవలయును. అన్యథా ఫలజనకములు కావు. అటులనే భాషానియమము బాటింపక రచించిన గ్రంథములనర్థదాయకము లగును. బహుజ్ఞుఁడగు నప్పకవి యట్టి యనర్థముల గొన్నిటి నుదాహరించెను.

వృత్త్యనుప్రాసరూపమున కావ్యశోభ ప్రాసమునకు దృష్టఫలము. యతులకు నక్షరానులోమ్యము సూక్ష్మేక్షికచే గాననగును.

చోళీపయోధర ఇవప్రకటోనతానాం నోగూర్జరీస్తన ఇవాతితరాంవిలీనః। అర్ధోగిరావ పిహితః పిహితశ్చకించిదాంధ్రీపయోధరఇ వాతితరాంనమింధే.
అని ప్రాచీనులు వర్ణించినవిధమున నాయాదేశవాసుల వేషములు పూర్వకాలమున నియతములై యుండెను. ప్రస్తుతము విదేశీయ విద్యాభ్యాస ప్రాభవమున నుచ్ఛృంఖలులగుచు నాంధ్రదేశవాసులగు స్త్రీపురుషులు నితరదేశవాసులకంటె నధికముగా శిఖాదులందునను వస్త్రధారణమందునను మార్పుల నందుచున్నవారు.

ఇదియంతయు మన బుద్ధిదౌర్బల్యమువలననే కలిగినది. నాతిప్రయోజనకము. భాషానియమోల్లంఘనముగూడ నిట్టిదే. పురుషుఁడు గాజులు తొడగికొని చీరె గట్టుకొనినయెడల వానిఁజూచి సాటివారలు నగుదురు. అట్లే ఒకదేశమువాఁడు దేశాంతరవాసివేష మనుకరించినను హాస్యాస్పదమగును. పగటివేషమువారలు హాస్యరసపోషకులగుట కిదియేకదా కారణము.

ఇదిగాక శ్రీకృష్ణాద్యవతారములను వ్యాసాదిమహర్షులను వారిగ్రంథములను పరిహసించుచు విపరీతార్థముల వ్రాయు పురుషు లిదివఱకే పుణ్యభూమియగు నాంధ్రదేశమం దావిర్భవించినట్లు తోఁచదు.

చెట్టుచివరకు కుక్కమూతిపిందెలు బుట్టు ననుసామెత ననుకరించుచు నట్టి యవతారములుగూడ మనదేశమం దావిర్భవించుచున్నయవి. ఇవియన్నియు నుత్పాతములు. అయశస్యములు. సకలలోకశ్లాఘనీయులును అణిమాదిసిద్ధిశాలురును పరమేశ్వరుని జ్ఞానశక్త్యవతారరూపులని యెంచఁబడిన మహనీయుల చరిత్రములందు మనబుద్ధిదోషముచేత నసంగతములున్నట్లు తోఁచినను తద్విద్వత్సమాగమముచేత నట్టి శంకల నివర్తింపఁజేసికొనుట యుక్తముగాని, వానిం గ్రంథరూపమున వెల్లడించి మతసిద్ధాంతరహస్యరూపముల నెఱుంగని సందిగ్ధచిత్తులగు పామరులఁ జెఱుచుట లోకాపకారముగాక మానదు. ఇట్టి వాసనలు మనచిత్తములందు ప్రబలకుండునట్లు తగు విమర్శనముఁ జేసికొనుట మన కర్తవ్యము. ఆంధ్రదేశనాయకులు అస్థిరభాషాఖ్యాతిని, ఆస్తికత్వప్రయుక్తమగు మతఖ్యాతిని వేషనియమఖ్యాతిని కాపాడుటకై బద్ధపరికరులగుదురుగాక. కొన్నిపత్త్రికలందును పుస్తకములందును ప్రాజ్ఞంమన్యులుచేయు నియమోల్లంఘనముఁ జూచియున్నాను. దాని నామోదించువారును కొందఱుగలరట, ఉండియుందురు. గనుకనే (జాలోదైవాదుచిత ఘటనా సంవిధాతా విధాతా) యనునభియుక్తోక్తి కలదు. వారి కందఱకును ఇట్టికృత్యములు న్యాయ్యములు కావని వినయముతో విన్నవించుచున్నవాఁడను.

సర్వశక్తులుగల పరమేశ్వరుఁడు వీరికిట్టి స్థిరబుద్ధి నొసఁగి దేశాంతరస్థులవలన వీరికి సంభవించు దోషముల యవమానములఁ దొలఁగించుఁగాక.

సంస్కృతదూతకావ్యోత్పత్తివికాసములు.

(గతసంచికావశేషము)

యీయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులుగారు.
(ఆన్ధ్ర)గీర్వాణసాహిత్యపరిషదధ్యక్షుఁడు; విజయనగరము.)

---

3 శ్లో. బాల్యే ష్వాలీష్వపి మనసిజం సాఽభివ్యఞ్జయన్తీ
పాణ్డ్యశ్యామా కతిచిదనయత్ కాతరా వాసరాణి
గన్తుం దేశాన్తర మథమథా వస్యశ్లైవ ప్రవృత్తం
గాఢోత్కణ్ఠా మలయపవనం సప్రణామం యయాచే. 3

కాఞ్చీపురము, చోళసీమన్తినులు, కావేరి యీక్రింది శ్లోకములలో నుపవర్ణింపఁబడియున్నవి.

4 శ్లో. లీలాగారై రమరనగరస్యాపి గర్వంహరన్తీం
గచ్ఛేః కాఞ్చీపుర మథదిశో భూషణం దక్షిణస్యాః
నక్తం యత్ర ప్రహరిక ఇవోజ్జాగరం నాగరాణాం
కుర్వన్ పాణిప్రణిహితధను ర్జాయతే పఞ్చబాణః. ౧౨

5 శ్లో. అభ్రం లీలావిహసితమివ శ్యావతామభ్యుపేతే
సద్యః ఫేనవ్యతికరమిషా దర్పయ త్యంశుకాన్తమ్
అమ్భః క్రీడాకుతుకరభసభ్రష్టచీనోత్తరీయే
యన్నారీణా మురసి సుబలావీచిహస్తైః సఖీవ. ౧౩

6 శ్లో. మన్యే మోహః కఠినసురతాయాసలబ్ధస్య తూర్ణం
దుష్ప్రాపస్తే పవన భవితా చోలసీమన్తినీభ్యః
కేవా తాసా మలకరచనా లీనసీలీసనాథే
గణ్డాభోగే మలయజపయః పిచ్ఛిలేన స్ఖలన్తి. ౧౪

7 శ్లో. హిత్వా కాఞ్చీ మవినయవతీ భక్తరోధోనికుఞ్జాం
తాం కావేరీ మనుసర ఖగశ్రేణివాచాలకూలామ్
కాన్తాశ్లేషా దపిఖలు సుఖస్పర్శ మిన్దుత్విషోఽపి
స్వచ్ఛం భిత్వా ప్రవణమనసోఽన్యమ్బుయస్యా లభీయః. ౧౫

ఈక్రిందిశ్లోకములో నంధ్రదేశము, గోదావరి, కళింగనగరియుఁ జేర్పఁబడినవి.

8 శ్లో. అన్ధ్రాన్ హిత్వా జనపదభువా గాఢగోదావరీకాన్ -
కాలిఙ్గస్యానుసర నగరీం నామతాం రాజధానీమ్
సమ్భోగాన్తే ముకులితదృశాం తత్ర వారాఙ్గనానామ్
అఙ్గగ్లానిం హర పరిహరన్ కేలివాతాయనేషు. ౨౧

ఈ క్రింది 3 శ్లోకములలో భిల్లస్త్రీలు, శబరకాంతలు, కేరళకాంతలు నుపవర్ణింపఁబడిరి.

9 శ్లో. స్వేచ్ఛారమ్యం విహర విహగవ్యాకులోత్తుఙ్గవృక్షే
విన్ధ్యోత్సఙ్గప్రణయిని వనే మానవత్యోఽపియత్ర
సఙ్గాయన్తే రహసి కరిణాం క్రూరమాకర్ణ్య శబ్దం
భర్తుః కణ్ఠే ప్రణిహితభుజావల్లయో భిల్లయోషాః ౨౪

10 శ్లో. స్వైరక్రీడారసికశబరీసిక్తరోధోనికుఞ్జాం
గచ్ఛే రేవా మభినవశుకశ్యామవంశీ వనేన
మన్యన్తే యత్పరిసరభువి ప్రౌఢసీమన్తినీనాం
లీలామానగ్రహమపి రతే రన్తరాయం యువానః. ౨౫

“పవనదూత” యందు నాయికావిరహవేదనము ౩౧ శ్లోకములలో (64-94 శ్లో) వర్ణింపఁబడియున్నది. ఈశ్లోకము లతిలోకకవితావైభవవిలసితములు. ఇట నాశ్లోకరత్నములు కొన్ని విమర్శనికషోపలమునఁ బరీక్షింపఁబడుఁగాక.

11 శ్లో. కీదృక్ కాన్తః కథయ తరలే వర్తతే యస్తవాన్త
ర్యత్నాదిత్థం సుభగ బహుశః పృష్టయాలీజనేన
నిఃశ్వాసోష్ణైః కథమపి తయా స్తమ్భితాస్రప్రవాహో
న్యస్తాదృష్టిర్లిఖితమదనే భిత్తిభాగే గృహస్య. ౬౭

12 శ్లో. నోత్తంసత్వం దృశమపి నయత్యుత్పలే బద్ధశోభా
మాల్యైః క్లాన్తా నభుజలతికా మక్ష్యసౌ సంవృణోతి
కద్ధోద్విగ్నా హ్యనయసహితా త్తాపసమ్పత్తి హేతో
రాలీనాస్తా దపిచ సహసా మీలితాక్షీ బిభేతి. ౬౯

13 శ్లో. ఆదాయాతో నయనపదవీం స్తమ్భయన్ పక్ష్మమాలాం
చుమ్బన్ గణ్డస్థలభువ ముఖో పీతబిమ్బాధరోష్ఠః
కుర్వన్ కణ్ఠగ్రహ మపి కుచోత్సఙ్గశయ్యాశయాన
స్తస్యాః స్వప్నః కిమివ నఖలు త్వద్వియోగే కరోతి. ౭౪

ఈ క్రిందిశ్లోకములు కవివృత్తాత్మకములు:—

14 శ్లో. దన్తివ్యూహం కనకలతికాం చామరం హైమదణ్డం
యో గౌడేన్ద్రా దలభత కవిక్ష్మాభృతాం చక్రవర్తీ
శ్రీధోయీకః సకలరసికప్రీతిహేతో ర్మనస్వీ
కావ్యం సారస్వత మివ మహామన్త్ర మేతజ్జగాద. ౧౦౧

15 శ్లో. గోష్ఠీబన్ధః సకలకవిభి ర్యావదావైదర్భరీతి
ర్యావద్గఙ్గా పరిసరభువి స్నిగ్ధభోగ్యా విభూతిః
సత్సుస్నేహః సదసి కవితాచార్యకం భూభుజాం మే
భక్తి ర్లక్ష్మీపతిచరణయో రస్తుజన్మాన్తరేఽపి. ౧౦౨

16 శ్లో. యావచ్ఛమ్భు ర్వహతి గిరిజాసంవిభక్తం శరీరం
యావ జ్జైత్రం కలయతి ధనుః కౌసుమం పుష్పకేతుః
యావ ద్రాధారమణతరుణీకేలిసాక్షీ కదమ్బ
స్తావ జ్జీయా త్త్రివిసరపతే రేష వాచాం విలాసః. ౧౦3

17 శ్లో. కీర్తి ర్లబ్ధా సదసి విదుషాం శీతలక్షౌణిపాలా
ద్వాక్సన్దర్భాః కతిచిదమృతస్యన్దినో నిర్మితాశ్చ
తీరే సమ్ప్రత్యమరసరితః క్వాపి శైలోపకణ్ఠే
బ్రహ్మాభ్యాసే ప్రయత మనసా నేతుమీహే దినాని. ౧౦౪

XIX పవనదూతః—11 సూరివాదిచన్ద్రనిర్మితము. ఈకవి క్రీ. శ. 17 వ శతాబ్దిలో విలసిల్లియుండెను. ఇందు 101 శ్లోకములు గలవు. ఉజ్జయినీ మహీపతియగు విజయనరేశుఁడు విద్యాధరాపహృత యగుతనసతీమణి తారకొఱకుఁ పవనుని వార్తాహరునిగాఁ బంపుట యిందలికథాసారము.

ఈ కావ్యకమలమునందలి మధువును రసికాళి యించుక యాస్వాదించునుగాక.

౧. శ్లో. రాజా రాజ్ఞీం ఖగపతిహృతాం నామతః శ్రీసుతారాం
ధ్యాయం శ్చిత్తే జగతి విదితాం శీలసౌభాగ్యభాగ్యైః

11 "కావ్యమాల" XIII గుచ్ఛము 2 సంఖ్య; (పుటలు 9—24) ప్రత్యేకముగా "హిందీ జైనసాహిత్యగ్రంథావళి" (సంఖ్య 9) ఉదయలాల్ కశ్లీవాల్ చేఁ ప్రకటితము. "హిందీజైన సాహిత్యప్రసారక కార్యాలయము"—బొంబాయి. 1914

దూతం మోహాత్ప్రవన మహ్యదం ప్రాహిణో దశ్రునేత్రః
ప్రాయో మోహో భవతి భవినాం బోధశూన్యత్వహేతుః. ౧

౨. శ్లో. భీమాటవ్యా మమరవనితా స్పర్ధిరూపాభిమానా
వేణీబన్ధగ్రథితకుసుమా భూర్జపత్త్రావవస్త్రాః
గుఞ్జాయుక్తతృణమణిగలా యత్ర భిల్లాదినార్యః
తాస్త్వం పశ్యే ర్యది హి భవతో దృష్టిసృష్టిశ్చ దేవాన్. ౨౬

3. శ్లో. నార్య స్తత్రా మనుచ భువనే భాగ్యసౌభాగ్యవత్యో
నార్య స్తత్రా మనుచ భువనే శీలసంపన్నివాసాః
నార్య స్తత్రా మనుచ భువనే భర్తృభక్త్యైకరాగా
నార్యస్తత్రామనుచ భువనే దీనదానప్రదాత్ర్యః ౩౩

౪ శ్లో. సం స్పర్శ స్తే సురతసమయే పాదయో స్తేసట స్తం
సన్నద్ధై ర్దై శ్రితతనుదవం లీలయా నీలకణ్ఠమ్
తత్పత్త్రైర్వా తనుసుఖకరం స్వేదబిన్దుప్రమార్జం
కాన్తే రాత్రౌ కథమపి చిరా న్నేత్రయో ర్నైవ నిద్రా. ౩౫

౫. శ్లో క్షీరం నీరం పిబతి జలధేః పశ్య మశ్నాతి భూమే
ర్నానాగ్రాహో గ్రసతి కతి వా న్యాడవాగ్నిః స్వశక్త్యా
ఏకం చన్ద్రం కిమితి నరసం దేహపిత్తావహారం
దృష్ట్వాత్మానం భువి విరహిణో నైవ తం జన్మశత్రుమ్. ౫౭

౬. శ్లో అన్యస్త్రీణాం హృదయహరణే వర్ధితాత్మాభిమానః
కస్మారాయా మనసిభగయో ముక్తలజ్జో వరాకః
భూమే రూర్ధ్వా న్తర మధివస న్న్యాభరస్యాపి కాకః
కిం వా జాయా త్స్వరగిరిశిరః క్షుద్రజీవాద్యగమ్యమ్. ౬౭

౭ శ్లో. గత్వాహంసీం కువలయదలం చక్షుషా నిర్జయన్త్యాః
శుభ్రత్స్వర్ణద్యుతిచయలనో స్సర్జితానస్తలక్ష్మ్యాః
భోతారాయా విమమ విరహే వైరిణాం బాణతుల్యే
మృత్యో ర్గేహం యది సహిగతః స త్వవ స్తేఽమరత్వమ్. ౭౫

౮. శ్లో. విశ్వం కుర్వ న్స్వధిరథవరం చన్ద్రిమధ్యే గృహీత్వా
చక్రే తారాముఖసరసిజం తేన ఛిద్రాణ్యభూవన్

తత్ర వ్యోమావనిజనగణై ర్దృశ్యతేచాపరస్థం
భూమేర్వ్యాయా సమ్యగతకే నాపి దేహస్వభావః. ౭౬

౯. శ్లో. దృష్ట్వాతారాం ప్రముదితమనాః సంజగస్త్రిదినేశం
ధిక్కుర్వాణాం ఖచరవనితాం శీలరత్నప్రభాభిః
విద్యాధీశం స్మరశరవశం బన్ధవన్తావయస్త్రి
చిత్తేభూయో విరహవిధురం స్వంపతిం చిన్తయన్తీమ్. ౮౪

౧౦ శ్లో. పాదానత్వా జగదుపసృతా వర్ధసామర్థ్యవన్తౌ
విఘ్నధ్వాన్తప్రసరతరణేః శాన్తినాథస్య భక్త్యా
శ్రోతుం చైత త్సదసి గుణినా వాయుదూతాభిధానం
కావ్యం చక్రే వికతవసనః స్వల్పధీ ర్వాదిచన్ద్రః ౧౦౧

"The List of Skt. works supposed by the Nepalese Pandits to be rare in the Nepalese Libraries at Khatamandoo" లోనియాంఅ వగ్రంథము "పవనదూత" పూర్వోల్లిఖిత కావ్యములలో (XVIII; XIX) నొకటియో లేక పేరుకంటె విలక్షణమో తెలియలేదు

XX. పాన్థదూతః— 12

భోలానాథవిరచితము. 105 శార్దూలవిక్రీడితవృత్తపరిమితము. ఈకవి తికూరి (Tikuri) గ్రామవాసి యగు నొక వైష్ణవబ్రాహ్మణుడు. మధురానగరమున నున్న శ్రీకృష్ణునకు దన్నగరగమనోన్ముఖు డగునొకయాత్రికునిచే నొకానొకగోపిక 'స్మరసన్దేశము' (Love-message) ను బంపుట యిట వర్ణితము.

XXI పికదూతః— 13

ఇది 31 శార్దూలవృత్తపరిమితము. గోపికలు శ్రీకృష్ణునియొద్దకు, పికము (కోకిల) ను దూతగా బంపుట యిందలికథాబీజము.

XXII. భక్తిదూతః— 14

కాళీప్రసాదప్రణీతము. ఇది యంతరర్థకథాన్వితమగునొకకావ్యము.

---

12. "Catalogue of Skt. Mss. in the India Office Library" Vol. VII. No 3890.

13. దీనివ్రాతప్రతి యొకటి మదీయగ్రంథాలయమునగలదు.

14. 'Notices of Skt. Mss. Rajendralal Mitra, Vol III, P.27

* 'Allegory' అనగా నంతరర్థకథాన్విత మగు కావ్యము. ఇట్టికావ్యములు సంస్కృతసారస్వతమున చెక్కులు గలవు. (1) అందు ప్రథమ మపరిపూర్ణమగా లభించిన 'యశోభూషా

ఇందు 23 శ్లోకములు గలవు. కవి ముక్తికాంతను వలచి యామెయొద్దకు భక్తిని దూతిగాఁ బంపుట యీ కావ్యమునందలి వస్తువు.

XXIII భృఙ్గసన్దేశము:— 15

వాసుదేవవిరచితము. ఈకవి కుక్కుటక్రోడ (Calicut) ప్రభువు లగు రవివర్మ, గోదవర్మలయాస్థానములో నుండెడివాఁడు. ఈతఁ డీకావ్యమును రచించి యుద్దండకవి యొద్దకుఁ బంపె ననియు దానికిఁ బ్రత్యుత్తరముగా నాతఁడు "కోకిలసన్దేశము" (సంఖ్య. V) ను వ్రాసె ననియుఁ గింవదన్తి. నిద్రావివశుఁ డగు నొకఁ డొకానొక యక్షునిచే నపహృతుఁడై, తనకాంత యొద్దకు భృంగమును సన్దేశహరునిగాఁ బంపుట యీ కావ్యమునందలి యితివృత్తము. ఇది సంపూర్ణముగా నున్నది. ఇందు 192 శ్లోకములు గలవు.

* చిన్తాహరణచక్రవర్తి "సంస్కృతసాహిత్యపరిషత్"పత్త్రిక. (సం. VIII. సంచిక 10; పుట 379) లో నిట్లీకావ్యమునుగూర్చి వ్రాసెను.

"భ్రమరసన్దేశః:—వాసుదేవకృతః. వాసుదేవోఽయం 'యుధిష్ఠిర' 'పురదహ' నాదికర్తా. "వాసుదేవవిజయ" విరచయితా వా తుల్య ఇతి ననిర్ణీతమ్."

చెన్నపురప్రాచ్యలిఖితగ్రంథాలయపట్టికనుండి యీకావ్యశ్లోకములఁ గొన్నిటి నుటంకించెద.

నినాటకము.' ఇందు బుద్ధి, కీర్తి, ధృతి మొదలగునవి పాత్రములు (Vide, Prof. A. B. Keith's "Sanskrit Drama" P. 84) తరువాతఁ గృష్ణమిశ్రమహాకవి (క్రీ. శ. 11 వ శతాబ్ది) యద్వైతవేదాన్తప్రతిపాదకముగఁ "ప్రబోధచన్ద్రోదయము"నను నాటకమును రచించెను. పిమ్మటఁ గ్రీ. శ. 12 వ శతకములో 3 యశఃపాలునిచే జైనమతప్రతిపాదక మగు "మోహరాజపరాజయము"ను నాటకము రచింపఁబడెను క్రీ. శ 13, 14 శతాబ్దులలో నిలసిల్లియుండిన వేదాన్తదేశికకవితార్కికసింహులు విశిష్టాద్వైతప్రతిపాదకముగ "సంకల్పసూర్యోదయము"ను నాటకమును విరచించిరి. క్రీ. శ. 16 శతాబ్దిలోఁ గవికర్ణపూరుఁడు "చైతన్యచన్ద్రోదయ" నాటకమూలమున విబుధలోకమునకుఁ జైతన్యచరితామృతమును బ్రసాదించెను క్రీ శ. 17, 18 శతాబ్దులలో నిలసిల్లిన యానన్దరాయమఖి "విద్యాపరిణయము" "జీవనన్దనము" అను శైవమతప్రతిపాదకము లగు రెండునాటకముల రచించెను. పిమ్మట గోకులనాథోపాధ్యాయుఁడు "అమృతోదయము"ను నాటకమును రచించెను, ఇట్టి కావ్యములు రూపకాతిశయోక్తిమూలకము లని యాలంకారికాభిమతము.

15. "D. C. S. Mss. in the Madras Oriental Library" Vol. XX No 11865. Page 7942.

1. కావ్యారంభము:—

౧ శ్లో. హర్మ్యే రమ్యే బహులవిలస చ్చన్ద్రికాయాం నిశాయాం
మన్దం నన్ద త్తుహినసురభౌ శీతలే వాతివాతే
లోలాపాఙ్గ్యా మనసిజకలాఖేలనాయాసితాఙ్గ్యా
సాకం నిద్రాం సుకృతిసులభాం కోఽపి కామీ సిషేవే.

౨ శ్లో. తం నిద్రాణం మదనవివశా కాచిదాలక్ష్య యక్షీ
హస్తే ధృత్వా మలయశిఖరే హన్త రన్తుం ప్రయాన్తీ
స్యానన్దారే నిజపతి ముపాయాన్త మాలోక్య భీతా
విన్యస్యైనం క్వచన విమనా స్తేన సార్థం ప్రయాతా.

3 శ్లో. మామాసీద ప్రియజనవియోగామయా శ్యామయానా
యక్షీ సౌధా దపహృతవతీ ప్రస్వపన్తం భవ న్తమ్
కాన్తా శ్రాన్తా పిచ తవసఖే నాకదం ప్రాప దన్యాం
తద్గన్తవ్యం వ్రత మితిదివః శుశ్రువే తేనవాణీ.

౪ శ్లో. ఆకర్ణ్యాసౌ గిర మమృతనిష్యన్దినీ మాధి మన్దోఽ
వ్యస్థైర్యా జ్ఝురమధివహన్ గన్తు ముద్యుక్తచేతాః
ప్రాప్తాం మూర్ఛద్విరహిమిథునాం మాధవీం వీక్ష్య లక్ష్మీ
మార్తో భృఙ్గం కమపి పురతో వీక్ష్య మన్దం బభాషే.

ఉపసంహారశ్లోకములు:—

౫ శ్లో. ఇత్థఙ్కారం త్వయి వినిహితే సూక్తిపుష్పోపహారైః
దీనా మచ్ఛ త్ప్రియసహచరీం భ్రాతరామోదయేథాః
కిన్త్వస్మాకం స(మ)ముపగతం పూర్వ మేకత్రయాత్రాం
నైవేచ్ఛామి ప్రియసఖ నచే దస్తి కార్యాతిపాతః.

౬ శ్లో ఆపన్నిత్రం మమ హరిపదామ్భోజభక్తం దయాలుం
త్వా మారాధ్య వ్యసనవితతిః స్పష్టతాం దూరదూరే
భూయాదేవం ప్రియసఖ పునర్దర్శనాయావియోగః
స్వప్నేఽపి స్యాద్భవతు యువయోః సర్వమాఙ్గల్యలక్ష్మీః

ఈ కావ్యమే "J. R. A. S" 1884; P. 452 లో "భ్రమరసన్దేశ" మను నామముతో విశదింపఁబడినది.

౭ శ్లో. సన్దేశేఽస్మిన్ కథమపి గురు శ్రీపదామ్భోజయుగ్మ
ధ్యానోద్ధూతప్రబలతమసా వాసుదేవేన బద్ధే
పూర్ణై ర్దో (ర్ణైదో) షై రపి యదిగణానాం కణాః సంప్రథేర
న్నేతాన్ ప్రీత్యా మనసి పరిగృహ్ణన్తు సన్తో మహాన్తః

*ప్రాచ్యవిద్యాప్రౌఢసరస్వతి యనఁదగు శ్రీయుత మానవల్లి రామకృష్ణకవిగారు "మీమాంసకాచార్యుఁ" డగు 'పయ్యూరుపట్టేరి' పండితుని కుమారుఁ డగు 'వాసుదేవకవి' 'చకోరసన్దేశ' మనునొక కావ్యమును వ్రాసినట్లు ఉల్లేఖించియున్నారు: —

"Vasudeva the son of famous Mimamsaka, Payyur Patteri devotes two lines for the description of the same place (ie. Svetaranya or Terunavay) in his Chakorasandesa"

"The quarterly Journal of the Andhra Histrical Research Society" Vol III. Part I. July 1928 "Literary Gleanings" P. 69.

'భృఙ్గసన్దేశ' కారుఁ డగు వాసుదేవకవికంటె భిన్నుఁడా కాఁడా యను విషయము విమర్శనీయము.

XXIV భ్రమరదూతః— 16

రుద్రన్యాయవాచస్పతివిరచితము. ఈకవి విద్యానివాసపుత్త్రుఁడు, విద్యావాచస్పతిపౌత్త్రుఁడు. ఇతఁడు, నైయాయికగ్రన్థవార్త్తికాకారుఁడును విద్యానివాససూనుఁడు నగు రుద్రన్యాయవాచస్పతి యనియే తోఁచెడి. మానసింహసూనునికొఱకు "భావవిలాసము" (కావ్యమాల, ద్వితీయగుచ్ఛము)ను విరచించిన రుద్రన్యాయవాచస్పతిజనకుని పేరు "విద్యావిలాసుఁడు" గాని (చూ. 'భావవిలాసము' 136 వ శ్లోకము) "విద్యానివాసుఁడు" గాదు. అందుచే నీతనికంటెఁ బ్రకృత "భ్రమరదూత" నిర్మాత భిన్నుఁ డని యూహింపవలసియున్నది. 'భ్రమరదూత' లోని యితివృత్తము 'చన్ద్రదూత' (సం IX) లోని యితివృత్తమువంటిదే; కాని ప్రకృతకావ్యములో సందేశహారుఁడు 'భ్రమరుఁడు'

16. "Notices of Sanskit Mss."—Haraprasada Sastri—Vol. II, p. 153; "A Catalogue of Skt. Mss. in the library of His Highness the Maharaja of Bikaner"—R. L. Mitra—p. 229 Oppert పండితుఁడు పేర్కొనిన "భ్రమరదూత" ("List of Skt. Mss. in the Private Libraries of Southern India," No. 61c4) పైఁ బేర్కొనిన (సం. XXIII; XXIV) కావ్యములలో నొకటియో, లేక వీనికంటె భిన్నమో తెలియదు.

సంస్కృతభాష-ఆంధ్రభాష.

శ్రీ విద్యాప్రవీణ, బులుసు వేంకటరమణయ్యగారు.

ప్రపంచమునఁగల భాషలలో నెల్ల మనభరతఖండమునంబుట్టి భాషలలో మిన్నయై పరఁగు సంస్కృతభాషయే యతి ప్రాచీనమైన దనియు, నతి పావనమైన దనియుఁ, దక్కినభాషలన్నియు సాక్షాత్తుగాఁ గాని, పరంపరగాఁ గాని సంస్కృతమునుండియే యేర్పడినవనియుఁ, బ్రాచ్యపాశ్చాత్య పండితప్రకాండు లందఱు నంగీకరించియున్నారు. కొందఱు స్వదేశైకాభిమానులు, స్వభాషామాత్రాభిమానులు నగు పాశ్చాత్యవిద్వాంసులు సంస్కృతభాషయే యితరభాషల కన్నింటికిని మూలమని యంగీకరింపక, సంస్కృతమునకును, దదితరభాషలకును గల సంబంధ మేకభాషాజన్యత్వమని (సంస్కృతమునకును దక్కినవానికిని సంబ ధము కనుపించుచుండుటచే, నొకదానినుండి మఱియొకటి యుద్భవించిన దని యంగీకరింపనప్పుడు రెంటును మఱియొకభాషనుండి యుద్భవించినవని సిద్ధాంతీకరించుట కొంతవఱకు నుచితమేగదా !) నిరూపించి, వీని కన్నింటికిని మూలమగు మాతృభాష (Mother Language) యొకటికల దని సిద్ధాంతీకరించిరి. వారట్లు చేసిననాఁడుకూడ సంస్కృతభాషకు మూలమగుఇండో-యూరపియన్ మాతృభాష(Mother Language of the Indo-European family) యిప్పుడు వ్యవహారమున లేకుండుటవలనను, నాభాషయందు వ్రాయఁబడిన గ్రంథము లేవియు మనకు లభింపకుండుటవలనను, దత్స్వరూపమును నిరూపించుటయందు సంస్కృతమే యవలంబ మని దానినే గ్రహించి సంస్కృతమునకును మాతృభాషకునుగల సంబంధము మిక్కిలి సమీపమైన దని యంగీకరించి యున్నారు. కాఁగా ఎట్లాలోచించినను సంస్కృతమే మిక్కిలిప్రాచీనమైన దనియు, భాషల కన్నింటికిని మూలభూత మనియు మన మంగీకరింపకతప్పదు.

భాషాశాస్త్రజ్ఞుల సిద్ధాంతములఁబట్టి సంస్కృతభాష యిండో-యూరపియన్ భాషాకుటుంబము (Family of the Indo-Europian Languages) లోఁ జేరిన యార్యన్ (Aryan) శాఖలోఁ జేరిన దనియు, మనము వాడుచున్న

యాంధ్రభాష ద్రావిడభాషాకుటుంబము (Family of the Dravidian Languages) లోఁ జేరినదనియు మనము తెలిసికొనవలసియున్నది. ఇయ్యది పాశ్చాత్యసిద్ధాంతము. ఇట్లీరెండుభాషలును భిన్నభాషాకుటుంబములకు సంబంధించియున్నను, మూఁడువంతుల ముప్పాతిక తెలుఁగు సంస్కృతమునుండియే యుత్పన్నమైన దని చెప్పవలసియుండును. మఱియు సంస్కృతమునకును దెలుఁగునకును గల సంబంధము, సంస్కృతమునకును, స్వకుటుంబజన్య మగు మఱియే యిండో- యూరపియన్ కుటుంబభాషకును లేదని నిశ్చయముగఁ జెప్పవచ్చును. ఈసంబంధ మీభాషాద్వయమునకుఁ గల విశేషసంబంధమును విశదము చేయుచున్నది. తత్సమ-తద్భవ-దేశ్యభేదముల మువ్విధమగు నాంధ్రమునను దొలి రెండుభేదములును, సంస్కృతమును, దత్సంబద్ధ మగు ప్రాకృతమును మాత్రము సంబంధించి యేర్పడినవి † ప్రాకృతమునకు సంస్కృతము మూలమని యెంచఁ బడుటచే ప్రాకృతమువలనఁ గల్గిన భేదములును సంస్కృతసంబద్ధము లనియే యెంచుట న్యాయ మగుచున్నది

1 సంస్కృత ప్రాకృతములకుఁ దెలుఁగు ప్రత్యయములు చేర్చినమాత్రముననే యేర్పడు నాంధ్రము తత్సమము.

సం- రామః=రాముఁడు ప్రా- అగ్గీ=అగ్గి.
" విద్యా=విద్య. " జడా=జడ.
" వనమ్=వనము. " గారవం—గారవము.

తద్భవభాష సంస్కృతప్రాకృతములలోఁ గొంచెము మార్పుఁ గలిగించుకొని యేర్పడునది.

సం- ఆకాశః=ఆకసము. ప్రా- ఇంగాలో=ఇంగలము.
" సూచీ=సూది. " అచ్ఛరా=అచ్చర.
" కుడ్యమ్=గోడ. " అచ్ఛేరఁ=అచ్చెరువు.

ఈ పైభేదములంబట్టియు, నుదాహరణములంబట్టియు ననేక కారణములచే నాంధ్రమునకు సంస్కృతము మూలమైనదని నిరూపింపఁ బడినది.

మఱియు నన్నయ మొదలగువారి మతమునుబట్టి ప్రకృతి సంస్కృతమనియుఁ, బ్రకృతినుండిపుట్టినవి ప్రాకృతములగుటఁ దెలుఁగుకూడఁ బ్రాకృత భాషాభేదమే యనియుఁ దెలియుచున్నది

† ప్రాకృతమునకు సంస్కృతము మూలమను ప్రాచీనులసిద్ధాంత మిచట ననుసరింపఁబడినది

తే. గీ. ప్రాకృతాదులు చెడి తజ్జ పదములగుచుఁ,
బలు తెలుఁగులఁ దమలోనఁ గలిసియుండు
కత. నీయాంధ్రభాషయుఁ గలిమతంబు
నందుఁ బ్రాకృతభేదంబె యనఁగనొప్పు.

(అప్పకవీయము, ఆశ్వా 1 పద్య 75)

ఈరీతిని దెనుఁగునకు సంస్కృతమే మూలమై తదుత్కర్షాధాయకమైయున్నను, సంస్కృతభాష యొకకొఱగాని భాషయనియు, వర్థముకాని భాషయనియుఁ, గర్ణకఠోరమగు భాషయనియు, మృతభాషయనియు, భావశూన్యమగు భాషయనియు నిక్కాలమున బయలు వెడలిన కొందఱు విమర్శకాగ్రగణ్యులు సభలలోఁగూడ వాకొనుట కడుంగడు శోచనీయము. ఈవిమర్శకులు సంస్కృతపదములకును బొకిరాని దని చెప్పి తెలుఁగునం గల వెలుఁగుల నగ్గడించుచుఁ దెలుఁగును మించిన భాష జగతిని లేదని సిద్ధాంతీకరించుట వీరికిఁ గల గీర్వాణవాణీవాసనా లేశశూన్యత్వమును బ్రకటించుచున్నది. సంస్కృతమునే పలుతెఱుఁగుల నాధారముచేసికొని యుద్భవించి దానిలోని యలంకారములను దాఁదెచ్చిపెట్టుకొని గుణమూలను బుచ్చిలి శాస్త్రవిషయములకుఁ బ్రతులను దిగిపి బయలు వెడలిన తెలుఁగునుబట్టి మూలమగు, పూతమగు, దేవభాషను ధిక్కరించుట-గర్హించుట, మాతృగర్భమునం జనించి, మాతృరక్తమాంసములనుబీల్చి పిప్పిచేసి జీవికఁ గల్గించుకొని యాతల్లి కుత్తుకనే తఱుఁగుటకంటె నీచమైనది కాకపోదని నాతలంపు.

ఆంధ్రభాష సులలితపదబంధ బంధురమనియు, దీర్ఘసమాసరహితమైనదనియు, వారుతలంచి యందులకు "క. జిలిబిలిపలుకులఁ బలుముద్దులు గులికెడి తెనుఁగుబాసతో సరియగునే, తెలిసియుఁ, దెలియక పీనుల నలయించెడు వెఱ్ఱిముత్తి యరమర బాసల్ — తెలుఁగెఱుఁగని సంస్కృతంబు తెన్నెమెఱుఁగున్?" అను ప్రమాణముల నీయవచ్చును. కాని యాంధ్రభాష మధురభాష కాదని కాని, దేశభాషలలోఁ దీసిపోవునదియని కాని మాయాశయము కాదు. తెలుఁగునకు మూలమగు సంస్కృతముకంటె తెలుఁగు యొక్క యాధిక్యమేమియు లేదనియు, నదిసంస్కృతమును మించుట యసంభవమనియునే నాయభిప్రాయము.

సంస్కృతభాషను గీర్వాణులు (అనఁగా దేవతలు) వ్యవహరించుటచే దానికి గీర్వాణ భాషయనియు, దేవభాషయనియుఁ బేర్లుకలిగినవనియు నది

యే యాదిభాషయనియు, మనప్రాచీనులందఱును జెప్పియున్నారు. ఇదియంతయు నిజము కాకపోవచ్చునుగాని యాదిభాషయని యిప్పటివారుకూడ నంగీకరించుచున్నారు. సంస్కృతభాష దేవభాష కాకపోయినను, నంతటి పవిత్రమైన దనియుఁ బ్రఖ్యాతమైన దనియునైనను దెలియకపోదు. గీర్వాణభాషకుఁ గల్గిన యీగౌరవమిప్పటిది కాదు. సంస్కృతమును నిరసించుచుఁ బుట్టినయీ వాదము లీయిరువదవశతాబ్దపు మూఁడవదశయం దుద్భవించినవి కాని యంతకుఁ బూర్వము సంస్కృతమే మాననీయమని ప్రఖ్యాతిఁ బడసియున్నది.

సంస్కృతమునకుఁ గల్గిన యీగౌరవ మొక్క భారతీయుల వలననే గల్గినది కాదు; ఒక్క భారతవర్షమునసే గాదు. అనేకులు పాశ్చాత్యవిద్వత్ప్రకాండులు సంస్కృతము నెక్కువ గౌరవించి మన భారతీయులకంటె వేయిమడుంగులెక్కువగ సంస్కృత గ్రంథసమూహమును జాగ్రత్తపెట్టుకొని విజ్ఞానమును సంపాదించుచున్నారు. వేయేల? మొన్న మొన్నటివరకుఁ బ్రబంధములను రచించిన యాంధ్రకవీశ్వరులందఱును దొలుదొల్త కవిస్తుతిలో సంస్కృతము వారిని జేర్చిన పిదపఁ గవిత్రయము వారిని జేర్చుచున్నారు. దీనిబట్టి సంస్కృతము నం దెలుఁగువారికిఁ గల గౌరవాతిశయము విశదము కాఁగలదు.

తెలుఁగునకు సంస్కృతము పెట్టినదే భిక్ష. ఒక్క తెలుఁగునకే కాదు. భారతీయవాఙ్మయ మంతటికి నని చెప్పవచ్చును. ఆంధ్రవాఙ్మయమునందే భాగమైనను సరే. సంస్కృతము నాదర్శముగ నుంచుకొనకుండ వ్రాయఁబడియుండలేదు. తెలుఁగునకు మూలపురుషులగు కవిత్రయము వారు చేసినది సంస్కృతభారతాంధ్రీకరణము. అది మొదలు మొన్న మొన్నటివరకుఁ గలవన్నియును సంస్కృతాంధ్రీకరణములే.

చూడుఁడు. తెలుఁగునఁ గల పురాణములు సంస్కృతమున కాంధ్రీకరణములు. పద్యకావ్యములు నట్టివే. ౧౮ వ శతాబ్దపు చరమావస్థవఱకును దెలుఁగున గద్యకావ్యములు † లేవనియే చెప్పవచ్చును. అలంకార గ్రంథములా

† 16 వ శతాబ్దమున సముఖము వేంకట కృష్ణప్పనాయకుఁడను దక్షిణాంధ్రకవి రచియించిన జైమినిభారతమను గద్యకావ్యము నాంధ్రసాహిత్య పరిషత్తువారు చాలదినములక్రిందటనే ముద్రించియున్నారు. ఇదియొక్కటియే మనకు లభించిన ప్రాచీన గద్యకావ్యము. బు. వేం. రమణయ్య.

ఇది సరి కాదు, విజయరంగ చొక్కనాథుని మాఘ శ్రీరంగ మాహాత్మ్యములును, నంజరాజకృత హాలాస్య మహాత్మ్యమును, వీరరాజకృత భారతమును మొదలగునవి కలవు. Ed.

సంస్కృతమునకుఁ దర్జుమాలు. వ్యాకరణము లునట్టివే. వేయేల సంస్కృతమునుండి భాషాంతరీకరింపఁబడని యాంధ్రకావ్యము మన ప్రాచీన వాఙ్మయమున లేదనియే చెప్పవచ్చును. ౧౯ వ శతాబ్దపు చరమావస్థ నుండియు నాంగ్ల సాంప్రదాయముల ననుసరించి గ్రంథరచనపద్ధతి మారినను సంస్కృతాంధ్రీకరణములు మాత్రము దినదినాభివృద్ధిని గాంచుచునే యున్నవి.

సంస్కృతముయొక్క ప్రాపుఁ గలిగించుకొననిచో నాంధ్రవాఙ్మయ మింతటికంటె వేయిమడుంగులు హీనదశయందుండవలసివచ్చును. భాషకు స్వతంత్రముగ నుండవలసిన ఛందోవ్యాకరణములు కూడఁ దెలుఁగునకు స్వతంత్రములైనవి లేక సంస్కృతసంబద్ధములైయే యున్నవి. ఆంధ్రభాషకింతవఱకు సమగ్రమగు వ్యాకరణమే లేదు. ఆంధ్రభాషకింతవఱకు వ్యాకరణము లేదనియే చెప్పవచ్చును. సంస్కృతమునఁ గల యతిప్రాసములు తెలుఁగునం గూడ గ్రహింపఁబడినవి. అట్లు తీసికొనివచ్చుటలోఁ దెలుఁగువారు వానికనుచితపు మార్పులను గల్పించి, యర్థములను బాడుచేసి శోభనుం జెడఁగొట్టి లేని పోని నియమములను దెచ్చిపెట్టుకొని మిక్కిలి కష్టపడిరి. ‡ ఈవ్రాతలనుబట్టి యతిప్రాసములక్కఱలేదని నామతమని సహృదయులు తలంపకుందురు గాక యనివేఁడుచున్నాను.

ప్రభుమిత్ర సమ్మితములగు వేదపురాణములకంటెఁ గాంతాసమ్మితమగు కావ్యరచనమునకుఁ గల కారణము రసముంగూర్చియే కదా! ఆరసము మనకు శ్రవ్యములకంటె దృశ్యకావ్యములయందే కలుగును గదా? రసమున కాలవాలమగు నాదృశ్యకావ్యములు ౧౯ వ శతాబ్దపు చివఱవఱకుఁ దెలుఁగున రచింపఁబడకపోవుట నేమి యనవలసివచ్చును? దృశ్యపు ప్రపంచమునఁ జేరెన్నికకెక్కిన కాళిదాస మహాకవి శాకుంతలము ప్రపంచమునందుఁ గల యన్నిభాషలలోనికిని బరివర్తింపఁబడియుండఁ (చాల వత్సరములకు మున్నే) సంస్కృతమునే యాధారముగఁ జేసికొన్న యాంధ్రభాషయందా నాటకమీయిరువదవశతాబ్దమువఱకు లేకుండుటకుఁ గల కతంబెద్ది? పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు మొదలగువారు శృంగారశాకుంతలాదులను బద్యకావ్యములలోనికి మార్పుచే

‡ ఈవిషయములం గూర్చి మున్ముందు వ్యాసములఁ బ్రకటించెదను.

సిరి కాని దృశ్యకావ్యములలోనికి మార్పఁజాలకపోయిరి. కాన నాకాలమున దెలుఁగున దృశ్యకావ్యములే లేవనవచ్చును.

ఇన్ని విషయములం దసమగ్రమగు నాంధ్రవాఙ్మయము సంస్కృతవాఙ్మయముకంటె నుత్కృష్టమైన దనుట యెంతటి యుచితమో విచక్షణుల దృష్టికి గోచరము కాకపోదు.

ధ్వని ప్రధానములగు ఖండకావ్యము లాంధ్రమున నీనవయుగమున నుద్భవించుచున్నవనియు, నాకవితాకళ నూతనజాతీయతను, వ్యక్తిత్వమును వెలువరించుచున్నదనియు, నందుచే నాంధ్రమున కొకవింతసొగసు సంస్కృతాది భాషాంతరముల కలవడఁజాలనిది కలుగుచున్నదనియుఁ, గొందఱు భావకవులు తలంపవచ్చును. కాని ఖండకావ్యము లాంధ్రమునకుఁ గ్రొత్తలు కాని సంస్కృతమునకుఁ గ్రొత్తవి కావు. ధ్వనిలేని కావ్యము లధమకావ్యములని సంస్కృతాలంకార గ్రంథములన్నియుఁ జెప్పుచున్నవి. ధ్వనిగలకావ్యమే యుత్తమోత్తమము. పండితరాజాది ప్రాచీన కవిసార్వభౌములు రచించిన ఖండకావ్యము లెంతటి రసవత్తరములో, ఎంతటిధ్వని ప్రధానములో గీర్వాణసారస్వతమునందభిరుచిగలవారికిఁ దెలియకపోదు.

భాషాంతరీకరణములఁ గూర్చి కొంచెము ముచ్చటించెదను. ఒక భాషయందుఁ గలగ్రంథమును మఱియొక భాషలోనికిఁ బరివర్తించునపుడు మాతృకకంటెఁ బరివర్తనము రమణీయతరముగ నుండవలయుటయే యుత్తమము. కవియొక యాదర్శము నెదురుగ నుంచుకొను నపుడా మాతృకలోని బాగోగులాతనికి గోచరించు చుండును. కాన నతఁడోగులను మార్చి బాగులను గల్పించి భాషాంతరీకరణమునకు వన్నెతెచ్చిపెట్ట వీలుకలుగును. మాతృకాకర్తకాదర్శమును లేకపోవుటచే బాగోగు లంతటివివరముగా నాతనికిఁ దెలియకపోవచ్చును. కాన భాషాంతరీకరణమున మాతృకకంటె విశేషములేమియు లేనపు డద్దానివలన నించుకంతయును బ్రయోజనములేదు. తక్కిన భాషాంతరీకరణముల మంచిచెడ్డలు నాకుఁ దెలియవుకాని సంస్కృతగ్రంథములకుఁ గల తెనుఁగింపులలో నించుమించుగా నన్నియును మాతృకకంటె రసవంతములుగను, సులభశైలికలవిగను లేవని నిశ్చయముగఁ జెప్పసాహసించుచున్నాను. తిక్కన సోమయాజి భారతభాగమును విడిచిపెట్టినచోఁ దక్కిన సంస్కృతాంధ్రీ

కరణములు మూలమంతటి రసవత్తరములుగను లేవని చెప్పవచ్చును. తిక్కన వలు తెలుఁగుల మెలుఁగులఁ దీసికొనివచ్చి మూలమును యుక్తియుక్తముగ మార్పుచేయుట, అతనికొక మాదర్శముండుటవలననే కలిగినది కాని వేఱు కాదు. తక్కిన యాంధ్రీకర్తలట్లు మార్పులు చేయలేకపోవుట నాతనికంతటి ప్రఖ్యాతిఁ దెచ్చినది. ఇట్లు నేను వ్రాయుట నాకుఁగల యాంధ్రభాషాభిమాన రాహిత్యమును గాని దురుద్దేశమునుగాని ప్రకటింపఁ జాలదని వచించుచున్నాను.

అనేకులగు నాంధ్రపండిత కవివర్యులు నన్నయ మొదలు నేటివఱకును సంస్కృతగ్రంథములను బలు తెలుఁగులఁ దెనిగించుచున్నారు. నిష్పక్షపాతబుద్ధితో నాలోచించినచో మాతృకకంటె భాషాంతరీకరణము బాగుగనున్నదని కాని, రసవిలసితమై చక్కని శోభ నొనగూర్చుచున్నదని కాని యనవీలు లేదని తెలియకపోదు. అట్లనుటకు ఉభయభాషలయందును గొంత పరిజ్ఞానముకల వారే యర్హులు. నేనుదాహరణముల నిచ్చుటకంటె వానిని విద్వాంసులే చూచుకొనునట్లు యొక్కని యుదాహరణము లీయమానితిని.

తెలుఁగు సంస్కృతముకంటెఁ దక్కువదైనచో "జిలిబిలిపలుకుల" అను నార్యోక్తి కుదురుట దుర్లభమని సందేహింపవీలుకలుగురు. కాని యది దేశభాషావిషయకమైన దగుటచేత దేశభాషలలోఁ దెనుఁగే పలుముద్దులుగులికెడిబాసయగుటచే నేమియు భంగము కలుఁగబోదు. అందుచేతనే యాంధ్రసార్వభౌముఁడు నాంధ్రభోజుఁడు నగు శ్రీకృష్ణదేవరాయలు "తల్లి సంస్కృతభాష, దేశభాషలందుఁ దెలుఁగులెస్స" యని నుడివెను. తెలుఁగు సంస్కృతముకంటెఁ గూడ లెస్సయని యాతనికిఁ దోఁచినచో 'దేశభాషలందు' అని యనక "భాషలందుఁ దెలుఁగులెస్స" అనియే చెప్పియుండెడివాఁడు. ఇంకను "తెలుఁగుంబోలెడి రమ్యభాషకలదే? దేశీయభాషాళిలోన్" అను సూక్తియుఁ బైసిద్ధాంతమునే దృఢీకరించుచున్నది. "దేశభాషలందుఁ దెలుగులెస్స" యని యనుట కందఱును దప్పక యంగీకరింపవలెను.

"తెలుఁగెలుఁగని సంస్కృతంబు తెన్నెమెఱుఁగు" అను నీసూక్తి గీర్వాణముకంటె నాంధ్రమెక్కుడదని తెలియఁ జేయఁజాలదు. తెలుఁగుబాసనెఱుంగని గీర్వాణమునకు దారిలేదని దీనియభిప్రాయము కాదు. తెలుఁగు సంస్కృతముకంటె వేలకొలఁది సంవత్సరముల ప్రాచీనమై యున్నది. దేశభాషనెఱుంగని మాతృభాషకు గౌరవహాని కాని, మతిహీనత్వముఁగాని కలుఁగ

జాలదు. ఒకవేళ గీర్వాణవాణికి స్థైర్యముగాలెను దేశభాషాసాహాయ్య మపేక్షణీయమే యైనను దెలుఁగుకంటె ననేకములగు దేశభాషలు ప్రాచీనములైనవి సంస్కృతమునకు సాహాయ్యమున నుపకరింపవచ్చును.

మీఁదియంశములబట్టి సంస్కృతము నెఱుంగకుండఁ దెలుఁగునఁ గవనాదివిషయమునఁ గృషిచేయుట దుస్తరము. ఒక్క సంస్కృతము నెఱిఁగినమాత్రముననందే గ్రంథములు వ్రాసి పన్నెక్కిన మహాకవు లసంఖ్యేయులు. కావున సంస్కృత మెఱుఁగని తెలుఁగు తెన్నెఱుఁగున్” అని విపరీతముగఁ జెప్పుట యొప్పగును.

ఇకఁ బైసూక్తికిఁ గల యథార్థార్థ మేమో గుర్తింపవలెను. ఆంధ్రకవిత్వము చెప్పినపుడు కేవల తత్సమ (సంస్కృత) పదములను నేర్చినంతమాత్రము నలాభము లేదనియు, నచ్చతెలుఁగునుగూడ బాగుగా నేర్చియుండవలెననియు, నచ్చతెలుఁగు పదములు లేని సంస్కృతపదము లాంధ్రమున రక్తినొసఁగూర్పఁ జాలవనియు, మీఁది ‘తెలుఁగెఱుఁగని సంస్కృతంబు తెన్నెఱుఁగున్” అనుసూక్తికి యథార్థమగు నర్థము. కాన తెలుఁగుభాష నెఱుఁగని గీర్వాణము పయోగింపనేఱదని మాత్రము సహృదయులు తలంపకుందురుగాక!

సంస్కృతభాష Dead Language అని పాశ్చాత్యవాగరకతా వాసనగల కొందఱి మహానుభావుల యభిప్రాయము. మృతభాష యనఁగా నొకపుడు వ్యవహారమునఁ గూడ నుండి యిపుడు గ్రంథస్థమై మాత్రమేయుండి వ్యవహారమున నశించుభాష. సంస్కృతభాష యొకపుడు వ్యవహారమునను౦డెడిదని వారియాశయమై యుండవచ్చును. కాని సంస్కృతభాష యెల్లపుడును గ్రాంథిక (గ్రంథస్థ) భాషయే కాని వ్యవహారమున నెప్పుడునుండలేదు. సంస్కృతమొకపుడును వ్యవహారమున నుండకపోవుటచేతనే యీభాషకు సమగ్రమగు వ్యాకరణము వ్రాయవీలుకలిగినది. వ్యవహారము దేశకాలాది భేదములచే మాఱుచుండు స్వభావముకలదియగుటచే వ్యవహారమునఁ గూడనున్న భాషకు నియమబద్ధముగఁ జేయు నవకాశము లేదు. కావున నేవ్యవహారమునందును, గ్రంథములందునుగూడ నున్న భాషలకు సమగ్రమగు వ్యాకరణము లేకుండఁ బోయినది.

వ్యవహారమున నున్న ప్రతిభాషకును లిపి యవసరము. భాషకులిపి లేనిచో వ్యవహారము జరుగుట దుర్ఘటము. సంస్కృతము వ్యవహారమున లేకపోవుటచేతనే తక్కిన భాషలకువలె దానికి లిపి లేదు. సంస్కృతగ్రంథములన్ని

యు నన్యలిపులలోనే వ్రాయఁబడి ముద్రింపఁబడుచున్నవి. మఱియేవాఙ్మయ మునిట్లన్య లిపులలో వ్రాయఁబడుచుండలేదు. ఒకపుడు సంస్కృతము వ్యవహారమున జీవించియుండినచో నిపుడు వ్యవహారము లేనందున నాశముకలిగినదని చెప్ప వీలగును. కాని యొకపుడును వ్యవహారమున నది లేదే? మొదటినుండియును వ్యవహారమునందే లేనిభాషకుఁ జావుపుట్టువు లేమి? కాన సంస్కృత మెన్నటికిని మృతభాష కాఁజాలదని యెఱుంగవలయును. అది యెల్లప్పుడును జీవించియుండుభాష. ఇప్పుడు వ్యవహారమున నున్నభాష లెప్పటికైనను వ్యవహారముఁ జచ్చిన నెన్నిశతాబ్దముల కైనను జావ వీలుకలుగును. కాని సంస్కృతమునకు మాత్రమా చావుకలుగనేఱదు. అనేక వేల సంవత్సరములనుండియు వ్యవహారములో లేనిభాష, గ్రంథస్థమై యనేక భాషలఁ గనిపెంచినభాష, యింతటి దనుక నెట్టిమార్పును బొందక తొల్లిటిరీతినేయున్న భాష, గీర్వాణభాష మున్ముందు నామమాత్రావశిష్టమై యుండుననుట కాధారము లేమియు లేవు

ఒకసభలో నొకభాషావిశారదులు సంస్కృతాంధ్రములకుఁ గలభేదములను ముచ్చటించుచు సంస్కృతము దీర్ఘసమాసభూయిష్ఠమై కర్ణకఠోరముగ నుండుననియు, నాంధ్ర మట్లుకాక సమాసరహితమై వినసింపుగొల్పుననియు నుపన్యసించిరి. వారిద్దాని కుదాహరణముగ దీర్ఘసమాసభూయిష్ఠ మగునొక సంస్కృతశ్లోకమును సమాసరహితమగు నొక తెలుఁగుపద్యమును జదివిరి. తెలుఁగుపద్యమునఁగల పదము లన్నింట మూఁడువంతుల ముప్పాతిక సంస్కృతపదము లేకలవు. అందుచే నచ్చతెనుఁగుల యల్లికసమాసరహితమనియు, సంస్కృతరచన దీర్ఘసమాసయుత మనియుఁ గర్ణకఠోరమనియు వారియభిప్రాయము కాదనియు, సంస్కృతశ్లోకరచనము దీర్ఘసమాసయుత మనియుఁ, ద్రివిధమగు నాంధ్రముయొక్క రచనము సమాసరహితమనియు వారి తలంపని నేనిశ్చయించితిని. వారీయభిప్రాయమునే గలిగినచో వారియభిప్రాయము యుక్తమైనది కానేఱదనిమాత్రము విన్నవించుచున్నాను. పద్యముయొక్క మూఁడుపాదము లొకేసమాసము నుగిలిగి, మధ్యనెయ్యెడను నిలుప వీలులేక చివఱ నొక తెలుఁగు ప్రత్యయముకల సంస్కృత సమాసములు తెలుఁగునందే కలవు. లెక్కకుమిక్కిలిగాఁ గలవు సంస్కృతశ్లోకము లంతెంతటి దీర్ఘసమాసములున్నను రెండుపాదములకంటె మించియుండవు. ఆసమాసములను మొదటి

రెండుపాదములకుఁ గాని, చివఱి రెండుపాదములకుఁ గానియుండును. కాని రెండవపాదము, మూఁడవపాదము కలిసి సమస్తములైయుండుట సంస్కృతము నం దెచ్చటను లేదు. తెలుఁగున నిట్టి సమాసములు చాలచోట్లఁ గలవు.

భాషాంతరీకరణములఁ బరిశీలింపుఁడు. మూలమగు సంస్కృతమున సమాసరహితమై సుబోధకముగనున్నను, దానియందలి భావముల నిముడునట్లు దీర్ఘసమాసములఁ బెట్టుకొని సులభముగ నర్థమగునట్లు రచింపక మూలము కంటె భాషాంతరీకరణమే యర్థము చేసికొనుట కష్టతరముగనుండుట సర్వజనవిదితమైయున్నది. "తపనీయదండైక ధవళాతపత్రితోద్దండ తేజఃకీర్తిమండలుండు, నిర్మలనిజకథానిమిషకల్లోలినీక్షాళితాఖిల జగత్కల్మషుండు............" (శృంగారనైషధము) అను నీభాషాంతరీకరణము మూలముకంటె దీర్ఘసమాసములుకలదియో కాదో తెలియనగును. భాషాంతరీకరణములకంటె మాతృకలే రసవత్తరములుగ నుండునని యిదివఱకు నిరూపించితిని.

మఱియొక మహామహులు కొన్నిసభలలోఁ దెలుఁగునందుఁ దత్సమముగు సంస్కృతపదగుంభన యుండుటయుఁ బాగులేదనియు, నంతయు నచ్చతెనుఁగు కూర్పేయుండవలయు ననియు, నదియే ముద్దులొల్కు ననియు, సంస్కృతము రసహీనమైనదనియుఁ జెప్పుచుండిరి. వారొసంగిన యుదాహరణమును వ్రాసి కొంచెము విమర్శించెదము. వారు "సహసావఖంబచస్తన దత్తపరిరంభ మామమాల పరిచుంబితాధరోష్ఠ" మను మనుచరిత్రమునందలి పద్యభాగము నుదాహరించుచు నిట్టి రచనము మిక్కిలి కష్టతరముగ నున్నదనిరి. వారు చదువునపుడుకూడ నొత్తక్షరములను, తక్కుంగల పదములను నొక్కినొక్కి పలికి తమనైపుణ్యమును జాలవఱకు వినియోగించి లేనికష్టతంగూడ దానియందుఁ గల్పించిరి. ఇవి కొంతకఠిన సమాసములే కావచ్చును. కాని దీనింబట్టి సంస్కృతమంతయు నిటులనేయున్నదని పలుకుట యుచితమా? అచ్చతెనుఁగైనంత మాత్రమున సమాసరహితమై సులలితమై యుండఁగలదా? తద్భవాదికమగు నాంధ్రమున నొకవిశేష నామవాచకమును దెల్పునెడ క్లిష్టత్వదోషము సామాన్యముగ నుండితీరును. చూడుఁడు. కమలాసనః=తెలిదమ్మిగద్దియఁగొలువుండురాయఁడు; హిరణ్యగర్భః=పసుపుబంగారుబొక్కసము చేసినమేటి. ఇట్టియెడ గుణముమాటయటుండ దోషముంగల్గుచున్నదే. వారు "సహసా........" అని దానికి సరియగు నచ్చతెలుఁగు తర్జుమా చేసిరి. అది బాగుగనేయున్నది.

కాని యచ్చటెదుఁ గంతయు నట్లుండుట దుర్ఘటము. బ్రహ్మాండభాండ మనుటకుఁ బలుకు వెలందిమగని గ్రుడ్డిగమియుచుట యెంతటివిరసముగ నున్నదో చదువరు లూహింపకపోరు. ఈశృంగారఘట్టమున "సహసా..........."అను దీర్ఘసమాసఘటనము కేవల విరసమనియు, రసాపకర్షకమనియుఁ దలఁపరాదు. శృంగారరసవిషయమునఁగూడ దీర్ఘసమాసములుండవచ్చుననునంశము సర్వాలంకారికోరరీకృతమే. సమాసములకును శృంగారమునకును బాధ్యబాధక భావము లేదు. ఇచటరభసము వర్ణింపఁబడుటచే సమాసము యుక్తమే యగును. సహసా యను పద మావేగ సూచకము కాన సమాసమిచ్చోట రాణించును మాఘుఁడుకూడ

హృదయమరిపధోదయాదుదూఢ
ద్రఢిమ దధాతు పునః పురందరస్య
ఘనపులకపులోమజాకుచాగ్ర
ద్రుతపరిరంభనిపీడనక్షమత్వమ్॥

అని శిశుపాలవధమున శృంగారము నావేగసహితమును- గోరి సమాసములోఁ జెప్పియున్నాఁడు. కావున సంస్కృత సమాసము రసవత్తనియే నా తలంపు.

ఇట్లు నాశక్తికొలంది సంస్కృతభాష తెలుఁగుబాసను దీసిపోఁజాలదనియుఁ, దెలుఁగుకంటె నుత్కృష్టమైనదనియు, నిరూపించితిని. కావున భాషాభిమానులెల్లరును యథార్థమును గుర్తెఱిఁగి సంస్కృతభాషను నిరసింపకుందురుగాక! ఆంధ్రభాష పనికిమాలినదని నాతలంపుకాదు. దేశభాషలలోఁ దెనుఁగునుమించిన భాష లేదనవచ్చును. రచనము ముద్దులమూఁట గట్టుచుండును. అక్షరముల నన్నింటిని బలుకుటకు వీలుగల దేశభాష తెలుఁ గొక్కటియే. లిపి ముత్యాలకోవ. భావము గంభీరము. కావుననే ఆంధ్రేతర రాష్ట్రములందుఁ గూడ నాంధ్రోద్యమము ప్రబలి మిక్కిలి రాణించుచుఁ, బత్రికలను నెలకొల్పుచు భాషాసేవఁజేయుచు నాంధ్రవ్యక్తిత్వమును గాపాడుచున్నది. ఆంధ్రసోదరులందఱును గలకాలమునుండి వన్నెకెక్కి భాషాప్రపంచమున మేలుచేయివడసిన యాంధ్రవాణికి తదుత్కర్షతకు మూలమగు గీర్వాణవాణిని సేవించుచు విజ్ఞానమును సంపాదింతురుగాక !

తెనుఁగుకవిత.

జాస్తి శ్రీరాములుచౌదరిగారు.
ఉభయభాషాప్రవీణ

మ. విలసద్భావరసాద్యలంకృతులచే విప్పారిగీర్వాణభా
షలకబ్బంబుల కెన్నిమంచితనము ల్పొందిల్లు నాచందమై
వడియుం బ్రాసము నంత కగ్గలములై వర్తిల్లు సత్కావ్యముం
దెలుఁగంచుం జెవిఁబెట్టవేమియుడుకుం దేఁగల్గునే మందిలా.

తే. గీ. తెలుఁగు దేశభాష తెలియుఁబో మ్మనఁబోక
తెలియవలయు మించు తేటపడఁగ
దోషపుగాక పసిఁడిఁ దొడిఁగిన నొప్పునే
కనక మింట సొంక కలిగనేని.

చిన్నకోట పెద్దయకవి
కావ్యాలంకారచూడామణి.

ఆద్యంతములు తెలియరానిది ప్రకృతి. కాలమును నట్టిదయ. కాలము ముందా! ప్రకృతిముందా! యను ప్రశ్నకుఁగూడ సమాధానము లేదనుకొని యెద. కాలమున కాది ప్రకృతి. ప్రకృతి కాది కాలము. కాలప్రకృతుల కెంటికిఁ జెప్పనలవికాని విశేషసంబంధ మున్నది. కాలములేని ప్రకృతియుండదు. ప్రకృతిలేని కాల ముండదు. కాలచక్రము తిరుగకున్న ప్రకృతిరథముసాగదు. ప్రకృతి రథముపైన లేకున్న గాలచక్రము నిలువదదు. కాఁగాఁ గాలప్రకృతులు రెండు నాదిరహితములు నంతరహితము లనిగదా తేలినది. ఆద్యంతములు తెలియరాని యట్టి కాలప్రకృతులలో నేవేళ భాషలుప్పుట్టెనో ? యందుల వాఙ్మయము బయలుదేఱిన ఘడియయేదో! నిశ్చయించిచెప్పుట కీపాటి యాపాటివారికి నలవిగాని పని యన్నపుడు నాబోటివా రందులకై పనిఁబూని యత్నించుట కూడనిపనియని యనకతీరదు. ఈ నా వ్యాసము తెనుఁగుకవితయను విషయమున నాధారపడియుండుటచే మున్ముందుగ నీతెనుఁగుకవిత యన నేమియో విచారింపఁబడును. తెనుఁగుభాషలో వ్రాయఁబడిన కవిత్వమునకుఁ దెనుఁగుకవిత్వ మనియుఁ దెనుఁగుకవితయనియు మన మందుము. తెనుఁగుదే

శపుజనులు వ్యవహరించుకొను భాష తెలుఁగుభాష. తెలుఁగుదేశ మననేమియో? నేదియో? మనమిపు డాలోచింపవలయును. తెలుఁగుదేశమునకు పరిహద్దుల నప్పకవి యీ క్రిందివిధముగఁ జెప్పియున్నాఁడు.

కం. శ్రీశ్రీశిధరకాళేశ ద్రా
క్షారామంబు లనఁగ దనరారెడు నీ
త్రిక్షేత్రంబులలింగము లీ
క్షింపఁ ద్రిలింగస్పష్ట నన్నిక కెక్కున్.

తే. గీ. త త్త్రిలింగనివాసమై తనరు కతన
నాంధ్రదేశంబుఁ దా త్రిలింగాఖ్యమయ్యె
దెలుఁగగుచుఁ దద్భవము దానివలనఁ బొకమె
వెనుకఁ గొందఱు దానినే తెలుఁగు నండ్రు

అని త్రిలింగశబ్దమునుండి తెలుఁగు అనునది పుట్టెననియు, తెలుఁగు రూపాంతరమే తెలుఁగనియు, త్రిలింగము లేవియనఁగా శ్రీశైలము, ద్రాక్షారామము, కాళహస్తి యనియు వీని మధ్యదేశము తెలుఁగుదేశ మనియు నప్పకవి చెప్పినాఁడు. ద్రాక్షారామము గోదావరీమండలమున నున్నది. కాళహస్తి చిత్తూరుమండలమున నున్నది. అప్రాంతముననే పడమటగా శ్రీశైల మున్నది. ఈముచ్చోటులకు మధ్యనున్నభూమియే తెలుఁగుదేశ మని యప్పకవికాలమునకుఁ బ్రసిద్ధియుండినటుల మనకుఁ దెల్లమగుచున్నది. 1850 ప్రాంతమువాఁడగు చిన్నకోట పెద్దయకవియు నీవిధముననే తెలుఁగుదేశలక్షణమును జెప్పియున్నాఁడు కాని మనకాలమునకుఁ దెలుఁగుదేశ మేదియని పరికించ నప్పకవి చెప్పినలక్షణమును పెద్దయకవి చెప్పిన లక్షణమును జాలవు. వీరిపక్షమున విశాఖపట్టణముమండలివారిని తెలుఁగువారు కా దనవలసివచ్చును. గంజాంమండలములోఁగూడఁ మనతెలుఁగువారు నివసించియున్నారు. కనుక గంజాంమండలము మొదలుకొని చిత్తూరు నెల్లూరు మండలములప్రాంతముల వఱకుఁ గల భూమిని తెలుఁగుదేశ మనియు, నిందలిజనులు వ్యవహరించుకొను భాష తెలుఁగుభాషయనియు మనము లక్షణమును క్రొత్తగా గల్పింపవలసి యున్నది. త్రిలింగశబ్దమునుండిగాక త్రినగశబ్దమునుండి తెలుఁగనునదివచ్చిన దని కొందఱన్నారు. తెలుఁగుభాషాస్వరూపమును గొంతవఱకుఁ గాంచితిమి. ఇఁకను గవిత్వమన నేమియో తత్త్వ మెఱుంగవలయును.

కవియొక్కధర్మము కవిత్వము లేక కవిత. అనఁగాఁ గవి చేయవలసిన పని. కవియన నెవఁడు? అప్పకవి చెప్పినలక్షణమును విలోకింపుఁడు.

కం. ధరణీసురుఁడు ప్రశాంతుఁడు
గురుభక్తుఁడు శుచియుఁ గల్పకుఁడు పూర్వకవీ
శ్వర వాక్ప్రయోగదక్షుఁడు
కరుణామతి యెవ్వఁ డతఁడు గవి యనఁబరఁగున్.

కవులలక్షణములలోఁ గవి బ్రాహ్మణుఁడై యుండవలయునను నియమ మప్పకవి క్రొత్తగా సృష్టించినటులఁ గనఁబడుచున్నది. బ్రాహ్మణులుదప్ప నితరు లెవ్వరును గవులుగా రను నభిప్రాయముగలవాఁ డగుటచేతనే అప్పకవి కృష్ణరాయ రచితమగు నాముక్తమాల్యదను పెద్దన రచితమని చెప్పుటకు సాహసము చేసెను. ఇది యెంతయు నక్రమము. కనుక నప్పకవి చెప్పినదే లక్షణము గాదు. మహమ్మదీయుఁడైననుసరియు మహీసురుఁడైననుసరియు కవితాశక్తిగలవా రందఱు కవులే. కావున నేఁటి ఉమ్రా ఆలీషా మొదలగు మహమ్మదీయసోదరులు సయితము కవు లనంబరగుచుండిరి. అంతాకవులముగామా, అంతంతగ కంద పద్య మల్లగలేమా? యని పెను కెవరో యన్నట్లెట్లో యతులకు జతలు గూర్చి పద్యము లల్లగలవా రందఱుకవులు గారు. సంస్కృతమున నాలుగు నిఘంటులు తెలుఁగున నాలుగునిఘంటులు దగ్గఱఁబెట్టుకొని గొప్పకయి యెవరికిఁదెలియని పదిమారుమూలపదములను గాగితములపై నెక్కించినవారును గవులు గారు. కవు లనఁగా సమస్తశాస్త్రముల నెఱిఁగి యుండవలయును. విద్యలన్నిటియందును బారంగతుఁడై యుండవలయును. అన్నికళలను గుర్తెఱిఁగి యుండవలయును. ప్రకృతితత్త్వమును బాగుగా గనిపెట్టవలయును. అన్నిటను ననుభవశాలియయి యుండవలయును. తనమనోభావములను బాఠకుల మనోఫలకములందు వ్రాసి దిద్దఁగల శక్తియుండవలయును. ముఖ్యముగా కవులైనవారు భావనాశక్తిని జూపించుట నేర్చుకొనవలె. ఉత్తమకవులలక్షణము లివి. ఇందుల కుదాహరణీయులు తిక్కన, పోతన, పెద్దన, శ్రీనాథుఁడు మొదలగు కవి మహాత్ములు. కవులలో మొదట లెక్కింపఁదగినవారు. ఇట్టివారు చేసిన పని యేదియో యయ్యదియు నుత్తమకవితకు లక్ష్యమని యెఱుఁగవలయును.

తెనుఁగుకవితపుట్టుక.

మొట్టమొదటఁ దెనుఁగుభాష లోకమున వ్యాపించినపిమ్మట నందుఁ గవిత్వము ముందుగా పాటలరూపమునఁ బ్రారంభింపఁబడియుండవచ్చునని నాయూహ. అప్పటికి లిపిగూడఁ బుట్టియుండకపోవచ్చును. అప్పటి మనవారు కులాసాగా నున్న వేళలలో కూనిరాగములతో నెవియో తమకువచ్చిన మాటలను నాలుగైదు కలిపి లయకుదురునట్లుగా పాడినట్లయిన నిట్టిదియ యొకచిన్న పాటగా మారును. అప్పటికి యతిప్రాసముల నిర్బంధము లేదు. అయినను భాషయందు నొకశబ్దమువంటి మఱియొకశబ్దము వెంటనే బలుకుట యుచ్చారణ సౌలభ్యము, వినుట కింపును నయియుండునుగదా? కనుక నాకాలపువారికిఁ దలవని తనిగా కూనిరాగములతో పాటు తమపాటలయందు యత్యక్షరములు (మొదటఁ బ్రారంభించిన యక్షరములే మరల) పడియుండవచ్చును. అట్టి చిన్న చిన్నమాటలను మనవా రిండ్లకడఁ గూరుచుండినవేళలలో నొకరి కొకరు చెప్పుకొనసాగిరి. అవియే నానాఁటికిఁ బెరిగి పెద్దలాయెను. తమపాట లట్లు పెద్దవయినను నాకాలమున కింకను యాంధ్రలిపి యుండనందున వారందును వానిని వ్రాసికొనలేకపోయిరి. ఇప్పుడు మన మూఁకుడుకథల (పిట్టకథలు) నొకమారు విని జ్ఞాపక ముంచుకొనువిధముననే యాకాలపువారు పెద్దపాటలను నయితము మరచిపోవక జ్ఞాపక ముంచుకొనెడువారు. ఇందులకుఁ గొంతనిదర్శనము గననగును. మనయిండ్లలో స్త్రీలయందుఁ జదువురాని ముదుసలులు కొందఱు కుచ్చెలకథ, లంకాయాగము మొదలగు పెద్దపాటలనైనను ప్రారంభమునుండి చివరవఱకు తప్పుజెప్పఁగల్గుటను జూచుచున్నాముగదా! ఇంతయేల! జంగముపాటలు, వీరగీతములు, మొదలగువానిని దాసరులును పిచ్చుగుంటులును, పొలమునందు వరిమొక్కలనాటునపుడు మాలవనితలు పాడు పాటలు మొదలగువాని నారంభమునుండియు నంతమువఱకు తప్పుఁజెప్పఁగలుగుటలేదా! వారి కక్షరములు నయితము రావుగదా! అట్టివారిని ప్రతిసంవత్సరమునను మనము చూచుచునే యున్నారము. కనుక లిపిపుట్టకపూర్వమే కవిత్వము లాలిపాట, పెండ్లిపాట మొదలగు పాటలరూపమునఁ బ్రారంభమయి యుండునని తోఁచెడిని. లిపివచ్చినపిమ్మట నిట్టిపాటలు గ్రంథస్థములయి సుస్థిరములగును. లాలిపాట, పెండ్లిపాట మొదలగువాని నప్పకవి ఛందస్సులోఁ గూడఁ జేర్చియున్నాఁడు. కొంతకాలమునకుఁ బాటలరూపముగ నున్న కవి

త్వము మారి మధ్యాక్కరలు మొదలైన యక్కరలలోనికిని సీసపద్యములు మొదలైన జాతులలోనికిని మారినది. అనాటికే యతిప్రాసముల నిర్బంధము కవిత్వమునకుఁ గల్గియుండవచ్చును. ఆతరువాతి కాలమునఁ గవిత్వము వృత్తములలోనికి మారినది. కనుకనే వృత్తములను జేయుటకంటె జాతులను జేయుట సులభము. జాతులను జేయుటకంటెఁ బాటలను జేయుట మఱింతసులభము. నన్నయకాలమున నాంధ్రవాఙ్మయము వెల్లివిరిసినది పదిమందినోళ్ళఁ బడ్డది. నీచెల్లిని నేను నొకదానినుంటినని యాంధ్రభారతి సంస్కృతభారతి మొదట తప్పటడుగులు వైచుట సాగించిన దాకాలముననే. ఇంతియకాని నన్నయభట్టునకుఁ బూర్వ మాంధ్రవాఙ్మయము లేదనుమాట విమర్శనములేనిది. భట్టాచార్యులకుఁ బూర్వమందు వ్రాయఁబడిన యుద్ధమల్లుని శాసన మొండు బెజవాడయందుఁ బరిశోధకులు గాంచిరి. అందు మధ్యాక్కరలుగలవు. మఱియు నన్నయకుఁ బూర్వము నన్నెచోడుని కుమారసంభవము, బద్దె భూపాలుని నీతిసారముక్తావళియుఁ గలవని విమర్శకులు చెప్పుచున్నారు. కనుక నన్నయకంటెఁ బూర్వము చాలకాలమునుండి తెనుఁగు కవిత్వ మారంభమైయుండెననుట నిర్వివాదాంశము. వాగనుశాసనుఁ డను బిరుదము నన్నయభట్టున కాంధ్రవాఙ్మయమునకు మొట్టమొదటివాఁడగుటచేత రాలేదు. ఆంధ్రశబ్దచింతామణియను తెనుఁగు వ్యాకరణము చేయుట కారణమున నాతనికాబిరుదము వచ్చియుండవచ్చును.

భారత కవిత్వము.

"తిన్నా గారెలే తినాలి, విన్నా భారతమే వినాలి" అని మనతాతముత్తాతలు చెప్పుకొనుచుండఁగా మన మెల్లరము వినియే యుందుము. నిజముగా గారెవంటిదే భారతము. భారతకవిత్వమువంటి కవిత్వ మిప్పటికిని బుట్టియుండలే దనుట సత్యదూరముకాదు. భావకవిత్వము, భావకవిత్వము అని ఘోషించు పరమాధునిక కవులలోఁ గూడ నెవ్వరును భారతము కవిత్వమువంటి భావకవిత్వమున జెప్పియుండలేదు. విశేషించి నన్నయ, ఎఱ్ఱాప్రగ్గడల కవిత్వముకన్న తిక్కనకవిగారి కవిత్వము మిగుల భావభూయిష్ఠమైనది నిగూఢము. భావకవిత్వమనునది యిపుడు పుట్టినదని మనము తలంచుచున్నారము. కాని యయ్యది మొదట తిక్కనగారిగంట కలము క్రిందనే పుట్టిపెరిగినది. తిక్కన కవిమాత్రుఁడేగదు. రాజ్యాంగములనెల్ల నెఱిఁగినధీశాలి, మంత్రిపుం

గవుఁడు. లోకానుభవముగల సుప్రసిద్ధుఁడు. పాఠకుల మనోఫలకములందు దన మనోభావములను వ్రాసి ప్రకటించువాఁడు. ఆంధ్రకవితావధూటిని బెట్టి పోషించినతండ్రి. ఈతనికవిత్వమందు సంస్కృతభాషకంటెఁ దెనుఁగు భాష యెక్కువగా వాడఁబడినది. తెనుఁగులోనైనను గేవలము కఠినభాషగాక యాకాలపు జను లాడుకొను వ్యవహారభాషయే ప్రయోగింపఁబడినది. మధ్యమధ్య సందర్భానుసారముగ నందగించియుండిన చిన్నచిన్న లోకోక్తులు చొన్పఁబడి యున్నవి. సంస్కృతాలంకారికులు చెప్పిన కావ్యములందుఁ జేయఁదగిన వర్ణముల నీతఁడు పాటించినట్లగపడదు. వానిఁ బాటించినట్లయిన నిజముగా తిక్కనకవి వంటివాని కవిత్వముగూడఁ గథానుచిత్యము చెడిపోయి యింత ప్రశంసాపాత్రము కాకపోవునేమో ? యని నానందేహము. తిక్కనయొకఁడే యైనను దనకవిత్వమందన్నిపాత్రములను ధరించివివిధవిధములఁగాఁగన్పడును. ఇందులకాతని యుద్యోగపర్వమంతయు సాక్షియే. ఇఁక భారతమునందలి యుద్ధపంచకము నేసందర్భమున దీసిచదివినను వీరరసావేశముచేఁ బరవశులమగుదుము. మనచేతిలోని భారతము, మనమనస్సులను, గూడమఱచిపోవుదుము కన్నులయెదుట భారతవీరులు యుద్ధము చేయుచున్నట్లే గాంచెదము. వీరరసమునఁబడి మునుకలువైతుము. రక్తప్రవాహమునఁదడియుదుము. మేనుజలదరించును. ఒక్కమారుగా నావేశపరవశుల మగుదుము. తరువాతనేమిజరుగునో? యనియుబుకులాట- వీరు లెల్లువరాక్రమింతురో? యనియబ్బురము. ఈభావనాశక్తినిఁ గన్నులఁగట్టి భారతవీరులచే యుద్ధముచేయించి చూపునది యెవరు ? తిక్కన మహాకవి. ఈకవికే యిట్టి సంపూర్ణభావనాశక్తిగలదు. కనుకనే తిక్కన మహాకవులకు మొదటివాఁడని మొదటనే చేర్చొనియుంటిని. తిక్కనకవిత్వమందున్న భావగుంఫనము నన్నయకవిత్వ మందు లేకున్నను నాంధ్రవాఙ్మయమున నాదిభూతుఁడుగ గాన్పించుటను నన్నయ, తిక్కనవలెనే పూజ్యుఁడును జెప్పఁగోఁదగినవాఁడును. వీరిద్దఱి మహాకవులమధ్యఁ జేరియుంటచే "తన్మధ్యేపతితంతద్గ్రిహణేన గృహ్యతే" యనువైయాకరుణులన్యాయమున నెఱ్ఱాప్రెగ్గడయును గౌరవనీయుఁడే యగును. ఎట్లయినను నీమగ్గురి మహాకవుల కవిత్వము ఆంధ్రవాఙ్మయమునకు మొదటఁ బెట్టిన బిచ్చము.

శ్లేషకవిత్వము.

శ్లేషయనుశబ్దము మొట్టమొదట నలంకారములలోఁ బుట్టినది. అలంకారములలో శ్లేషాలంకారమని యొకభేదము. ఈశ్లేషాలంకారము శబ్దశ్లేష, అర్థశ్లేష, ప్రకృతిశ్లేష, అప్రకృతిశ్లేష, యని యిట్లనేక యవాంతరభేదములచే నొప్పారినది. సంస్కృతాలంకారికులు శ్లేషాలంకారమును గూర్చి యనేకాభిప్రాయములు పడియున్నారు. వాని కన్నిటి కిదిచోటుగాదు. కవులు మొట్టమొదట నీ శ్లేషాలంకారమును దమ పాండిత్యప్రభావప్రదర్శనమునకయి కావ్యములందుఁ దఱుచుగా వాడసాగిరి. రానురాను గవులు శ్లేషయందు రెండర్థములందును దుల్యబలముంచి కావ్యమంతయు శ్లేషతోనే చెప్పసాగిరి. వీనిని శ్లేషకావ్యము లందురు. ఇట్టిశ్లేషకావ్యములం దొకయర్థము ప్రకృతమనియు, వేఱొకయర్థ మప్రకృతమనియుఁ జెప్పరాదు. రెండును బ్రకృతములే. ప్రతియొక్కొకపద్య మందును రెండర్థములతో రెండుకథాభాగములును నడచుచుండును. ఇట్టి శ్లేషకావ్యములు మొట్టమొదట సంస్కృతమునఁ బుట్టఁగాంచినవి. 9 వ శతాబ్దమువాఁ డగు కవిరాజను నాతఁడు రాఘవపాండవీయ మను శ్లేషకావ్యమును వ్రాసెను. వేములవాడ భీమకవి దానిని జూచి తెనుఁగున రాఘవపాండవీయమను కావ్యము రచించెను. అయ్యది యాంధ్రులనిర్భాగ్యవశమున నాంధ్రలోకమునకు లభింపదయ్యె. ఈవిషయమునే మరల రాఘవపాండవీయమును రచియింపఁ దలఁచిన పింగళి సూరనకవి తనగ్రంథపీఠికయం దిట్లు చెప్పెను.

ఉ. "భీమనతొల్లి చెప్పెనను పెద్దలమాటయె గాని యందునొం డేమియు నేయెడ
న్నిలుచు టెవ్వరుగాన రటుండనిమ్ము;................................"

తెనుఁగులో శ్లేషకావ్యములకు ముందుఁబెట్టిన భిక్ష యీరాఘవ పాండవీయము. దీనిరచయితపింగళి సూర్యనార్యుఁడు. కృష్ణరాయ యాస్థానకవి యగుట నీతనికాలము 1500 వ ప్రాంతమని నిర్ధారితము. కవితయందు భావనాశక్తిని జూపుటలో నీసూరనార్యుఁడు తిక్కనగారి యపరావతారుఁడని జెప్పవచ్చును. పాలకైరాలు మోసెడు విధమున రెండర్థముల కావ్యమును జేయవలయునను నియమమును బెట్టుకొనినవాఁ డగుటచే నీరాఘవపాండవీయమున మాత్రము కవి భావనాశక్తిని జూపలేక పోయెను. కానియాతని కళాపూర్ణోదయకవితయందు మాత్రము భావనాశక్తి సంపూర్ణముగ గలదు. ప్రకృతి

వర్ణనము కన్నులఁగట్టిన ట్లగపడుచును. అట్లని రాఘవపాండవీయమునఁ గవిత్వము బొత్తిగా నీరసమును జెందియుండలేదు. కథాసందిగ్ధత్వము చెడనీయలేదు. రాఘవపాండవీయమునఁ గవిత్వము కఠినము, నిగూఢమును గాక సరళముగా సుధాప్రవాహమువలెఁ బరువెత్తినది. రామాయణభారతార్థములలో నే దాని మన ముద్దేశించి చదువుదుమో స్పష్టముగా నాకథార్థమే స్ఫురించుచుండును. అందుల కుదాహరణము స్థాలీపులాకన్యాయమున నీ పద్యమును జూడుఁడు—

చ. ధరణిపుఁ డుండె నంత బహుధాముని సన్మఖహూయమానుఁడై
పరమ సమృద్ధిఁ బర్వెడు విభావసునందను రూపకాంతి ని
ర్భరుఁ గొదలెల్ల దూరముగఁ బాయ సభాజన గౌరవానము
త్తరుఁ ఘనుసొక్కలిం బ్రమదగౌరవ మొప్పగఁ గాంచి సన్నిధిన్.

శ్లేషకవిత్వములో బయలుదేరిన కావ్యములలో రెండవకుసుమము హరిశ్చంద్రనలోపాఖ్యానము. దీనిని రచియించినది వసుచరిత్రము వ్రాసిన రామరాజభూషణకవి. ఈతని కాలము 1560వ ప్రాంతము. తెనుఁగున శ్లేషకవిత్వమందుఁ బ్రసిద్ధిఁగన్నవియుఁ బ్రథమములైనవియు నీరెండే. వీనికిఁ దరువాత ఎలకూచి బాలసరస్వతి యనునాతఁడు "రాఘవ యాదవ పాండవీయ"మను నొకకావ్యమును వ్రాసెను. ఇయ్యది మూఁడుకథలతో నడుచుచుండును. కవియెవరో తెలియదు గాని తెనుఁగున "నల యాదవ రాఘవ పాండవీయ" మను మఱియొకశ్లేషకావ్యమున్నట్లు వినియున్నాను. ఇయ్యది నలునికథ, యాదవునికథ, రాఘవునికథ, పాండవకథ, యనునాలుగుకథలతో నడుచును గాఁబోలు! ఎంత యసందర్భము! తెలుఁగుకవులు పద్యము లల్లునపుడు యతిప్రాసముల నిర్బంధమువలననే కొన్ని అసంగతములు, అపభ్రంశములు, అనర్థములు, నైన పదములు పడుట తప్పదు. అట్టిచోట మూఁడు నాలుగర్థములతోఁ బద్యములు చెప్పఁదలఁచుకొనెడి వారి కవితయం దెన్ని యపభ్రంశములు అనర్థములు నైన పదములు పడునో వేఱే చెప్పవలయునా? ఇట్టి శ్లేషకవిత్వములోఁ గూడుకొనిన కావ్యము లాంధ్రవాఙ్మయమున కెక్కువ యుపయోగ్యములు కావని చెప్పుట సాహసముగా దని నామతము. తెనుఁగుకవిత్వమందు శ్లేషకవిత్వ మనునది యొకరస్తా, రెండవరస్తా అచ్చతెనుఁగు కవిత్వము.

అచ్చ తెనుఁగు కవిత.

అచ్చ తెనుఁగు కవితను గూర్చి చెప్పఁదలంచు కొన్నపు డచ్చ తెనుఁగన నేమియో కొంత యోచింపవలయును. చిన్నకోట పెద్దయకవి యీయచ్చ తెనుఁగును గూర్చి యిట్లు చెప్పెను.

కం. ఈమూఁడు తెలుంగులలో
నేమిటనుఁ దొరలకున్న నెల్లజనులకుఁ
లో మిగులఁ దేటపడియెడు
నామాటల నచ్చతెనుఁగులన నెగడొందుఁ.

చ. ఎరువులు గుజ్జులుల్ మొదవులెడ్డులు బాడులు పండు లుప్పర
ప్పనుములు కొల్లులామదము లాకులు పోఁకలు నేయునూనె యే
పుఁ బెరుపొందు విశ్వవిభుపోల ననందగు విన్నవారికిన్
మనమునఁ దేటగాఁ దెలియు మాటల యచ్చతెనుంగునాఁ జనున్.

అని యీమూఁడనఁగా పెరుక తత్సమ, తద్భవ, దేశ్యముల, లక్షణములను జెప్పియున్నాఁడు. కనుక నామూఁటికి విభిన్నములయి నిత్యము మనగృహములలో వాడుకొను పదములేవియో యవియే యచ్చతెనుఁగుపదములనను. అచ్చతెనుఁగులు దేశ్యములకంటె భిన్నములని యీతనిమతము. కేతన ఆంధ్రభాషాభూషణమున "ఆంధ్రదేశపుకస్థాయులైన సకల జనములకును మఱుఁగుదేశంబు లేక తేటతెల్లమిగాఁ బల్కుమాటలెల్ల నవని శుద్ధాంధ్రదేశ్యంబులనఁగఁబడు" నని చెప్పియున్నాఁడు. కాని వీరికి విరుద్ధముగ సుమారు నూరు సంవత్సరములక్రితము వాఁడగు చిన్నయసూరి బాలవ్యాకరణమున "సంస్కృతసమేతరమైన యీభాష యచ్చయనంబడు" నని సూత్రించి తత్సమేతరమైన దెల్ల అచ్చతెనుఁగనే చెప్పెను. అనఁగా వీరిమతమున "ఆకసము, చందురుఁడు, మొదలగు సంస్కృతభవశబ్దములును, అగ్గి, గారవము, మొదలగుప్రాకృతసమములును, అచ్చెర, అచ్చెరువు, మొదలగు ప్రాకృతభవపదములును, ఊరు, పేరు, ఇల్లు, ముల్లు, మొదలగు దేశ్యపదములును, తవర, టీవి, తేవ, తావు, ఘాక, మొదలగు నన్యదేశ్యములును నచ్చతెనుఁగుభాషలోఁ జేరును." మనకు లభించిన యచ్చతెనుఁగు గ్రంథములలోఁ గూడ నీసూరి మతముచొప్పుననే యచ్చతెనుఁగు భాష వాడఁబడినది. చిన్నకోట పెద్దయకవి నాఁటికిఁ గేవలమచ్చతెనుఁగుతో వ్రాసిన గ్రంథములు లేవని కావ్యాలంకారచూడామణిలోని యీపద్యమువలనఁ దెలియుచున్నది.

తే. గీ. పరగసంస్కృతంబుపైఁ దెనుఁగు విభక్తు
లునుపఁబడి పొసంగి యుండెనేని
తత్సమంబు నాఁగఁదగు సంద్రసుకవులు
తద్విహీనకావ్యతతియు లేదు.

ఈవలఁ గచ్చతెనుఁగు కవిత్వము లేదనిగదా యీపద్యాన్త్యచరణము వలనఁ దెలియుచున్నది. ఈకవిత్వమునకు మొట్టమొదటివాఁడు పొన్నగంటి తెలగన్న. ఇక్కవి కేవలము శుద్ధాంధ్రదేశ్యభాషలో "యయాతిచరితము"ను వ్రాసెను. ఈతని కాలము 13 వ శతాబ్దమని యాంధ్రవాఙ్మయ చరితమున వంగూరిసుబ్బారావుగారు స్థిరపఱచిరి. సుబ్బారావుగారి వ్రాఁతయే వాస్తవమైనచో 1850 వ ప్రాంతముఁడగు చిన్నకోట పెద్దయకవి 13వ శతాబ్దమువాఁడగు తెలగన్న వ్రాసిన యయాతి చరితమును జూడక "తద్విహీనకావ్యతతియు లేదు." అనిచెప్పియుండెనని యనవలయు. లేదా పొన్నగంటి తెలగన్న కాలము సుబ్బారావుగారు చెప్పినట్లుగాక 14వ శతాబ్దమనియైననిశ్చయించుకోవలె. ఎట్లయిననేమి? అచ్చతెనుఁగు కావ్యము 13-14వ శతాబ్దములమధ్యబుట్టియుండవచ్చును. అచ్చతెనుఁగులోని రెండవ కావ్యము "అచ్చతెలుఁగురామాయణము". ఇయ్యది కవిసార్వభౌముఁడు కూచిమంచి తిమ్మకవిది. వీరత్త విరచితములగు గ్రంథము లనేకములుగలవు. అందు 'నీలాసుందరీపరిణయము' "అచ్చతెనుఁగురామాయణము" అనునవి కేవలము శుద్ధాంధ్ర దేశ్యభాషతో వ్రాయఁబడ్డవి. ఈతిమ్మకవి 1715 వ ప్రాంతమువాఁడు. ఉత్తమకవులలో లెక్కింపకున్నను నీతఁడు భాషాస్వాతంత్ర్యముగలవాఁడనియే చెప్పవలయును. అచ్చతెనుఁగు బాస బాగుగా నెఱిఁగినవాఁ డగుటచేతనే యీరెండుగ్రంథములను వ్రాయఁగలిగెను. వీని యందుఁ దత్సమపదము తెచ్చుటను వాడియుండలేదు. అట్టినియమమును బెట్టుకొనినవాఁ డగుటచేతనే యిక్కవి కవిత్వముగూడఁ జెడినదనక తీరదు. ఈతఁడు 'వాల్మీకి, శూర్పణఖ, అగస్త్యుఁడు, మొదలగు సంస్కృతనామములనుగూడ నచ్చతెనుఁగుభాషలోనికి మార్చినాఁడు.

గాలిమేపరుల పట్టు పుట్టువమేటి తపసి= వాల్మీకి.

మఱుపకొండుజోగి తెలివాయిమెకము = అగస్త్యయోగిసింహము.

మంచి మెడకోవ ద్రిమ్మరిమన్నగాఁడు = సుగ్రీవుఁడు.

అని యిట్లు కొన్నిసంస్కృతనామముల కర్థముఁబోనీయక తెనుఁగులోని

కి మార్చెను. కొన్ని సంస్కృతనామముల ననర్థకములైన తెనుఁగు పదముల లోనికి మార్చెను. శూర్పణఖను సుప్పనక యనెను. శూర్పణఖ యనఁగా చేటగోళ్ళది యని యర్థమున్నదిగాని సుప్పనక, యనిన నర్థమేది. కనుక శూర్పణఖ తద్భవమగు "సుప్పనక" యనుపదమునకుఁగూడ నాయర్థ మున్నదని చెప్పకొనవలయును. శ్లేషకవిత్వమువలెఁ గేవల మచ్చతెనుఁగు కవిత్వమును నాంధ్రవాఙ్మయమున కంతగా నుపయుక్తము కాదనుకొనియెద. అచ్చతెనుఁగు కావ్యములు పాఠకులమనముల కింపునింపవు. కాని యచ్చతెనుఁగు భాష వృద్ధి నొందకుండుటకుఁ గారణములగును. ఈయచ్చతెనుఁగు భాషకు "ఆంధ్రనామసంగ్రహము" మొదలైన నిఘంటువులుగూడఁ గలవు.

వచనకావ్యములు.

కేవలము పద్యము వ్రాయుటయే కవిత్వముగాదు. అనన్వయములేక నాలుగుమాటలు పొందికగా నొకచో వ్రాసినను కవిత్వమే యగును. కందము వ్రాసినవాఁడే కవి. పందిని పొడిచినవాఁడే బంటను లోకోక్తినిబట్టి కవికిలక్షణము పద్యము వ్రాయుటేయని యనరాదు. నిర్వచనోత్తరరామాయణము మొదలగు నేవియో కొన్నిగ్రంథములందప్ప మొదటినుండియు మన యాంధ్రవాఙ్మయమునఁ బద్యకావ్యములందు వచనము వచ్చుచునేయున్నది. కేవలము వచనముతో వ్రాయఁబడ్డ గ్రంథము 15 వ శతాబ్దములోఁ బుట్టెనని యాంధ్రవాఙ్మయము చెప్పుచున్నది. 15 వ శతాబ్దమున "ఎల్లకవి నరసింహుఁడనువాఁడు భారతసావిత్రి యను వచనగ్రంథము నొండు వ్రాసెనఁట. ఆ తరువాతినుండి గద్యగ్రంథము లాంధ్రవాఙ్మయమునఁ బ్రబలినవి. రావుబహదూర్ కందుకూరి వీరేశలింగము పంతులుగారి కాలమునుండి యిప్పటివఱకుఁ దఱచుగా బయలుదేఱుచున్న గ్రంథములు గద్యగ్రంథములే. నవలారూపములగు గ్రంథములెల్ల వచనగ్రంథములేగదా?

ద్విపదకావ్యములు.

వచనగ్రంథములవలె నంతయు ద్విపదలోఁ జెప్పిన గ్రంథములును మనకు మొదటినుండియు నున్నట్లు తెలియరాదు. ద్విపదకావ్యములలో మొదటిది బసవపురాణము. తరువాత రంగనాథరామాయణము, పల్నాటి వీరచరితమును వెలువడినవి. పిమ్మట ననేకద్విపదకావ్యములను మన తెనుఁగుఁ దల్లి కనినది. ప్రతివత్సరమునను దసరాయుత్సవదినములలో బడిపిల్లలు పాడుకొను "అయ్య

వారికిఁజాలు అయిదు వరహాలు." మొదలగు పాటలునసుతము ద్విపదలతోనే వెలసియున్నవి.

దండకము.

వచనద్విపద గ్రంథములవలె నంతయు దండకముతో వ్రాయఁబడ్డ దండకగ్రంథము లేమియు నాంధ్రవాఙ్మయమున మొదట నుండినట్లగపడదు. కాని పురాణములు మొదలైనవానియం దీశ్వరుఁడు ప్రత్యక్షమైనపుడును కాళి ప్రసన్నమైనపుడును స్తుతిరూపమున నీదండకములు కవులు వ్రాయఁజొచ్చిరి. కాని ప్రస్తుతకాలమున "ఆంజనేయ దండకము., అంకమ్మదండకము" మొదలైనదండకగ్రంథము లనేకములు భూతవైద్యులదగ్గఱకు రాఁజొచ్చినవి.

ఆసుధారాకవిత్వము మొదలైనవి.

తెనుఁగుకవిత్వమున నాసుధారాకవిత్వము, శతావధానము, అష్టావధానము, అని మఱికొన్ని భేదములు గలవు. ఆసుధారాకవిత్వమునునది యాది నుండియు వచ్చుచున్నది. శతావధానము, అష్టావధానము అనునవి యిటీవలవి. ఆసుధారాకవిత్వ మనాలోచితముగఁ జెప్పవలయునుగాన దీనియందు రసౌచిత్యము, కథాసుచిత్వము, భావనాశక్తి, మొదలగు కారణములుండుటకుఁ గారణము గనుపట్టదు. శతావధానమందును నష్టావధానమందును గవి కనేకవిధములుగ మనస్సుండవలయును గాన నాపద్యములును నెక్కువరసవంతములు కావేమో?

అట్లని యాసుధారాకవిత్వము మొదలగువానిని జెప్పఁగూడదనికాదు. అట్లుచెప్పినకవిత చప్పనైయుండుననియే నాయాశయము.

తే. ఆసుధారా కవిత్వంబులందు శయ్య
లుపమ లుత్ప్రేక్షలును లేక యుండుఁగాన
నెంత యోజించినను పద్య మంతసార
వంతముగుఁగాన నిలుకడ వలయుఁగృతికి.

అప్పకవి.

ఈకాలపు భావకవిత్వము.

ఇదమిత్థమని నిర్ణయించుటకు వీలుకాని దీకాలపు భావకవిత్వము, "భిన్నరుచిర్హిలోకః" అన్నట్లు ఒకరికవిత్వ మొకరికి నచ్చదు. ఒకరు భావకవిత్వమని తలంచినది వేఱొకరు పాడుకవిత్వముగా దలంతురు కొందఱు నం

డూరి సుబ్బారావుగారి యెంకిపాటలలో భావమున్నదనిరి. మరికొందఱు రాయప్రోలు సుబ్బారావుగారి గీతములలో భావమున్నదనిరి. ఇంకొకరు విశ్వనాథ సత్యనారాయణగారి కిన్నెరసాని నడకలలో భావమున్నదనిరి. వేఱొకరు అర్థములేక భావము తెలియని కవిత్వమందే భావమున్నదనిరి. ఏది భావకవిత్వమైనను, యెవ్వరిది భావకవిత్వమైనను నీకాలమునందలి కవులలో "భావకవిత్వము, భావకవిత్వము" అని ఘోషలుమాత్రము బయలువెడలినవి. కనుక మన మనసునకు నచ్చి యెద్దానియందు భావనాశక్తియున్నదని మనకు స్పష్టమగునో యాకవిత్వమును భావకవిత్వమునుగాఁ దలఁపవలయును. అంతియగాని యిట్టిదియె భావకవిత్వమని యందఱకుఁ జెప్పుట వెఱ్ఱిపనియని నాయూహ. ఈభావకవిత్వమును రెండువిధములుగా మనము విభజించుకొనవలయును. శుద్ధగ్రాంధికభాషలో వ్రాయునది యొకటి, శుద్ధగ్రామ్యభాషలో వ్రాయునది యొకటి. మొదటిదానికి రాయప్రోలు సుబ్బారావుగారి గీతములుదాహరణములగును. రెండవదానికి "ఎంకిపాటలు" మొదలగునవి యుదాహరణములు కావచ్చును.

ఈరెండువిధములయిన భావకవిత్వముకన్న తిక్కనగారి భారతభాగమందె యెక్కువభావమున్నదని నాయాశయము. చదువగనే రసమును జిలుకరించుచు భావములను మనములకెక్కించి ప్రతిబింబములను గన్నులఁగట్టి ప్రపంచమును మరపించునది భావకవిత్వము. ఇద్దానికే తిక్కనభారతభాగము పెట్టిన పేరు. ఇట్లని ఇప్పటివారి కవిత్వమందు బొత్తిగ భావములులేవనిగాదు. కొందఱికవితలున్నవి. అవ్వారి కవిత్వములందలి భావరసములు దృఢమనస్కుల గట్టిమనములను సయితము మిగురుపెట్టింపఁగల సామర్థ్యము గలవియే. కాని వారిని గొనియాడుట కిదిసమయముగాదు. ఇయ్యది చోటునుగాదు.

తెనుఁగుకవితయందలివిశేషము.

ఆంధ్రకవితయందు మఱియొకవిశేషము చెప్పవలసియున్నది. సంస్కృతభాషను తదితరభాషలను గూడ దీనియం దనుకరింపవచ్చును. మధ్యమధ్య సంస్కృతము ననుకరించిన తెనుఁగుపద్యములను మనము తఱచుగాఁ జదివి వినుచునే యున్నారము. పెద్దనకవి యీ తెనుఁగుపద్యమున హిందూస్తానీభాషను గూడ నెంత సొగసుగాఁ జొన్పెనో చూడుఁడు.

మ. సమరక్షోణిని కృష్ణరాయల భుజాశాతాసిచేఁ బడ్డను
ద్ధమదోద్దండ బెడఁదకోట యవనవ్రాతమ్ము నస్త్రార్వ మా
ర్గమునం గాంచి "సెబాసహో హరిహరంగా ఖాబుకో డాకితే
తుము కీభాయిల భాయిదేములికి" యంచుర్మింటికిన్ బోవుచున్.

కవితాఫలము.

కవితాఫల మందఱినోటను నూడిపడునది గాదు. చేతిలో సద్వృత్తగీత లుండవలె ముఖమున బ్రహ్మ వ్రాయవలె. అట్లని కవిత్వముచేయుటకుఁ గడంగకుండుటయు మంచిది కాదు. "యత్నేకృతే యది నసిధ్యతికోఽత్రదోషః" పూర్వవాసనలేక యున్నను యత్నించినట్లయినఁ గవిత్వము సిద్ధించునని యే దండికవి చెప్పియున్నాఁడు "నవిద్యతె యద్యపి పూర్వవాసనా గుణానుబంధి ప్రతిభానమద్భుతం,శ్రుతేనయత్నేనచ వాగుపాసితాధ్రువంకరోత్యేవకమప్యనుగ్రహం"అని ప్రయత్నించి పెనగులాడి మెట్లోయతులకు జతపెట్టి చెప్పుకవిత్వమునకును, బ్రయత్నింపక స్వతస్సిద్ధముగాఁ బుట్టు కవిత్వమునకును భేద మున్నది. చెట్టునసే పండినఫం డెంతరుచిగా నుండునో ? వచ్చికాయకోసి మాగవేసినపండెంతరుచిగా నుండునో ? మనకెల్లఱకుఁ దెలిసిన విషయమే గదా ! "వనితయుఁ గవితయుఁ దానై చనుదెంచుట గలుగునేని సరసంబగు" అని అప్పకవి. "నైసర్గికీచ ప్రతిభా శ్రుతంచ బహునిర్మలం అమందశ్చాపి యోఽగోఽస్యాః కారణంకావ్య సమ్పదః" అనిదండి.

కవులను వారికవిత్వమును గొనియాడుటకు సంస్కృతమున "సుకవితా యద్యస్తి రాజ్యేనకిమ్" అను మొదలగు లోకోక్తులును, దెనుఁగున "కవిగా నని చో రవిగానఁడే కదా" యను మొదలగు లోకోక్తులును, ననేకములు గలవు. వేయేల! భగవానుఁడగు కృష్ణుఁడు సయిత మర్జునునకు గీతలను బోధించు సందర్భమున "కవయోఽప్యత్రమోహితాః" అనినాఁడు. అనఁగాఁ గవులుఁ గూడ నీవిషయమునఁ బొరపడిరని గదా యీభగవానుని గీతాభిప్రాయము. దీనిచేఁ గవుల గొప్పతనము ఘనతకెక్కదా ?

ఈవఱకే వ్యాసము చాల విరివియయినది. కాన నీశ్లోకముతో విరమించుచున్నాఁడను.

శ్లో. స్వస్థానవేమభాషాభిమతాస్సంతో రసప్రలబ్ధియః
లోకే బహుమన్యన్తే వైకృతకావ్యాని చాన్యదపహాయ.

విభీషణశరణాగతి.

శరి నారాయణాచార్యులుగారు.

(ఆంధ్రగీర్వాణ సాహిత్యపరిషత్తు)

(విభీషణుఁడు సుగ్రీవునకుఁ దనవృత్తాంతముఁ దెల్పుట.)

మ. వినుమోయీ ప్లవగావతంస! నను నావేదింపుమీ ప్రేమమీ
రనయజ్ఞుండగు రామచంద్రునకుఁ గ్రూరాచారుఁడా రావణుం
డను రక్షఃపతికేను దమ్ముఁడను మాహాత్ముండ నన్ను న్విభీ
షణుఁ డంచున్ సరి రక్కసుల్ పిలువ దోషాటుండనై యొప్పితిన్.

శా. ఆదుష్టుండగు రావణుండు జనకక్ష్మాధీశపుత్రిన్ సుమ
ర్యాదాతిక్రమమేవగింపకను ధర్మంబాపి గొంపోయి పెం
పేదన్ గ్రూరనిశాచరీపరివృతన్ భీతిల్ల గోప్యంబుగా
సౌదామిన్యుపమాంగి లంకనిడి యేచన్ సాగెఁ గీశాధిపా.

కం. అదిగాంచినది మొదలుగా। మది నోర్వఁగలేకయుండి మనలక నేనా
పదితలలరక్కసింగని। పదిలముగా మాటలాడఁ బనిఁ బూనియటన్.

మ. ధరలో సంభవమొందు జీవతతికిన్ ధ్యాతవ్యుడుం దండ్రియగా
మురజిద్దేవునికంటె వేయిమడుఁగుల్ పూజార్హయుం దల్లియగా
ధరణీపుత్రిని గొన్న పాపమతితో దైతేయుతోఁ బల్కితిన్
పరసందర్శనహేతుసద్ధితములౌ వాక్యంబులీరీతిగన్.

శా. ఆకర్ణింపు దశాస్య! మత్సహితవాక్యంబుల్ మహాశ్రద్ధతో
సాకేతాధిపుపత్ని సీతను మదిన్ సామాన్యబుద్ధిన్ మను
ష్యాకారంబుగఁ జూడఁబోకు రమయే సాక్షాత్తుగా రాముఁడున్
వైకుంఠుండటంచు నిశ్చయముగా స్వాంతంబునన్ నమ్ముమీ!

ఉ. రాముని ధర్మపత్నిని జలంబునఁ బాపిన మీను వైవడిన్
రాముని బాపి తెచ్చితివి రావణ! నీకిది న్యాయమే? పరం
ధాముని సామ్ముఁ గ్రమ్మఱఁ దదర్పణసేయుము పాపశాంతికై
రాముని రామచెంగటను బ్రార్థనఁ జేయుము ధర్మ్యదారతన్.

ఉ. కాలికి మ్రొక్కు మద్రిజనకప్రభునందనకున్ సుమాంగికిన్
బాలకురంగలోచనకు భాగవతోత్తమ హృత్సరోజ మ
త్తాలికి రామచంద్రపద తామరసాత్తమరందపాన మ
త్తాలికి నేలచూలికినటంచు వచించితి వానరోత్తమా!

ఉ పాదకుశేశయంబులకు భక్తిని వందనమాచరించి మ
ర్యాదను మాతరో! మదపరాధము లెల్ల క్షమించి కావుమీ
యాదటనంచు వేడుకొను మట్టిని నాహితవాక్యరాశిలో
నాదరభావ మొక్క యణువంతయుఁ జూపకపోయెఁ గీశపా!

గీ. ఆదరముఁ జూపకున్నను సకలజీవ। కులము శ్రీయఃపతికి శరీరభూతములు క
నుకద శాస్యుఁడు భగవంతుని కనుకూలమందవలెనని యుఁగడనిట్లంటి వినుము.

మ. దనుజేంద్రా! రఘురామసన్నిధికి నీకన్ వేగఁ గొంపోయి య
ర్పణభక్తిన్ శరణొందిచేసినయెడన్ రాముండు నీ నేరముల్
వెనుకంబెట్టి త్వదర్పితక్షితిసుతన్ స్వీకారముం జేసి నిన్
'దనుజా! రక్షణఁజేతు భీతిలకుమన్ దయ్యాంబహూ కావునన్.

ఉ రాముని భక్తకిల్బిషవిరాముని భూతలనాయకేశు తా
రాముని దుష్టదానవవిరాముని భాగవతోత్తమాళిహృ
ద్రాముని ముక్తిదాదిపురధాముని లోకతమోఘ్నతారకా
సోముని భానువంశనదసోముని భక్తిని వాశ్రయించుమీ.

కం. అని నేనిటు వల్కఁగ రా। వణుఁడవి యహితంబులనుచుఁ బదరి దురాత్మా
విను రాము నీ మనీషిక। ఘనముగ నామొగముఁ బోఁకడఁ గడగకు మెపుడున్.

శా. ఓకీ! రాత్రిచరాధమా! యిటుల నీవుద్యన్మతుల్ సీయుటల్
సారెన్ మానుము మాధవాబ్జభవహృజ్జారి జంభారులె
వ్వారు న్నాకెనగారు రాఘవుఁడనన్ వాఁ డెంత? ఘోరాజికై
వే రానిమ్ము మదీయబాహుబలమున్ వీరత్వముం జూపెదన్.

ఉ. కింబహునా? మదీయకరకీలితకర్కశఖడ్గతీవ్రభా
తంబున శత్రుసైన్యమును దాశరథిన్ బటుభీవణోద్ధయు
ద్ధంబున సంహరించెద వృథాకథనంబుల వేటికింక రో
లంబసమానకుంతల విలాసుకేఁ గ్రమ్మఱనీయనమ్ముమీ.

మ. అని యాఁకొందు కఠోరముల్వలుక నే నాలించి సామోక్తులం
దనుజుండింతయు ధర్మముంగనఁడు కానన్ రాముఁడాజింబునన్
దనుజవ్రాతముఁ గెల్చుటల్ నుడివి భీతస్వాంతుఁ గావింతు నీ
తనియుం దున్ మగుడన్ వచించితి మహాధైర్యాన నీరీతిగన్.

సీ. నరమాంసలౌల్యసంచరిత శృంగాటకన్ ఘనలలాటకఁ దాటకను వధించె
ఘోరమాయావేష ధారణదక్షునిన్ మారీచ దనుజుని మన్నిగొనియె
బాహులసద్బల సాహసికుండౌసుబాహుబలాళిని వధమొనర్చె
విపులబాహాకాండ విజితగదాదండుఁడగు విరాధునిరూప మడఁగఁజేసె

గీ. నట్టి యుద్ధపటిష్ఠులా జెట్టులెల్ల । నెందఱో తమబలముల నెల్లవీడి
రాము బాణాహతిని జచ్చి రంతకంబొ నధికమా? నీదుదోర్బల మసురనాథ.

సీ గర్వవిక్రమ కళా ఖర్వశౌర్యనిఖిలున్ ఖరరాక్షసాగ్రణిఁ గండడంచె
దూషితసత్వునిం దురితప్రసక్తునిం దూషణదైతేయుఁ ద్రుళ్లడంచెఁ
గఠినాట్టహాససంల్లుఠిత వేధోండకునిఁ ద్రిశిరునియసువులఁ దీసివైచెఁ
గందరసంకాశ కంధరుం డగునాకబంధబలాంధునిన్ బట్టిచంపె

గీ. నిన్ను జంకఁబెట్టి నీరథులం దెల్ల । ముంచి యసమునిమించు కాంచనాంగు
వాలినొక్కకోలఁ దూలనేసిచెలంగె । రాముమించు శౌర్యరాశికలఁడె ?

కం. ఈవిధముగ నేఁ జెప్పినఁ । దావికృతాకృతినిబూని దారుణతరకో
పావిలమానసుఁడై । పారావారధ్వనినిఁ బల్కె గ్రక్కున నిటులన్.

శా. ఛీ దుర్మార్గ! ఖలాగ్రణీ! తులువ! యుక్తిజ్ఞామరారాతివం
శోదన్వద్బడబాగ్ని! పుణ్యజనసంఘోత్క్రియాదక్ష! నీ
వాదోద్దేశదురూహముల్ దెలిసె సర్వంబున్ వెసన్ బొమ్మిఁకన్
గాదేని న్ననుదండ్యుఁ జేసి మఱి నీగర్వం బడంతుం జుమీ.

చం. అని యతఁడట్లు దాసువలె సత్యవమానితు నన్ను జేయఁగాఁ
గని సహాయింపలేక నిజకాంతను బుత్త్రులనెల్ల నా బురం
బునఁ ద్యజియించి రాముని నెడఁ బూర్ణదృఢాధ్యవసాయబుద్ధితోఁ
దనుశరణొందవచ్చితిని దాసునిఁ దెల్పుము కీశనాయకా!

చం. పురమును మిత్రులం ధనసమూహమును న్నిజదారసంతతిన్
వరరథపంక్తియుం దురగవర్గమునుం గరిసంతతిన్ లన

త్తరనిలయంబున్ విడిచి దాశరథిన్ శరణొందవచ్చితిం
గరమనుకంపతోడఁ బ్లవగాధిప! తెల్పుము నాదుదైన్యమున్.

(సుగ్రీవుఁడు విభీషణుని రాముని సన్నిధికిఁ దోడ్కొనిపోవుట)

ఉ. భీతిచెలంగ నిట్టుల విభీషణుఁ డాత్మచరిత్రఁ దెల్పఁ దా
నాతనిపల్కుల దలి యథార్థములన్ సువిమర్శఁ జేసి సం
ప్రీతిగ నీయకొందు వెస శ్రీరఘురామపదాబ్జరేణుసం
పూతునిగా నొనర్ప నల భూరమణేంద్రునిమ్రోలఁ జేర్చినన్.

(విభీషణుఁడు రాముని శరణుజొచ్చుట.)

మ. శరణార్తావన! రక్షకా! శరణు! శశ్వద్రక్షణాపక్షిణా!
శరణాదిత్య సమాన తేజ! శరణాశాధీశసంపూజితా!
శరణు జొచ్చితిఁ గావుమంచుఁ దనదౌ చారిత్రముం దెల్పుచుం
జరణద్వంద్వమునంట భక్తునిమనస్తాపంబుఁ జల్లార్చుచున్.

(రాముఁడు విభీషణున కభయ మొసఁగుట.)

ఉ. రాముఁడు రాక్షసేశ్వర! దురాత్ములు నిన్ గనఁజాలరంచుఁ దా
బ్రేముడిరావణానుజుని బే రురమందునఁ జేర్చి నీకికన్
బాములు కల్గబో వమలభావమునందుము వేయిఁ కేల? సు
త్రాముని రీతిభోగములఁ దద్దయు నందెదవంచుఁ బల్కుచున్.

(విభీషణ పట్టాభిషేకము.)

శా. శ్రీరాముం డభయం బొసంగి యనుజున్ క్షీరాబ్ధిపత్తోయమున్
దేరం బంపఁగ లక్ష్మణుండు వెసఁ దత్తీర్థంబుఁ దే నంత లం
కారాజ్యంబు విభీషణాఖ్యునకు సంకల్పించి మోదావని
ర్వ్యారాధ్యాతి శుభంబుగా నొనరిచెం బట్టాభిషేక క్రియన్.

అలంకారవిషయము.

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రులుగారు, కొవ్వూరు.

లక్ష్యప్రపంచము పలువిధముల వెలసి శాఖోపశాఖలతో విస్తరించుచుండుపట్టున దానియం దెక్కువయనుభవము గలపరిశీలకులచే లక్షణగ్రంథములు నిర్మింపఁబడుచుండును. లక్షణవిజ్ఞానము లక్ష్యప్రపంచానుభవము శీఘ్రముగను సులువుగను గలిగించుటకు సాధనమై యుండును. చిరకాలము లక్ష్యపరిశీలనము చేసి యలవరించుకొను జ్ఞానమును లక్షణసూత్రముం గ్రహించినంతనే విద్యార్థి పడయఁగలఁడు.

ఛందోలక్షణములు, కావ్యనాటకలక్షణములు, అలంకారలక్షణములు నాయికానాయకలక్షణములు, రసభావాదులలక్షణములు, వాస్తులక్షణములు భాషాలక్షణములు (వ్యాకరణములు) మున్నగునవి పెక్కు. వీనియం దెల్ల యివి యిట్లు చేయవలె నని కొన్నిఁటిని విధించుటయుఁ గొన్నిఁటిని నిషేధించుటయుఁ గలిగియుండు.

మాటలు లయతోఁ బల్కఁబడుటలోని యందమును గమనించిన విమర్శకులా యందము నవిచ్ఛిన్నముగా భావితోఁ బాదుకొల్ప నెంచి వృత్తములకు లక్షణములు గట్టిరి. వానిలో యతిప్రాసములు సంస్కృతములో లయకుమాత్ర ముపయోగించునవియై యుండిన వర్ణావృత్తిరామణీయకపక్షపాతవశీకృతమతులైనయాంధ్రకవులచే శబ్దాలంకారములలోనికిఁ దీసికొనఁబడి యక్షరనియమమునకుఁ దావులైనవి. కాని పద్యములుగనే వ్రాయవలె నని లాక్షణికులు పట్టుపట్టక గద్యకవనమునకుసైత మవకాశము ననుగ్రహించి యుండుటంబట్టి యీఛందోలక్షణములచే శృంఖలాబంధము కవులకుఁ దయారుచేయఁబడలేదు.

కావ్యములనుగూర్చి వేనవేలు లక్షణములు గలవు గాని యవి యన్నియుఁ గావ్యములయందమును గూర్చిన విభిన్నాభిప్రాయములను సూచించుచు సత్కవికి వెసలికనిచ్చి వానిప్రజ్ఞ. స్వైరవిహార మొనరించుటకుఁ గొంత యవకాశమును సృజించినవిగ నున్నవి గాని కవిమనోయాత్రకు దారిలోనిలుకుఁ గలిగించునవిగ లేవు. ఇష్టార్థాలంకృతపదావళి కావ్య మన్నను, రమణీయార్థకశబ్దము కావ్యమనినను, నిర్దోషసగుణశబ్దార్థములు కావ్యమనినను, రసాత్మకవా

క్యము కావ్య మనినను వారిరుచిభేదములను దెల్పెడినిగాని కవియాలోచనకుఁ గాని సరసదృష్టిప్రచారమునకుఁ గాని సంకోచము గల్గవలసినయావశ్యకత గన్పట్టదు గదా.

నాటకలక్షణమును దశరూపకమున ధనంజయుఁడు విపులముగ వ్రాసెను. ధనికుఁడు దానికి వంతఁబాడి గ్రంథమును బెంచెను. అందు నాంది, ఆముఖవిశేషములతోఁ గూడి భారతీవృత్తి కాశ్రయ మైనస్థాపన, విష్కంభాదులైన యర్థోపక్షేపకములు, అంకములలోని యసూచ్యకథావస్తువు, మున్నగువానినెల్ల నొక్కదానినైన వదలకుండ నవయవశః విభజనము చేసి లక్షణశ్లోకము తేర్పఁబడినవి. కవి నాటకము వ్రాయవలె ననుకొని కలమును గాకితమును దీసికొని నాంది వ్రాయఁబోవుచున్నాఁ డనుకొనుఁడు. అప్పు డతఁడు నవనవోన్మేషశాలిని యగుప్రతిభతో నే దేని క్రొత్తరకమును గల్పనలతోనో మఱిదేనితోనో సృష్టించి విద్యార్థిలోకము కృతజ్ఞతకుఁ బాత్రుఁ డగుటకును, బూర్వచమత్కారనిర్మాత యగుటకునుఁ బ్రాప్తి లేదు.

అష్టపదనాందియా? ద్వాదశపదనాందియా? శంఖచక్రములు అబ్జములు చంద్రుఁడుం బద్యములో వచ్చిరా? యని తాతలనాఁటినుండియు వచ్చుచున్న సొగసులు సమకూర్పఁ బాటుపడవలెను. అట్లు నిర్మితమైననాంది ప్రాఁతరకములోఁ జేరక యపూర్వరచన యెట్లు కాఁగలదు. వాఙ్మయమునకుఁ గ్రొత్తవింత విలాసపుసొమ్ములును యెట్లు తయారు గాఁగలవు. నూతనప్రియు లగులోకులహృదయముల నాకర్షించి యప్పటప్పటి కావశ్యకము లగుచుండు నూతనోద్బోధములను జేయుట యనువిధియం దెట్లునాటకములు కృతకృత్యములు కాఁగలవు. నాంది యైనపిమ్మట స్థాపకుఁడు ప్రవేశించి రంగప్రసాదనమునో రంగప్రసాధనమునో చేయవలె నని ధనంజయుఁడు విధించుచున్నాఁడు. శ్రుతి బాగుగ నున్నది. సంగీతము బాగుగ నున్నది. మద్దెల బాగుగ నున్నది. యని చెప్పుటయే యిది యనికొంద ఉదాహరించుచున్నారు. ఏపద్యపుగణముల లోనో వారుచెప్పినవి వెనుకటివానికన్న కొంచెము విలక్షణముగనో అట్లో వ్రాయుటయే కదా కవి పని. ఇఁక నీతనిప్రతిభకుఁ బ్రయోజన మేమి. అడ్డులు లేని నిరామయాకాశమునఁ గొంతసేపు దూరముగ దృష్టి నిగుడించి సృష్టిలో వస్తుప్రకృతులయందు నిగూఢములై యుండురహస్యముల నుద్ధరించి తనసోదరు లగులోకులకుఁ బంచిపెట్టెడిభాగ్య మెప్పుడు సమకూడును? భారతీవృత్తి నాశ్రయించుట యని స్థాపకుని పని యొకటి.

అనఁగా — సభ్యుల నిచ్చకఁపుమాటలతో సన్ముఖులను జేయుట, వీథ్యంగములను బ్రహసనాంగములను బ్రదర్శించుట, కథోద్ఘాతము ప్రవర్తకము ప్రయోగాతిశయము ననెడి యాముఖాంగములలో నొకదానిచేఁ బ్రదర్శింపఁబోవెడి కథను సూచించి విరమించుట. ఈస్థాపనలోని యాముఖాంగము లనవి ధ్వనిప్రధానములుగను శ్లేషప్రధానములుగను నుండి యొక్కొకరీతి చమత్కారము నొనఁగునవిగనే యుండెడివి. కాని యట్టి పద్ధతులను జూపి కవి యిట్టి చమత్కారములను గ్రంథము కోలుపోకుండునట్లు జాగరూకుండు కావలెనని సలహానిచ్చుటలో లాక్షణికులు విరమించి యుండిరేని సత్తవి తనరాజస్వసిద్ధమగుసంస్కారము ననుసరించి యేదో క్రొత్తపోకడకుఁ బ్రాకులాడుట తటస్థించుచుండెడిది. అప్పుడు క్రొత్తక్రొత్తఫలములను కవితావృక్షశాఖలపై మనము గాంచఁగల్గెడివారము. అప్పుడే పాడినదే పాటగాఁ గవితాప్రణాళిక విసువు గల్గింపకుండెడిది.

కథకు మొదట బీజమును, చివర ఫలమును, ఎల్లలుగాఁ దీసికొని యీలోపలికథ నైదు భాగములు చేసికొనవలె ననినారు. ఈఅయిదుభాగములకును ఐదుసంధు లనిపేరులు పెట్టినారు. మొదటిది ముఖము. రెండవది ప్రతిముఖము. మూఁడవది గర్భము. నాల్గవది విమర్శము. ఐదవది నిర్వహణము. వీనిలోఁ బర్యవసానమైనఫలమునకుఁ గారణము లయినయైదంశములను అర్థప్రకృతులని చెప్పి కథారంభమునుండియు ఫలసిద్ధి యెట్టియెట్టిపరిస్థితులతో సూచితమగుచున్నదో ఆపరిస్థితులను, అర్థావస్థలను గాఁ జెప్పిరి. ఒక్కొక్కయర్థప్రకృతి యొక్కొక్కయర్థావస్థతోఁ గలసిన నొక్కొక్క సంధియగు. అవాంతరప్రయోజనములను జూపించుచు నైదుసంధులను బూర్తి చేయుటచే నుపక్రమోపసంహారములు సూత్రింపబడిన ట్లుండి శ్రోతలకు విశ్రాంతి గల్గుచు, ఆకాంక్షాపూర్తి యగుచుఁ బైకథపైఁ గుతూహలము గలుగుచుండునని లాక్షణికులబిగింపు. ఈరచనానైపుణి యిట్టినిబంధనములవలనఁ గవి కేర్పడునది గాదు. బహువిధలక్ష్యగ్రంథరామణీయకపరిశీలనమున కలవాటుపడినవానికి జన్మాంతరసంస్కారము గలిగి కావ్యలక్షణజ్ఞతను బొందినసుకవి కుపక్రమోపసంహారముల నేకరేఖమీఁద నడపింపఁగల శక్తి యలవడును.

ఇంకను విచిత్రము కలదు. నాటకకథ నైదు భాగములుగ విభజింపఁబడినదాని నేఁబది చిఱుతుక్కలుగా నఱకివైచినారు. అవి సంధ్యంగములు.

ఈపేటికలను సరిగ నంటించుకొనుచు సంధియను గంతను బూర్తిజేయుచుండు కవి నాటకమునఁ గావలసినయంశములను గూర్చుటయు గోప్యము లగువానిని బ్రచ్ఛన్నములు సేయుటయుఁ బ్రకటన సేయఁదగువానిం బ్రకాశింపఁజేయుటయు రక్తియుఁ జమత్కారమును గథ పెరుఁగుటయు స్వాయముగ నెలకొనఁ గలవని చెప్పి మనకు మార్గదర్శులై లక్షణగ్రంథకర్తలు కృతజ్ఞతాపాత్రు లగుచున్నారు. కాని యిది మఱింత యస్వాభావికముగా నున్నది. ఒకసంధిలో వీని వరుసను మన మనుసంధానము చేసితిమేని యిది తెల్ల మగు.

ముఖసంధిలో—బీజన్యాసము, బీజబాహుళ్యము, బీజనిష్పత్తి, గుణాఖ్యానము, ప్రయోజననిర్ధారణము, సుఖప్రాప్తి, బీజముమరలవచ్చుట, సుఖదుఃఖములు గల్గునని, అద్భుతావేశము, గూఢమగువిషయమును బ్రకటించుట, ప్రకృతము మొదలిడుట యనునివి కవి కూర్పవలసిన సంధ్యంగములు. ఏద్రావిడ ప్రాణాయామములచేతనో వీని కాయాయిపుస్తకములలో ధనికుఁ డుదాహరణములు చూపియుండెను ఈపేర్ల కర్థములు గూడ బలాత్కారముగ లక్ష్యముల నన్వయింపఁజేసికొనవలసినవే. ఏ కాళిదాసాదులైన నీజాబితాను ముందుంచుకొని నాటకాదులు వ్రాసినవా రున్నారేమో యని చూతమన్న శాకుంతలాదులలో నెచ్చటను వరుసగా నీచిఱుతపేటికల కట్లు కన్పట్టవు. ధనంజయుఁడుగారును గొన్ని రత్నావళిలో గొన్ని వేణీసంహారములో గొన్ని మఱొకచోటను అక్కడక్కడ నుదాహరించెను గాని యొక్కచోటఁ బ్రణాళికగాఁ జూపలేదు.

ఈసంధ్యంగములదాఁకఁ బోనేల? సంధులే సుప్రసిద్ధనాటకము లైన యుత్తరరామచరితాదులనరిగాఁ గన్పట్టవు. రామాయణకథలో సుగ్రీవకథయు విభీషణకథయు బతాకాప్రకరులక్రిందఁ గన్పట్టుచున్నట్లు ఏశాకుంతలములోఁ గన్పట్టుచున్నది? ముద్రారాక్షసమున రాక్షసవిరాధగుప్తసంభాషణము పతాక యని వ్యాఖ్యాతలు విఱిచినను ఏమిసరసముగా నున్నది? వేణీసంహారములోఁ గర్ణాశ్వత్థామలకలహముకన్న వృషసేనయుద్ధముకన్నను బతాక యనఁదగిన దేదికలదు ?

ఉత్తరరామచరితములో బీజకార్యములనుగా వేనిని నిర్ధారణ సేయ వలనువడెడిని? సీతాప్రాప్తి ప్రథమారంభమునుండియు నాయకునకు సిద్ధమై యుండు నది కార్య మగునా! దాని కొకబీజమును వెదకికొనవలెనా? రత్నా

వళిలోఁ సాగరికా రాగమును బీజమనియు యౌగంధరాయత్నమునుఁ బీజమనియు ధనికుఁడనును. బిందువు ప్రతిసంధిని బ్రతియంకమున నన్వయించును. ఇవియన్వయింపని తావుల రక్తికిని జమత్కృతికిని సహృదయహృదయాకర్షణమునకును గొఱంతయేమి వాటిల్లియున్నది. ఉత్తరరామచరితములో స్థాపనయందలి స్థాపకుఁడే యయోధ్యలోనివాఁడైపోయి శ్రీరాములవారినగరున వైతాళికకృత్యములోనికిఁ దిగినాఁడు. వేణీసంహారములో స్థాపకుఁడున్నట్టేయుండి శ్రీకృష్ణులవారి హస్తినాపురాగమనోత్సవములో మేళగాండ్రలోఁ జేరుటకు విదురాజ్ఞను దనవారితోఁ జెప్పుచుఁ గథలో వాఁడగుచున్నాఁడు. ఇవి యన్నియు లాక్షణికులు గిరిగీచి నట్లు నడచు కవులచెయ్వులా? ఈనిబంధనములు మార్గదర్శనము కొఱకేర్పడిన వని గురుశిష్యసంప్రదాయములలో నుపదేశప్రణాళిక యవిచ్ఛిన్నముగా వచ్చియుండిన నవనవోన్మేషశాలికవిప్రతిభావిలాసములచే నింక నెన్నిప్రయోగాతిశయము లెన్నిచిత్రగతులతో నాటకసృష్టిలో నేర్పడియుండునో ఎన్నిరకముల కథోద్ఘాతము లుద్భవిల్లియుండునో మఱియు నెన్నిక్రొత్తరచనలు వీనితాతలవంటివి కవికోకిలరుతములై యుండెడివో.

అలంకారలక్షణములు:—ఏయలంకారముల లక్షణము లెక్కడ నన్వయించునో ఆయలంకారము లచ్చటఁ గలవని చెప్పుకొనుచుఁ దృప్తిపడుట మనవిద్యార్థుల కలవాటు. లక్షణములు సమన్వయించినంతమాత్రమున నలంకారము లెల్ల సమానములు కావు. అయ్యైకవుల కల్పనలలోని తారతమ్యములంబట్టి యందము లెచ్చుతగ్గులఁ గాంచుచుండును. అట్టియందములు మనస్సులకెక్కినప్పుడే చదువరిచదువు సార్థక మగు. ఆచమత్కారము ననుసంధానము చేయఁగలుగువాఁడే మరలఁ దనరచనలో నయ్యందము సప్రయత్నముగఁ బడినదానిని గాంచఁగలఁడు. చమత్కారజనకత్వ మలంకారసామాన్యలక్షణమనునిరూపణమునకు ఫల మప్పుడే కలుగును. ఉపమాదులు కాళిదాసాదుల సూక్తులలో నుండును. సాధారణకవులమాటలలోఁ గూడ నుండును. లక్షణములు సమన్వయించును. అంతమాత్రమున నివియు సమము లగునా?

కొన్నియలంకారములు లోకోక్తిరూపములై యత్యంతహృద్యము లగు. వానివలె నప్రసిద్ధము లైనవియు గ్రంథమాత్రదృష్టములు నైనవియు మంజులములు కావు.

హరిఁ జూడం బడసి లోచనము లమృతం బానినమాడ్కి……నెట్టన నిట్టియల్లమదిసల్పితి రక్తానతాల్మిఁ జిహ్వ డింగట్టినట్లు	ఉత్ప్రేక్ష
కొంతి యింతకుఁ బసుగయి పాలలోఁబడిన బల్లివిధంబున నుండకుండునే?	ఉపమ
ఈయున్న రాజులందఱు । వాయుసుతున కొక్కరొత్తు వాఁడలిగిన శూలాయుధుఁను వడఁకు	అతిశయోక్తి
పాండు కుమారులు నీతోఁడిపొత్తు మనిరొదమనఁగా శ్రీరామోకాలొడ్డిన వారివిధము కాదె?	ఉపమ
ఇల్లలికినఁ బండు గగునె దొంగ లానల్ పొడిచినఁ గోకల్ విడుతురె?	అప్రస్తుత ప్రశంస

వీఁటియందము వేఱు. "సింగం బాకటితో గుహాంతరముగం జేడ్పాటు మైచుండి మాతంగస్ఫూర్జితయూధదర్శనమహోత్సాహంబుతో వచ్చునోజం గాంతారనివాసఖిన్నమతి నస్మత్సేనపై వీఁడె వచ్చెం గుంతీసుతమధ్యముండు" హంసీవ కృష్ణే తేకీర్తిః స్వర్గంగా మవగాహతే.

అను నుపమలవంటి యలంకారములయందములు వేఱు. కావున నలంకారవిశేషలక్షణములను సమన్వయింపఁజేయుటచేతనే విద్యార్థులపరిశ్రమము సఫలాప్తిఁ జెందక చమత్కారజనకత్వ మనుసామాన్యరూప మెచ్చట నేరీతిగ భాసించుచున్నదో పరిశీలించి గ్రహింపనంతకుం బ్రసరించినఁగాని కవితా తారతమ్యనిర్ధారణమున స్నాతకావస్థలోఁ బాల్గొనలేకపోవుదురేమో యని భీతి. దీనికి లక్షణప్రపంచ మనపేక్షితనిగానఁ జే సంకోచమందవలసి యుండునేమో?

రసభావాదులలక్షణములు :— విభావానుభావసంచారిసంయోగము వర్ణించినంతనే క్రౌంచపక్షిచావుచూచి కలంగిపోయిన వాల్మీకివలె నార్ద్రహృదయుఁడు గానివానిపలుకుల రసము పొసగనప్పుడు రసభావలక్షణములు రోదనము లన్నదప్పేమి? రసనిరూపణము పట్టున శృంగారమునకుం బోలె రసాంతరమునకుఁ బట్టాభిషేకముఁ జేసినట్లు గన్పట్టదు. మానస మనుపదార్థమురొక్క మార్పులు మున్నగువానిని బాగుగఁ బరిశీలించి మానసవికారములనుఁ బట్టి కల్గెడి కాయికవాచికవికృతులను వివరించునది యీరసవిమర్శము.

కాని శృంగారములోని విశేషములను జెప్పినట్లు వీరాదులలోని భేదములను మనలక్షణకర్తలు నిరూపింపరైరి. సంచారిభావముల ననుభావములను జెప్పియుఁ బునరుక్తిం బోలునట్లు హావభావాదులు మున్నగువాని నెన్నిప్రణాళికలలోడనో వివరింతురు. ముఖ్యముగ నిది గమనింపుఁడు. ధీర మున్నగునాయికలు ఇతరనాయికలఁ బ్రేమించి సాపరాధు లగునాయకులమీఁద నెట్లు కోపపడుదురో రతికేళుల నెట్లుందురో అనువిషయముల నాలంకారికులు నాయికానిరూపణమునఁ జెప్పుదురు.

ఖండితుల ననునయించుపట్ల నాయికానాయకుల చెయ్వులను బ్రపంచింతురు. వీనికన్న నాయికలకు లోఁతిసేఁత లేమియు నుండవా? అట్టిచేష్టలెల్ల నాయికాస్వభావపరిశీలనముపట్టున నుపయోగింపవా? శృంగారావస్థలలో మాత్రము నాయికానాయకులను తెగవర్ణించియుంట కేవలభోగపరాయణు లగురాజుల యాస్థానములకు దాసులై యుండుట యనెడి కవులదుర్దశను వారివిమర్శస్వాతంత్ర్యము నపహరించిన దానిని సూత్రకారులకాలములో వలె స్వతంత్రపరిశీలనగ్రంథముల నిర్మాణమును భరతఖండములోఁ గల్గకుండఁ జేసినదానిని సూచింపదా?

కం. వేఁడికొని కృపణులై కను, పోఁడిమి యదియేల? రాజపుత్త్రులు దమకై
వాఁడిమిఁ దప్పిన నిప్పులు, వేఁడిమి సెడినట్లు జనులు విని యులుకుదురే.
గీ. కొడుకుఁగాంచు రాచకూఁతు రెద్దానికి, నట్టిపనికి నుచితమైన సమయ
మొదవెఁ దడయు టింక నొప్పదు జనములు, నట్లుగాని పురుషు లనరుమిమ్ము.
కం. భుజబలమున జీవించుట, నిజధర్మము మెత్తఁబడుట నింద్యము మాద్రీ
ప్రజలకుఁ జెప్పుము ద్రుపదా, త్మజఁ గార్యంబనుగుమనుము తగనందఱతోఁ.

అని కొడుకులకుఁ జెప్పించుచోఁ గొంతి యేనాయికగా నుండెనో వివరింపవలదా? ఆక్రందిచోట్ల ద్రౌపది మాట లేభావముల నెట్లు సూచించెనో నిర్ధారణసేయవలదా.

“అంతనయూఁళు లేవురకు నైదు సుయోధనుఁ డిచ్చునొక్కొ యీ
కంతకృపావిహీనమతి నాతఁడు నొంచునె? యన్నదమ్ములన్,”

చ. తనమునుపడ్డబన్నములు దమ్మునిపైఁ గలకూర్మిపేర్మి నీ
జనపతి సైఁపకున్న యదిసక్కున రాజ్యము పాలు లేకతీ

అన కొడుఁబాటు గల్గిన నెఱుంగమి వెట్టర చాలరైరి వీ
రనరొకొ నానలేమి యని యాడరె లోకమువారు కేశవా!
"అచ్ఛోటన సంగరంబు లగుచోప్పును పుట్టినవైనఁ బాండవుల్
పోటున కిచ్చగింతురొకొ పోదురొ కానలనుండ వచ్చునా."

చ. అరయమిఁ జేసి కోడలన కప్పుడు దాసిగఁ జేసె నప్పుడా
పురుషునిపాలికిం బతులు పోవఁగ వీరలతోన యేను జె
చ్చెరఁజని కోటకంబు దగఁ జేయుదునో యటుగాక పాడిమై
వరవుడ మోసి చేయుదునొ వారికి మాధవ! నిర్ణయింపుమా!

సత్యభామ నరకాసురయుద్ధములో నెట్లు మాటాడును. అయ్యవస్థ యెట్టి దని నాయికాలక్షణగ్రంథకర్తలు గ్రంథములు వ్రాయవలదా?

తెలుఁగులో సంస్కృతముం జూచి కావ్యరసభావనాయికానాయకాదుల లక్షణములు వ్రాయనమకట్టినవారిని విన్నకోట పెద్దనను మూర్తికవిని మనమెఱుంగుదుము. వీరు మఱిం తయాస్థానదాసులు, రసముయొక్క సిద్ధించుటను గూర్చి సంస్కృతమున వేనవేలు విమర్శములు గన్పట్టుచుండఁ గావ్యాలంకారచూడామణిలోఁ గాని కావ్యాలంకారసంగ్రహమునఁ గాని తాదృశవిమర్శములు మచ్చునకైనఁ గన్పట్టవు. వ్యంజనావృత్తి యావశ్యకమా? కాదా? యనుగాఢవిచారణ ధ్వని, ఆలోకము లోచనము కావ్యప్రకాశిక రసగంగాధరము సాహిత్యదర్పణము మున్నగు పొత్తములలో సంపూర్ణముగఁ గన్పట్టుచుండ వాని విచారణ లేశమైన సరసభూపాలీయ కావ్యాలంకారచూడామణులలోఁ గన్పట్టకుండుట మిక్కిలి శోచనీయము.

దశరూపక మీమధ్యకాలమున నాంధ్రీకృత మయ్యును ఏతాదృశదశకే పాత్రమైనది.

చతుర్థప్రకాశములో 'విరుద్ధైరవిరుద్ధైర్వా' అను శ్లోకమును స్థాయిభావలక్షణముగా ధనంజయుఁడు వ్రాసెను. ధనికుండు దనయవలోకమున విపులముగ విమర్శించి విరుద్ధభావసమావేశమునం దెట్లు బాధ్యబాధకభావనిర్వాహమునఁ గవి సమర్థింపవలెనో అవిరుద్ధములగు భావములు గలసినపు డంగాంగిభావముతో నెట్లు సంతరించుకోవలెనో సమానాలంబనవిభావవిరోధము ఆనంతర్యవిరోధము మున్నగునవి యేసందర్భమున నెట్లు పొసఁగింపవలెనో తె

లిపినారు. ఈప్రశంసయే తెల్గుదశరూపకమునఁ గన్పట్టదు. మఱియు "వాచ్యాప్రకరణాదిభ్యోబుద్ధిస్థావా యథాక్రియా వాక్యార్థః కారకై ర్యుక్తా స్థాయిభావ స్తథేతరైః" అనురసవిచారణపట్టున కావ్యనాటకాదులలో రససిద్ధి వ్యంజనాధీనమా తాత్పర్యాధీనమా? ఏలకాదు? అనువిషయములు పూర్వపక్షసిద్ధాంతములతోఁ జక్కఁగా విమర్శింపఁబడినవి. చివరభావ్యభావకభావసంబంధము కావ్యరసముల కని మీమాంసతోడి నిర్ధారణతో విచారణ పూర్తి కావింపఁబడినది. ఇది యించుకయుఁ దెల్గుదశరూపకమునఁ గన్పట్టదు.

ఇట్లు విచారణావిహీనములై బంధక, లక్షణవిధానములచేత మాత్రమే పూర్తియగుచున్న లక్షణగ్రంథములు తెలుఁగున నేర్పడుట మఱింత హానికరము. మూర్తికవి గాని చిన్నకోట పెద్దనగాని కృతినాయకుల వర్ణనలయందుఁ దత్పరులైనట్లు కావ్యాలంకారలక్షణ నిర్మాణమున దత్తదృష్టులు కారు. కృతిభర్తలను వర్ణించుట యనుపనిపెట్టుకొని యప్రధానముగా నలంకారాదుల లక్షణములను బ్రతాపరుద్రీయమును జూచి చెప్పుటకుఁ బ్రారంభించినవారీకవులు. వీరియసమ్మతలక్షణముల సమన్వయించుకొనుటయందలి క్లేశ ముపాధ్యాయలోకమున కవిదితముకాదు. ఇట్టిలోపములు తెల్గువాఙ్మయమునఁ గవులకుఁ గట్టునాప్తుగ నుండక మార్గదర్శిత్వమున వికలములు గాని లక్షణగ్రంథము లేర్పడుటచే దీఱఁగలవు.

ప్రాథమికకల్పికులగు వారలకు (అభ్యాసావస్థలోనివారికి) లక్షణగ్రంథములు చేయరాదు. అట్టివారి కాగ్రంథముల యాశ్రయము గోల్పోఁదగినది కాదు. అభ్యాసావస్థను దాటినశబ్దబ్రహ్మవేత్తలు మహాకవు లనంబడుదురు. శబ్దబ్రహ్మవేతృత యనఁగా, ఏశబ్దము లేసందర్భమున నేయర్థములో నుపయోగింపఁబడి యెట్లు రసభావవ్యక్తిస్థానములు కాఁగలవో యెఱింగినవారు "యం బ్రహ్మాణ మియం దేవీ వాగ్వశ్యేవా న్వవర్తత" అని భవభూతియు "హతా దాకృష్టానాంకతిపయపదానాం రచయితా జనః స్పర్ధాళుశ్చే దహహ కవినా వశ్యవచసా." అని బాణుఁడును "యేన మాద్యంతి ధీమంతో మధునేవ మధువ్రతాః" అని దండియు, "శబ్దబ్రహ్మవిదః కవేః పరిణతాం" అని మురారియు "యత్సారస్వతవైభవం గురుకృపాపీయూషపాకోద్భవం తల్లభ్యం కవినైవ" అని మఱియొకరును బరిశీలించి చూచి చెప్పియుండిన యొకమహాకవిపీఠము కలదు.

దానినధిష్ఠించినవారే మహాకవులు. వేరే కవీశ్వరులు- ఈశ్వరపదముంజూడుఁడు. కవులనేస్థానముననిల్పెడినో వీరివాక్కులే యౌచిత్యాదిసంపన్నములై లోకము నాకర్షింపఁగలవిగ నుండును. ఇట్టివారికి లక్షణము లాశ్రయణీయములు గావు. దేశకాలములనుబట్టి పరిష్కరణీయము లైనఁ గావచ్చును. ఇట్టిమహాకవు లెప్పుడును బుట్టుచుందురు. ప్రాచీనులలోనే మహాకవులుండి యిప్పటివారిలో లేరనుకొనవలసిన పనిలేదు. "పురాణ మిత్యేవ నసాధు సర్వంనచాపి కావ్యం నవమి త్యవద్యం" అని కాళిదాసు డనెను. కొందఱి మ్మహాకవులకుఁ గూడ లక్షణబంధము లడ్డుకొనుచుండవలె నందురు. అట్టి సిద్ధాంతసంప్రదాయమును నవీనలోకము నిరసించుట దోసఁగు కాదు. సర్వసామాన్యముగా లక్షణనిరసనము కార్య మనుట హానికరము. లక్ష్యవిషయబాహుళ్యకూపమునఁ బ్రవేశము లక్షణములయూఁత లేక యొదవదని మనవిచేసియుంటిని. ఒక మహాకవి యిట్లు చెప్పుచున్నాఁడు. "ప్రవేశఫలమ్ములు చిన్నిచిన్ని వ్యాకరణపుఁ బొత్తముల్ గొణిగి కయ్యము పెంచకుఁడయ్య వాగ్విదుల్."

కాలిలో విఱిగినముల్లుఁ దీసివేయుటకు మఱొకముల్లును కైకొనవలెను. ముల్లు పైకివచ్చిన పిమ్మట రెండుముండ్లను దూరముగఁ బాఱవేయవలెను. వేదాంతమునఁ జెప్పుచుండెడి యియ్యుదాహరణము ప్రకృతమునఁ గూడఁ బనికి వచ్చునట్లున్నది. లక్ష్యప్రపంచపరిచయము దార్ఢ్యము నందునంతకును లక్షణముల నుపాసించవలెను. లక్ష్యప్రవాహమున గాలూని నిల్వఁ గాంచిన పిదప లక్షణప్రామాణ్యదృష్టి యనుబంధమును వదల్చుకొని స్వతంత్రుఁడై వాఙ్మయ స్రష్టయై కవిబ్రహ్మ యనిపించుకొనవలెను. వాఙ్మయమును బట్టి జీవలోకయాత్ర మాఱుచుండును. కాన వాఙ్మయస్రష్ట లోకస్రష్ట యగుచున్నాఁడు. కనుక కవి బ్రహ్మ యనఁబడెడి. అట్టిబ్రహ్మత్వము దేశకాల పరిజ్ఞానపురస్సరముగానే కాలమున కెట్టివాఙ్మయ మెట్టిరీతులతో నవసరమో కనిపెట్టి గ్రంథనిర్మాణకార్యభారమునఁ బాల్గొనినఁగాని సార్థకముకాదు కదా చూడుఁడు. మమ్మట భట్టుగారు వ్రాయుచున్నారు. "నియతికృత నియమరహితాం హ్లాదైకమయీ మనన్యపరతంత్రాం..........................నిర్మితి మాదధతీ భారతీకవేర్జయతి.

సారాంశము:—ప్రాచీనలక్ష్యములలోని యందములను సంగ్రహముగను సులువుగను దెల్పుట కేర్పడినవి కాన లక్షణగ్రంథములు భావిలక్ష్యప్ర

పంచ నిర్మాతలగు కవుల స్వాతంత్ర్యము నపహరించునది గాక మార్గదర్శకమై యుండవలయును. ఔచిత్యవిదులగు బహుసద్గ్రంథకర్తలయు మహాకవులయు గొప్పపండితులయుఁ బోకడలు లక్షణ పరిష్కరణక్షమము లొకప్పుడు కావచ్చును. తెలుఁగున లక్షణగ్రంథములు తక్కువ. సంస్కృతప్రతాపరుద్రీయ సాహిత్యలక్షణగ్రంథములు, కావ్యాలంకారసంగ్రహము, కావ్యాలంకార చూడామణి, వేదము వేంకటరాయశాస్త్రిగారి కావ్యాలంకారమును గలవు. కాని సంపూర్ణములు కావు. కాన సంస్కృతమునుండి యాంధ్రులు లక్షణగ్రంథములను దీసికొనవలసినవారై యున్నారు. ఇట్టియెడ సంస్కృత లక్షణములను దూచాపోకుండ నాంధ్రీకరించుకోవలసినదా? సంస్కృత లక్షణగ్రంథముల నవలంబనములుగఁ జేసికొని క్రొత్తపద్ధతులతోఁ దెల్గున లక్షణములు నిర్మించుకోవలెనా? అని పరిశీలనము చేయవలయును. కావున దశరూపకము మున్నగు నాటకలక్షణములలోనను గావ్యాలంకారాదుల లక్షణములం దెల్పెడి లాఁతిగ్రంథములయందును గొన్నిచేకొనవలసినవియుఁ గొన్ని వీడఁదగినవియుఁ గన్పట్టెడిని. వానిని బరిశీలించి విచారణలమీఁద నేదోపద్ధతిని నిర్ధారణ చేసికొని యాంధ్రవాఙ్మయమున సముచిత గ్రంథనిర్మాణమునకై కవులు గడంగవలయు ననుకొనుచున్నాను. నానేర్చుకొలఁది లక్షణగ్రంథములలో స్వల్పముగఁ జేసినపరిశీలనమున హేయోపాదేయ విషయ విభాగము నాకుఁ దోఁచినట్లు మనవి చేసికొనుచున్నాఁడను. దీనిపర్యవసానమేమనఁగా- ఆంధ్రవిశ్వవిద్యాలయ సంస్థల ననుసరించి దేశభాషలలోఁ బరీక్షలును శాస్త్రగ్రంథములును నిర్ధారణ చేయవలసివచ్చినపుడు సాహిత్యలక్షణ స్థానమున నెల్లప్పుడును ముద్రణాదిలోపములవలనఁ దప్పులతడకలుగా నుండి లక్షణవిశదీకరణమునకై వ్రాయఁబడియుండని యే కావ్యాలంకార చూడామణినో యేనరసభూపాలీయమునో తేపతేపకును బెట్టి విద్యార్థులతోపాటుపాధ్యాయులనుగూడ విసికించెడి దుర్దశ మనకుఁ దొలగున ట్లాంధ్రకవులు లక్షణ నిర్మాణము చేయవలయును. అట్లు చేయునప్పుడు సంస్కృతములోనివానినెల్ల దెచ్చిపెట్టక ద్వీపాంతర సాసర్గాదులచే బహువిధవిజ్ఞానముల కాటపట్టైన మేధావుల కనుమతములగు సంస్కారములఁబడసి పురోభివృద్ధి కడ్డునదిగాక యుండు లక్షణసంస్కారములచే నాంధ్ర భాషాయోషకు సొగసుసేయుదురు గాక యాంధ్రలోకాభిమానులు అని.

గ్రంథస్వీకారము.

1. స్వప్నసందర్శనము—కర్త- కవిభూషణ కవిరాజ శ్రీరాజా వత్సవాయ వేంకటనీలాద్రి రాజుగారు, తుని.

వెల రు 0-2-0 చిన్నిపొత్తము. చక్కనిబోధ. మచ్చునకు రెండుపద్యములు.

చ. నిగమపథంబు సద్గతికి నిచ్చెన దానికి మెట్లు నాలుగై
తగుఁ; దగ మూఁడిట న్నడచి తత్త్వమసీత్యుపదేశవాక్యమై
మిగిలి తనర్చుచున్న తుది మెట్టువయిం బదమూఁది యెన్నఁడున్
మగుడనిచోటు గానఁదగు మానవులై జనియించువారికిన్.

ఉ. వేయును మాటలేల? కలవిత్తము చిత్తము నప్పగించి నా
రాయణపాదపద్మ శరణాగతి సేయుఁ డటన్న సంతకృ
ష్ణాయుని పాలు తెంచి గగనంబున కేగె విహంగరాజము
త్యాయతసవ్యకక్షమున నల్లన వంగి పునఃపుటంబునన్.

---

2. త్రిపురసుందరీస్తవము—కర్త- సత్యవోలు సుబ్బారావుగారు, ప్రకాశకులు- కేసాప్రగడ సూర్యనారాయణగారు.

సుమారు 30 పద్యములుగల చిన్నిపొత్తము. మచ్చునకు రెండుపద్యములు.

చ. ఇల నినుఁగొల్చువారలకు నెప్పటికైనను నీదు సత్కృపం
గలుగక పోవునా సుగతి క్రన్నన నింతకు నీప్సితార్థముల్
నిలుచును మంచిచెడ్డలను నిల్పున ధాత్రి ధనంబు మేను ల
జ్జలఁగను మమ్ము రోత్రిపురసుందరి శాంకరి యోమహేశ్వరీ.

ఉ. స్నానము సంధ్యయుం దపము సత్యము నిత్యము తీర్థయాత్రలుం
బూని యొనర్చుపుణ్యులకు మోక్షము నిత్తువుగాని యేలనీ
ధ్యాన మొకప్పుడున్ సలుపనట్టి జడాత్ముల కెందు కిత్తు వీ
క్షోణిని మోక్షమో త్రిపురసుందరి శాంకరి యోమహేశ్వరీ.

---

3. శ్రీవేంకటాద్రీశ్వరశతకము—కర్త- సత్యవోలు సుబ్బరాయకవిగారు, ప్రకాశకులు- బుద్ధవరపు జగ్గరాజుగారు.

శార్దూలములు మత్తేభములుఁజేర ౧౦౫ పద్యములు. రెండుమచ్చుపద్యములు.

మ. స్థిరతం గీర్త్యవకీర్తులేఁటలుచుఁ బృథ్విన్ దేవ యెవ్వాఁడైనన్
మరి కర్మల్ నెరవేర్పఁగాఁదగిన జన్మ బిడ్డి యద్దానికై
సిరియున్ సంతతి బంధుమిత్రు లెపుడున్ జేరంగరా రేరు సు
స్థిరమౌ నీపదభక్తి, ముక్తి, నిడుమా శ్రీ వేంకటాద్రీశ్వరా. ౨౮

శా. ఈవేరాముఁడవా ధనుర్ధరులకుం దీవేమృగేంద్రుండవా
దీవే పావకుఁ డీవె పర్వతములం దీవే గనస్మేరువా
దీవే మత్స్యములందు మెల్ల్గొనలివా దీవేగదామన్మథుం
డీవే వాసుకి బండితుం బవనుడీవే వేంకటాద్రీశ్వరా.

రెండుపుస్తకములలో నచ్చుతప్పులు మెండుగఁ గలవు.
ఈపుస్తకములు కాకినాడలో కవిగారియొద్దనే దొరకును.

---

4. ఆంధ్రమేఘసందేశము—కర్త- వడ్డాది సుబ్బరాయకవిగారు, (1931 సం॥ బి. ఏ. పరీక్షకుఁ బఠనీయము.) ఇందు మొదట (1) కీ॥ శే॥ వేదము వేంకటరాయశాస్త్రులుగారును (2) కీ॥ శే॥ సత్యవోలు సోమసుందరకవిగారును, (3) కీ॥ శే॥ వన్నాల సీతారామబ్రహ్మశాస్త్రిగారును నీపుస్తకముంగూర్చి వ్రాసిన నదభిప్రాయములుగలవు. మొదటిపద్యము.

మ. ఒకయక్షుండు ప్రమత్తుఁడౌటను నిజోద్యోగంబునం దద్విభుం
డొకయేఁ డింటిని బాసి యుండు మన, శాపోద్వృత్తిఁ బెంపేది జా
నకి నీరాడిన పుణ్యవారి సురపున్నాగావనీజాళిదృ
ప్తికిఁ బాత్రం బగుచిత్రకూటమున నుండెం దద్వనివాటులన్.

వెల రు 0-8-0 కవిగారియొద్ద రాజమహేంద్రవరములో దొరకును.

---

5. అచ్చతెలుఁగు ఋతుసంహారము—కర్త చింతపల్లి రామకృష్ణమూర్తిశాస్త్రిగారు (ఈమని-గుంటూరుజిల్లా) దీని తిరువాయిని వచ్చు 6, 7, పుస్తకములును నీకవిగారు రచించినవియే. ఇది సంస్కృతఋతుసంహారశ్లోకముల కచ్చతెనుఁగుపద్యముల పుస్తకము—రెండుమచ్చుపద్యములు.

ఉ. విరిగయిసేఁతలన్ వలపుపెల్లు గుబుల్గొను కీలుగంటులన్
గరముఁ దనర్చు నల్లగిరుగందము నెల్లెడఁ బూయుమేనులన్

బరఁగు మిటార్లు రే మొదల మాటికి మబ్బుల నద్దు లాలకిం
చురవడిఁ బెద్దవా రిరవుఖండి తొలంగిరి సెజ్జగీముకుర్. వర్షర్తు- ౪౦
చ. అదటున బద్ధకంబుగల యుల్లి మిటారపుఁదీఁగెఁ బోండ్లచేఁ
గుదురగు కారుగుబ్బలను గుంకుమపూవుఁ బ్రేంకణంబుచేఁ
బదనుగ మ్రాఁవినప్పునను బన్నాదుఖంబకు మేలికస్తురిన్
గదిసిన మంచిగందముఁ దగన్ గులుకంబకుచుండె నెంతయున్. వసంతర్తు-

విపులార్థసంస్కృతభావములను బరిమితశుద్ధాంధ్రపదములలోనికిఁ దెచ్చుట యిక్కాలమునఁ బొగడఁదగినవిషయము. వెల రు 0-8-0

---

6. ఆంధ్రస్తోత్రమణిత్రయి. ఇందు (1) శ్రీలక్ష్మీనృసింహస్తోత్రము. (2) గోవిందద్వాదశమంజరికాస్తోత్రము. (3) గోవిందచతుర్దశమంజరికాస్తోత్రము ననునవి మూఁడుగలవు. శ్రీలక్ష్మీనరసింహస్తోత్ర మాలయు నకారప్రాసయుతము లగు 25 ఉత్పలములు. అందొక్క పద్యము.

ఉ. అఖిలేంద్రియాహ్వయ మహాబలచోరులచేత రాగసం
ధానత నంధుఁ జేటను హృతప్రవివేకమహాధనుండ న
జ్ఞానదురంధసంతమసనష్టిఁ గుహావినిపాతితుండ ల
క్ష్మీనరసింహ నాకొసఁగుమీ మహనీయకరావలంబమున్.

తక్కిన రెండును దేటగీతములతో నిండినవి. మచ్చునకు-

సీ. ఎవతెనీకాంతనీపుత్త్రుఁడెవఁడునీవు, నెవరు? యెటనుండివచ్చితి యిందుడిగులఁ
చిత్రతరమైనసంసృతి చెడకశ్రద్ధ,నోన తత్త్వంబెఱుంగు భ్రాంతుఁడవు కాక
మరణకాలమురా దుక్కృఞ్కరణమింత, ప్రోవదచ్యుతుభజియింపు మూఢబుద్ధి!
(ద్వాదశమంజరి.)

గీ. అగ్నిరవులగ్రపృష్ఠంబులందుఁ గలిగి, చుబుకయుతజానుఁడై రాత్రి నొక్కచున్నఁ
గరతలపుభిక్ష వాసంబు తరుతలమున, నైననాశామహాపాశ మతనివిడదు.

ఈపుస్తకము వెల రు 0-2-0 సుబోధుఁడు.

---

7. ఆంధ్రబాలరామాయణము- కర్త-పైవారే- వాల్మీకిరామాయణము లోని మొదటి యధ్యాయమునందలి సంక్షేపరామాయణమున కిది తెనుఁగు. అన్నియు గీతపద్యములలో నిముడ్చిరి. మచ్చుచూపుఁడు.

గీ. యౌవరాజ్యాభిషేకత నలరఁజేయ, నిచ్ఛయించెను దశరథనృపతిప్రీతి
నటు జరుగుచుండి నతి దేవి దైవశైక, రామునభిషేకసంభారరాశిఁజూచి
పూర్వపరిదత్తవరయాటఁబూనితాను, దశరథేశ్వరుఁగని యీవిధమునఁగోరెఁ
జనుట రాముఁడువనవాసంబుసేయ, భరతునకునభిషేకంబుజరుపుట" యని

పైమూఁడుపొత్తములును సంస్కృతశ్లోకములతోఁగూడఁ బ్రకటించి యుండినచోఁ జదువుకొనువారికి భాషాంతరీకరణాదులు సులభముగ బోధపడుచుండెడివి.

---

8. ఆత్మార్పణము—కర్త- తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు. కావూరు, గుంటూరుజిల్లా. ఇందలికథ భారతము శాంతిపర్వములోని లుబ్ధకకపోతచరిత్రము. ఇది యొకప్పుడు భారతీపత్రికలలోఁ బ్రకటింపఁబడినది. దానిని ప్రత్యేకముగాఁ బుస్తకరూపమునఁ బ్రకటించిరి. ఇదివఱలో నీకథ ననేకులనేకవిధములఁ బద్యరూపమున రచించిరి. వారిలో వీరి దొకత్రోవ. చక్కని కాగితములమీఁద మంచియచ్చున ముద్రింపఁబడినది గాని, పద్యములపేళ్ళు గాని, సంఖ్యగాని చూపఁబడకపోవుట కొంతపాఠకులకు శ్రమను గల్గించును. మాకుఁ బంపినప్రతిలో ముద్రణమునందు గొన్నిసవరణ లున్నవి. ముఖపత్రము లేదు. వెల లేదు. దీనింబట్టిచూడ నింకను బుస్తకములు ప్రచురింపఁబడలేదని తోఁచుచున్నది. కవిత్వము ధారాళముగానున్నది. సాధ్యమైనంత నిర్దుష్టముగా నున్నది. ఒక్కపద్యము చూడుఁడు.

సీ. శబ్దార్థములభంగిఁ జంద్రికాచంద్రుల ట్లన్యోన్యమైత్రి నొప్పారుచున్న
మనకాఁపురంబుఁ గన్గొన మూలవిధికెంత కన్నుకుట్టెనొ జగత్కంటకునకు
అడవి మేఁతల మేసి వడియనీళులఁ ద్రావి పరులసొమ్ముల కాసపడక యొరుల
కొకకీడుఁజేతయు నొనరింపక మెలంగు మనజీవితము దైవమున కదెంత
భారమయ్యెనొ పాపంబు పండెనిట్లు
విధివిధానంబు నెదిరించువిధము గలదె
కటకటా నేఁటి కిట్టిసంకటము వచ్చె
నెట్లు దీని భరింతు దిక్కెవ్వ రబల.

---

9. శ్రీవైష్ణవతిరుమాళిగ-కర్త- కీ॥ శే॥ ఎస్-సూరత్తాళ్వారు అయ్యంగార్-(తిరిచినాపల్లి సెంజోసెఫ్ కాలేజి తెలుఁగుపండితుఁడు) "ఇదియొక భారత సంప్రదాయగ్రంథము. ఇందు యజమానుని దినచరి, ఇంటియందలి వారలు తనయిష్టానువర్తిగ నడచుకొనుటలఁ జేయుట, విద్యాభివృద్ధి స్త్రీ బాలవృద్ధవివక్షత లేక అందఱును సకాలక్రమముగ సద్వ్యయనముచేయుట మొదలగునిమయములచే మృదుమధురశైలియందు వ్రాయఁబడియున్నది. భారతవిలక్షణమును దెల్పును. ఇది భారతీయు లందఱుఁ జదువఁదగిన గ్రంథము. అందఱికి సాక్ష్యగలదు" అని ప్రకాశకులు వ్రాసిరి దీనివెల రు 0—8—0 ఎస్. కే. వకుళాభరణముగారు, 22 పచ్చయప్ప మొదలివీథి, కోమలేశ్వరము పేట, చెన్నపురిలో దొరకును.

---

10. పతివ్రతావిభవము- ఇదియును సైకూరత్తాళ్వార్ అయ్యంగారిచే రచియింపఁబడినదియే. వెల రు 0-6-0 "ఇది మహాపతివ్రతామహాత్మ్యము. ఇందు పతిభక్తిని ప్రధానముగా గొని ఆవ్రతమును ఏలోపములేక అనుష్ఠితము జరిపి స్త్రీపురుషుల కిరువురకును బ్రహ్మలోకపదవిని ప్రాపించిన యిరువదినాలుగు పతివ్రతలచరిత్రలను శబ్దకాఠిన్యము వదలించి అన్వయకాఠిన్యమును, కష్టము లగు సంధులను మాన్పి నవరసభరితము లగు శబ్దాలంకారములతోను ప్రసిద్ధలఘుసమాసములతోను దీర్ఘసమాసములను దప్పించి చదువువారికిని రుచికరముగాను మనోహరముగాను విరచింప యత్నించితిని...ఇందు శబ్దదోషములు సాధ్యమైనంతవఱకు రాకుండునట్లు సమర్థింపఁబడును... ఇందలి చరిత్రలు వేదవేదాంతభారతరామాయణపురాణగ్రంథములనుండి యేర్చికూర్చబడినవి" అని కవిగారు తెల్పిరి.

---

11. బ్రహ్మసూత్రసారసంగ్రహవిమర్శనము:—కీ॥ శే॥ ముట్నూరి గోపాలదాసుగారిచే రచియింపఁబడినది. దీని పీఠికలో గోపాలదాసుగారు "శ్రీవేదవ్యాసవిరచిత బ్రహ్మసూత్రములకు శ్రీశంకరయతీంద్రులవారును, రామానుజాచార్యులవారును భాష్యమును వ్రాసియున్నారు...వేదాంతతీర్థ వేదాంతవాచస్పతి...శ్రీమాన్ కందాళై శేషాచార్యులుగారును, రాయబహదర్ శ్రీవద్దిల్లూరి జగన్నాథరావుగారును సరి అయిన ఆంధ్రవ్యాఖ్యానము వ్రాసియున్నారు. వాటిని నేను కొంతవరకు చూచినాను. అందు రామానుజాచార్యులవారు

వ్రాసిన వ్యాఖ్యానములో వేదశిరోపనిషత్తులచేతను పరబ్రహ్మమని ప్రతిపాదింపఁబడి అద్వైతులచేత కొనియాడఁబడుచు అనేక గ్రంథరాజములందు వ్రాయబడియున్న ప్రత్యక్షైకత్వమును చేతనుఁడైనను అనంతదుఃఖములకు పాత్రుఁడై దాదాపుగా ఒకమిరుగుడుపురుగువలె ఉపమాన మిచ్చి ప్రత్యక్షైకత్వమునకు పరబ్రహ్మమునకును సంబంధములేదని వ్రాసినారు. జీవేశ్వరులకుగల భేదశ్రుతులన్నియు యీప్రత్యగాత్మపరమాత్మలకు సమన్వయించి వ్రాసినారు. చాలావిపరీతము తోఁచబడి నేను యీసూత్రములకు తగిన అర్థమును శ్రుతిస్మృతులచేతను వ్రాసియున్నాను." అను మొదలైనవి లిఖించిరి. గోపాలదాసుగారు తమరు రచియించిన యీగ్రంథము ముద్రణములో నుండఁగనే కాలధర్మమునొందుటకు మేమెంతయు చింతిల్లుచున్నాము. కాకినాడ ముట్నూరి చిదంబరశాస్త్రిగారియొద్ద దొరకును. దీనివెల రు 0—8—0.

---

12 రామనిర్యాణము- నాటకము. గ్రంథకర్తలు బ్ర॥ రామకృష్ణసుబ్రహ్మణ్యకవులు. (గారావఝ్ఝుల రామకృష్ణశాస్త్రిగారు, అక్కపెద్ది సుబ్రహ్మణ్యశాస్త్రిగారును) వీరు తిరుపతి వేంకటేశ్వరకవుల శిష్యులఁట. వీరిలో సుబ్రహ్మణ్యకవిగారు సంగీతసాహిత్యములను, అవధానప్రజ్ఞను గడించినవారు, చిత్రపుకాగితపుబనులు, అష్టోదియములు, వేణుగానము, మొదలగునవి గురుశుశ్రూష చేయకయే నేర్చిరఁట. ఎంతటికఠినపద్యమైనను వినినంతనే మరలఁ జదువఁగలనేర్పుగలిగినవారఁట. ఇట్టి మేధాశాలి కీర్తిశేషులయినట్లు తెలియుచున్నది. ఈనాటకము 5 అంకములు గలది. ప్రత్యంకమున రంగవిభజనము చేయఁబడినది. కథ పేరువలననే తెలియవచ్చును. ఉత్తరరామాయణము. ఇంద్రాదిదేవతలు శివుఁడు మొదలగువారు రాముని వైకుంఠమునకుఁ గొనిపోవ యత్నించుట. యముఁడు మునివేషమున రామునికడకువచ్చి బ్రహ్మరహస్యమును జెప్పుట. ఆమాట లితరు లెవ్వరు విన(గూ)డదని ముని చెప్పుట. రాముఁడు—

చ. శరణని దేవదేవుపదసారసయుగ్మము నంటుగాక సా
గరమునఁ గ్రుంకుఁగాక సురకాండము యుద్ధము వచ్చుఁగాక మే
మిరువుర మాడుమాటలు నొకించుక విన్నను గన్నవాని మ
స్తకనిశితాసిధారలను ఖండనఁజేతు దయావిహీనతన్. ౼౼ ।

అని ప్రతిజ్ఞ చేసి లక్ష్మణుని ద్వారముకడ నెవ్వరును రాకుండఁ గాపుంచుట. అంతలో దుర్వాసముని వచ్చి రాముని జూడఁగోరుట, లక్ష్మణుఁడు మునికోపమునకు వెఱచి రామునొద్దకు రహస్యసమయములో నేగుట మొదలు గాఁగల కథ యిందువర్ణింపఁబడినది. సుబ్రహ్మణ్యశాస్త్రి గారురచించిన సందర్భోచితములగుకీర్తనలు తుట్టతుదఁ జేర్చినారు. కవిత్వముసందర్భోచితముగ నున్నది. "పాటలాధరరంభఁ బాయఁగావలె నాదుపడకకనుచు" రాక్షసుఁ డన్నను మీటుగానే కనఁబడుచున్నది. "తనవిడిదికి రంభ ననుపవైతి" అని కిగ్గాడియసుర చేత సూరన్నగారు గూఢముగాఁ బల్కించిరి. అభిప్రాయభేదము లుండ వచ్చును. శ్రీరామనిర్యాణము విషాదాంతము కాకపోదు.

ఉ. తమ్ముఁడవైతి పుట్టుకను దాసుఁడవైతివి సేవచేతఁ గా
ర్యమ్మొనరించుపట్లఁ బరమాప్తుఁడవైతివి రాజనీతి వా
క్యమ్ముల నాలకించుతఱి నైతివిశిష్యుఁడ వట్టినీదుకం
ఠమ్మును జేతులార నకటా వధియించి సుఖింపనేర్తునే.

ఇందుఁ గంఠమ్మును వధియించి యనుటకంటె "తెగవ్రేసి" అనుటయుక్తమేమో.

మ. హరకోదండవిఖండనోద్భవజయశ్యామామనోహారిభా
స్వరహస్తగ్రహణోత్సుకాయ విభవే సద్భక్తహృద్వాసినే
ధరణీజాకుచకుంభలిప్తవిలసత్కస్తూరికాసౌరభో
త్కరసంవాసితవక్షసే నమ ఇదం కల్యాణసంధాయినే.

చ. వయసు గతించె నీధరణిభారముఁ దాల్పఁగశక్తిలేదు ని
ర్దయ నిదె మృత్యుదేవత కరాళము విప్పి గ్రసింపనుండె నా
ప్రియమగు తమ్ముఁడా మడసెఁ బెద్దలుగూడ నసించి రింకనో
నయవిదులార యేలఁదగున్యాయము దప్పక కోసలావనిన్.

మ. అదియే కోసలదేశభూషణ మయోధ్యాపట్టణోత్తంస మ
ల్లదియేరామనివాససౌధ మవె రథ్యల్ వారలే పౌరు ల
ల్లదె మత్తేభతురంగగోష్ఠ మదె క్రీడారామ మయ్యారె నా
కిది దర్శింపుటకన్న భాగ్యమిఁక వేఱేలేదు తర్కింపఁగన్.

"బలిమి ధన్వంతరిని బాధించు" "పగను రాత్రిఁ బవళ్లు ప్రశంస సేతురు" ధన్వంతరి యనియు రాత్రిందివములు అనియు నుండిన బాగని తోఁచుచున్నది. "కరాళముఁవిప్పి గ్రసింపనుండె" కరాళమును విశేషణముగాఁ జేయుట మాకిష్టము. "మత్తేభతురంగగోష్ఠము" మత్తేభములను దురంగములను గట్టునవి గోష్ఠములనుట ప్రాఫమేమో కాని స్థలోచితముగానుండునా! "తారకలే రసబుల్లు గాఁగ" ఇందుఁ బ్రమాదముండవచ్చును.

కవులు "మేనిమాహాత్తమును వ్రాసినవెంటనే యచ్చొత్తింపుట తటస్థించినది. దానిచే దీని నితరకవులకుఁ బండితులకుఁ జూపి లోపాలోపములను సవరించుకొను నవకాశము లేకపోయిన దనిరి. కావున మాకు సందేహములుగానున్నతావులు సూచించితిమి.

ఈగ్రంథము కావలసినవారు గుంటూరుజిల్లా, అనంతవరము, రామకృష్ణ సీతారామకవులకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

వెల 0—12—0.

విజ్ఞాపనము.

ఈసంచికతోఁ బాఠకులకు 18 వ సంపుటములో మూఁడుసంచికలందియుండును. దయచేసి తాము పంపవలసిన చందాలను వెంటనె పంపుదురని కోరుచున్నారము. అందఱునుగూడ నొక్కొక్క సంవత్సరముచందా తప్పక పంపినచోఁ దత్కాలమునఁగల యిక్కట్టులుగొన్నిపాయును. పాఠకులభాషాభిమానవిధానమయమున విశదముకావలయును.

క॥ అ॥

ముసలముద్గరశూలములు మాన్పి చకుము కీబందూఖులఁ ధరింపఁ బాటిసేయు
వరుస గీర్వాణము ల్వదలించి వేవేగఁ దురకమాటలు నేర్ప కలుగు మీాఱ
మీారు దేవత్వము వహించి మీా(ఱలేరు)
*మీారలునునొంకు విధమున రాదు, భద్ర. ౫౮
సూకరరూపంబు సూచనవినిగదా విడిచిపెట్టిరి మిమ్ము వెరవెఱంగి
బలి బిచ్చమెత్తిన బాఁపండ వని కదా విడిచిపెట్టిరి మిమ్ము వెరవెఱంగి
ఢిల్లీశ్వరునకైన యల్లుండ వని కదా విడిచిపెట్టిరి మిమ్ము వెరవెఱంగి
పాఱిపోయెడివారిఁ బట్టరాదని కదా విడిచిపెట్టిరి మిమ్ము వెరవెఱంగి
కాకయుండినఁ దురకలఁ గడచిపోవ
గలరె మీావంటివారలు క్రమముతోడ, భద్ర. ౫౯
శేషావతారవిశేష మెక్కడఁబోయె లక్ష్మణార్యునకు సలక్షణముగ
శంఖచక్రాన్వయసంజ్ఞ మెచ్చటఁ జెల్లె భరతశత్రుఘ్నుల కరయ భువిని
లోకమాత్రాఖ్య యేలోకంబులకుఁ జేరె భూపుత్త్రికిని నెన్న భూమిలోన
నాదినారాయణాహ్వయ మదెందులకేగె రామాఖ్యగలమీాకు రమణతోడఁ
దురకలెల్లను దొరవని సరకుగొనక
మండపాగారముల మట్టుమనలి రహహా, భద్ర. ౬౦
చెక్కులు నిమురక సీతాలక్ష్మిశాదులఁ గని యూరకుందురే మనసునిలిపి
పాఱిపోవఁగనైనఁ బట్టలు నాకక విడుతురే వైష్ణవవితతినెల్ల
బాదూకులు బుజాలపై నిల్పి కొనిపోక (యరుగ) నిత్తురె వసిష్ఠాదిమునుల
ముక్కులుగఁ అవసీ మును మొనగట్టి పోనిత్తురే కపినాయకోత్తములను
మొగలుబచ్చాల కగపడఁదగదటంచుఁ
దాఁగిపోయితి రిఁక నేటిదొరతనంబు, భద్ర. ౬౧
పురలక్ష్మి నురవడిఁ జెఱపట్టి గిడులో వనలక్ష్మి కరపల్లవములు నులిమి
గంగను గదిసి వేగమె ధైర్యలక్ష్మిని జేకొని ధనలక్ష్మి చెట్టపట్టి
రాజ్యలక్ష్మిని సంగరమునఁ బెండిలియాడి ధాన్యలక్ష్మిని నరదార్ల కిచ్చి
ఘనగజాంతలక్ష్మి గైకొని వేవేగఁ గీర్తికాంతకుఁ గులగిరులొసంగి
నట్టి"దంసాను"శిక్షింప నలవిగాక
యడుగుకొంటివి నృపతులఁ గడుపుకొఱకు, భద్ర. ౬౨

---

*మీారులను రొండ్లువిధమున ననరాదు—మూ.

హరువిల్లు విఱువక వరపుత్రి నియ్యనన్న జనకరా జేమి విచారపడెనో
పరశురాముని భంగపఱుపఁగా నొచ్చిన దశరథుఁ డేరీతిఁ దల్లడిలెనో
మిమ్ముఁ గాపుచేసి యాగము పూర్తిచేసిన కౌశికుఁడేమివ్యగ్రతగానియెనో
వనరాశిఁ గట్టి రావణుఁ ద్రుంచఁగఁ గనిన విభీషణుం డేరీతి వెగడుపడెనో
తురకబలకోటి(గాంచి) యాతురతఁ బోల
వరము వేంచేసినట్టి దుర్వార్త వినిన, భద్ర. ౬౩

వరుసఁ గోడలి దురవస్థలు విన సారెఁ గౌసల్య యేగతి గాంచెనొక్కొ
మీశ్రమ మెల్ల సుమిత్ర యాలించి గాసిలి దుఃఖవారాశిఁ జేరెనొక్కొ
కలకాల మీరీతిఁ గడపఁగాఁ గాలంబు విని విందు లేమని వెఱచిరొక్కొ
గతకాలమునఁ బండ్లు కానుక లిచ్చిన శబరి యేగతిఁ జింత సలిపెనొక్కొ
యహహా భద్రాద్రినుండి మీరరిగి పోల
వరము వేంచేసినట్టి దుర్వార్తవినియు, భద్ర. ౬౪

ఆదిభిక్షునిఁ బెండ్లియాడిన పార్వతి కన్నవస్త్రముల కేమాపదయ్యెఁ
గోరి బాఁపనిఁ జేసికొన్న సరస్వతి కిడుములు వచ్చెనే యిల్లు లేక
కాళ్ళు లేనిఫణీంద్రుఁ గట్టికొనిన యుర్వి కూరు లేదాయెనే యుండుటకును
దనువు లేని వయారిఁ దగిలిన రతిదేవి సుఖపడ దాయెనే సురలు మెచ్చ
బళిర మీవంటిప్రభుచెట్టపట్టి సీత
సకలవెతలకు లోనయ్యె సరవిలోన. భద్ర. ౬౫

పొరుగిండ్ల వెంబడిఁ దిరుగుచునుండు లక్ష్మీదేవి కేమపకీర్తి వచ్చె
సభలలో నేప్రొద్దు సంచరించుచునుండు వాణి కేమపవాద వచ్చె జగతి
వేలార్లు మనువుల కాలయమైయున్న భూదేవి కేమితప్పులు ఘటిల్లె
శివునిఁ బాసి సముద్రుఁ జెందిన పార్వతిసవతి కేమాడిక ల్సంభవించెఁ
తోడు నీడయి మీవెంటఁ గూడియున్న
సీతదురవస్థ లేమని చెప్పఁ దరము, భద్ర. ౬౬

జనకుఁ డిచ్చిన బన్నసర మటంచును జూపి తెల్పు సీతామహాదేవి యిష్ట
జనులతో నార్తిఁ దనతల్లి యొసఁగిన పచ్చలతాళిని పల్కుఁ బ్రాణ
సఖులతో మాళవి సరవిఁ గెంపులనత్తు గని మురియు, బంధు
వర్గంబుతో జాళువావల్లె శ్రుతకీర్తి మేనమామయొసంగె మిథిలయందు
ననుచుఁ గొనియాడుఁ బుట్టినింటిఘనత మెఱయ
వారి నేరీతి నోదార్పవశము మీకు, భద్ర. ౬౭

గుజరాతికెంపులకుంబెట్లు చెవుల ధరించదామెఁ గదయ్య వాంఛదీర
వరుణదేవుఁ డొసంగు వజ్రాలకమ్మలు పెట్టదామెఁ గదయ్య ప్రేమదీఅ
నలకుబేరుఁడొసంగునద్దాలయవికపైఁ దొడుగదామెఁ గదయ్యరొమకలునిండ
గట్న మింద్రుఁ డొసంగు గంటల మొలనూలుకట్టదామెఁ గదయ్యకాంతఁదీఅ
వేడ్క దినముల నడవుల వెంట (మీారు)
త్రిప్పితిరి సీత నూరకె తప్పులేక, భద్ర. ౬౮

తెచ్చితికీర్తిఁ గీర్తివిశారదులగు నిక్ష్వాకువంశోద్భవఘనులకెల్ల
నేలితి వవనిలో నెలమి శంకరగిరి మానను బాదాలు మహాకృతముగఁ
దోలితి వరుల హద్దులు దప్పి రాకుండ భక్తకోటికి ముద్దుభావ మలర
... ...
ఏమి వర్ణింతు మీాచాత్ర మేమనెంతు
లోకులెఱుఁగంగ నీమహాత్మకములను, భద్ర. ౬౯

అలపాకశాసను నైనను యాదించి చేయించు ముత్యాలచేరుచుక్క
రమణతోడుత ధర్మరాజుకు దయపుట్ట నడిగి చేయించు ముత్యాలనత్తు
వరుణదేవునినైన వరుసతోఁ బ్రార్థించు కలకొద్దిఁ జేయించుఁగమ్మజోడు
రాజరాజును (వేఁడు) తేజంబుతోడను నిప్పించు నవరపుఁగొప్పు మురువు
పేదపోణము లివిమైనఁ బెట్టుకున్నఁ
జూపరులకెల్ల నత్యంతచులకఁదనము, భద్ర. ౭౦

ఇల్లు నవ్వులగంప యిల్లాలు చలచిత్త పాన్పు నాగులపుట్ట వదిన జెష్ట
గొల్ల పెంపుడుతల్లి కోడలుత్రాఁగ కూఁతురు పాలుఁబోతు నాతురుఁడు సఖుఁడు
మనుమఁడుతంత్రి కాముకుఁడుకుమారుండుతుయరోగిమఱఁదివంచకుఁడుతండ్రి
యన్న పానఘనుండు వరయనిష్టుఁడు పేఁడి వేసదారివి నీవు వేయునేల
యిన్నియును నాదునెమ్మది నెఱిఁగియుండి
కొలిచితిని మిమ్ము విశ్వాసగుణముదలఁచి, భద్ర. ౭౧

కన్నీరుసీసాలఁ బరఁగ నించినరీతి నెనయఁగప్రపుమూరెత్తుభాతి
వరుసముత్యాలకోవలు గ్రుచ్చినక్రమంబున మల్లెపూసరములుమలఁపుమాడ్కి
విరజాజిపై సుధావృష్టి దోఁగినగతిఁ గస్తూరి పీణీయల్లలుపుపోల్కి
పరఁగనవదాతు (?) గంపలు కప్పినవిధంబు తేనె బానలు తెరలీసినట్లు

నీదు నామామృతంబు నానేర్చినంత
కొల్లలాడెద భక్తులు నుల్లసిల్ల, భద్ర. ౭౨

సర్వ మొఖాసాలు చాలని మీ కిలఁ గట్టడి నేరీతిఁ గడచెనయ్య
బహ్వవసరముల భక్షించు మీ రెట్టు లాక్షప్రొద్దున కోర్చి యుంటిరయ్య
సంగీతసాహిత్యసద్గోష్ఠిఁ గలవార లొంటి మీ రెట్లోడిఁ గుంటిరయ్య
తిరువీథు లెడపక తిరిగెడు మీ రెట్లు కడపదాఁటక ప్రొద్దు గడపితిరహ
వాహనంబులపై నుండువారి కకట
రోడపై నెక్కఁగా నెట్లు కూడెనయ్య, భద్ర. ౭౩

పదియు రెండేఁడుల ప్రాయంబువాఁడవై మించుతాటకను శిక్షించు టెఱిఁగి
రణశూరు లగుదైత్యగణములఁ బరిమార్చి కౌశికు జన్నంబు గాచు టెఱిఁగి
తరములఁ బట్టి యెత్తఁగరాని హరువిల్లు చెఱకుకైవడి నట్లు విఱుచు టెఱిఁగి
సంగరరంగవిశారదుఁడైన భార్గవరాము నవలీలఁ గడపు టెఱిఁగి
దూఱితిని మిమ్ము రోషంబు దొట్టి రిపుల
మదమడంగించునట్టి సమ్మదమెలర్ప, భద్ర. ౭౪

ప్రారబ్ధ మనుభవింపనిభక్తజనముల యాతనల్ త్రుంపఁగ మీ తరంబె
కారణహేతువికారము ల్తప్పించి యధికులఁ జేయ మీ కయ్యతరమె
మిముఁ దొల్లి పూజించి మీవరంబులు గొన్న ధంసాను గెల్వ మీ తాతతరమె
గతజన్మమునఁ బెట్ట గతిలేక పుట్టిన దీనులఁ బ్రోవ మీ దేవుతరమె
యనుచు జనులెల్ల మిము నాడ వినఁగలేక
దూఱితిని నాదు నేరముల్ తొలఁగఁ జేయు, భద్ర. ౭౫

ఈతనా ధంసాకు నెదిరి పోరఁగలేక పాఱిపోయిన రామపార్థివుండు
ఈతఁడా యూరికి వెన్నిచ్చి పోలవరంబు దారిఁ జూపిన సుమిత్రాతనూజుఁ
డీబిడా కలసొమ్ము లిచ్చి మ్లేచ్ఛుల బాధ పతికిఁ దప్పించిన పడఁతిమిన్న
యీతఁడా పగదళం బిదె వచ్చె నని చూపి భయముపుట్టించిన పావనియని
పల్కుదురుసామి మిముఁ జూచి ప్రజలు కార్య
వరుస తెలియఁగ కోపింప వలదు తండ్రి, భద్ర. ౭౬

పిఱికివాఁ డంటిఁగా కఱకుదానవులను గర్వమడంచిన ఘనుఁడ నిన్ను
లోభివాఁ డంటిఁగా లోకంబు లెఱుఁగంగ లంకదానము సేయు రాజ నిన్ను
బలహీనుఁ డంటిఁగా బలిమి సముద్రుని బాణాగ్రమున నిల్పు జాణ నిన్ను

పెట్టివాఁ డంటిఁగా వెరవెఱుంగని క్రోఁతిగములచే వారిధి గట్టిపట్టి
మిమ్ము లోకోపకారార్థ మెన్నఁబూని,
దూఱితిని గాక మీవంటి దొరగలండె, భద్ర. ౨౭

అలకుచేలుని చేరఁ దటుకులు భక్షించి సంపద లొసఁగిన సరసగుణుఁడ
గజరాజు మొసలిచే గాసిలి మొఱవెట్టఁ గాచి రక్షించిన కమలనాభ
కలఁడన్నఁ బెన్నుక్కఁగంబములోనుండి వెడలి బాలుని గాచువీరవరుఁడ
తలఁచిన ద్రౌపదితలఁపు వెంబడి మానభంగంబు గాచిన ప్రభువరేణ్య
లోభివంటిని బగరకు లోఁగితంటిఁ
బిఱికి వంటిని నేరక యుఱికితంటి, భద్ర. ౨౮

ఖగతుఁడై బహుఫణార్భటిఁ జేర వచ్చిన కాళీయుదైత్యుని గావలేదె
సీతను జెఱఁగొన్న పాతకాగ్రేసరు ననుజుని శరణన్న మనుపలేదె
మీశరణార్థియై మెలఁగి కావు మటన్న కాకాసురునితప్పు గడపలేదె
* * * * * * *
పృథివి శరణాగతత్రాణ బిరుదుగలుగు
దొరవనుచు మిమ్ముఁ బలుమాఱు దూఱినాఁడ-భద్ర. ౨౯

పితృకార్యమునకునై పినతల్లి కోరికె వెఱవక తీర్చిన వేల్పు నిన్నుఁ
బదరేణువ నహల్య పాపంబులెడఁబాపి విభునిఁగూర్చిన సత్యవిభుఁడ నిన్ను
దగఁ గన్నఁ బగవానితమ్ముని లంకలోఁ బట్టంబు గట్టిన ప్రభుఁడ నిన్ను
ఘను సుబాహుని బట్టి ఖండించి కౌశికుసవముఁ గాచిన సర్వసముఁడ నిన్ను
భక్తలోకోపకారార్థపరుఁడనగుచు
దూఱితిని నాదు నేరంబుఁ దొలఁగఁజేయు-భద్ర. ౩౦

చిలుకకు మాటలు చెప్ప రామాయని చేడియ మోక్షంబు చెందలేదె
వరుస దాపులుదోఁచి వాల్మీకియు మరమరాయని మీకృపఁ బ్రబలలేదె
పతిశాపగతినుండి పాదరేణువుసోఁకి పాషాణమింతియై పరఁగలేదె
* * * * * * *
పృథివి శరణాగతత్రాణబిరుదు నీదె
కాక యితరుల కెందైనఁ గలుగఁ గలదె-భద్ర. ౩౧

కండె నేమో నాదుకఠినచిత్తమునందు నిలిపిన నీపదనీరజములు
అంటె నేమో నాదునఘలేశ మాత్మలో సంచరింపఁగ మేనఁ జెమటలూరి

సోఁకెనేమో నాదుచుఱుకులోఁజూపులు చూచుచుండఁగముఖసుందరంబు

* * * * * * *

సామి యిఁక నేరములు నీరసంబు చేసి

కాచి రక్షించు సత్కృప గడలుకొనఁగ-భద్ర. ౧౨

కల్లలాడితినని కోపింపఁ బోకుఁడీ యవని మీదివ్యనామామృతంబు

పీఁటి బుచ్చితినని వింతగాఁగనకుఁడీ కృతులందు మీగుణకీర్తనములు

కాదుచేసితినని కంటకపడకుఁడీ మీఱి మీదివ్యకథారసంబు

ఎఱుఁగఁబల్కితినని యెగ్గుగాఁ గనకుఁడీ మహిని మీమహత్కర్మంబులెల్లఁ

బంచి పెట్టితి నని కోప గించవద్దు

సరస మీపద్యముల్ చెప్ప సంతతంబు-భద్ర. ౧౩

వేయికన్నులుగల్గు వేల్పుతేనికి నైనఁ గనుఁగొనరాని శృంగారరూప

వేయినోరులుగల్గు పీతులకంటికైన వచింపరాని యనంతనామ

వేయిచేతులుగల్గు వేఁడివేల్పునకైనఁ (బోల్ప) రా నబ్బని పుణ్యమూర్తి

వేయిరీతులుగల్గు వేదంబులైనను బ్రస్తుతిసేయ నేర్పడనిచరిత*

తగుదు నని నాదు మూఢచిత్తమున నిన్ను

నిల్ప శక్యంబె నావంటి యల్పునకును-భద్ర. ౧౪

వనిపెట్టితేనొక్క పవనుఁడు చనుదెంచి యరిబలంబులను జక్కాడలేదె

సెలవిచ్చితే నొక్కబలిమిని నీలుఁడు నని విరోధులఁ దెగటార్పలేదె

యానతిచ్చిన నొక్కయంగదుఁ డెనుకేఁగి పగతురయసువులు పాపలేదె

* * * * * * *

స్వామి సాత్త్వికరూప విచక్షవరుల

†నోర్చితిరిగాన తురకల యెదుట దొంత-భద్ర. ౧౫

నలనీలకుముదసేనానాయకోత్తముల్ బలసి ముంగల బరాబరులు సేయ

హనుమయు జాంబవ దంగదాదులు నిల్చి యంచలంచలను జోహారులిడఁగ

వరుస సుగ్రీవగవయగవాక్షకులు నొరసి మిన్నంటి చామరలువీవఁ

బరమభాగవతఖేచరసిద్ధచారణుల్ జయజయశబ్ద..ములు నుడువ

సురలు విరులు గురియఁ బోలవరమునుండి

భద్రగిరి కేఁగు వేడ్కను బ్రస్తుతింప-భద్ర. ౧౬

---

*నాల్గవచరణము—నిప్పుడుతికె యరాని బ్రాజనుపులనునుకైనను నెర్పడనిచరిత్ర. అని.

†నోర్చితి గాక తుర్కులనెదుటికెల్ల-మూ

అంగ వంగ కళింగ బంగాళ నేపాళరాజుల కెల్ల శ్రీరాములాజ్ఞ
గూర్జరకర్ణాట కుకురకొంకణచోళరాజులకెల్ల శ్రీరాములాజ్ఞ
చోటసింధుమరాటలాటమత్స్యవిదర్భరాజులకెల్ల శ్రీరాములాజ్ఞ
పాంచాల సౌరాష్ట్ర బర్బరమగధాంధ్రరాజుల కెల్ల శ్రీరాములాజ్ఞ
దివ్య తిరునాళ్లకు సమస్తదేశవరులు
రావలయు నంచుఁ జాటింపఁగా వలయును. భద్ర. ౮౭

శ్రీరామచంద్రులు సీతాసమేతులై వచ్చిరి భద్రాద్రివాసమునకు
జయనామవత్సర చైత్రశుద్ధాష్టమి తరవాతిదినమందుఁ దగవివాహ
మరయమార్గమునందు నెరయసత్రములు బల్చలువపందిరులు వెచ్చనీజలములు
శీతోదకంబులు చిక్కని మజ్జిగల్ నిమ్మపండ్లరసంబు నీరుచల్ల
లాదిగాఁగల్గుద్రవ్యంబు లమరఁజేయ
వలయునని వేగఁబంపుఁడీ వాయుసుతుని, భద్ర. ౮౮

తిరిగి రాముఁడు భద్రగిరికేగువార్త లాలించెనా వజ్రి తాళీలొసంగు
నవనిజాధిపుఁడు భద్రాద్రిఁ జేరుట వినఁగల్గెనా జముఁడు చౌకట్లొసంగు
దశరథాత్మజులు స్వస్థానంబు కరుగుట వినియెనా వరుణుండు మణులొసంగు
భరతాగ్రజులు నిజపురము కేతెంచుట లెఱిఁగెనా ధనముధనేశుఁ డొసఁగు
ననుచు నలనీలజాంబవదాంగదాదు
లమరి యున్నారు శుభవార్తలరసిచెప్ప, భద్ర. ౮౯

కలిమిచే విబుధులఁ గానసేరనివారి వారించు గుణశాలి వదినెగారు
నెఱిఁ బేదనైనను నిల్చి చేపట్టియు ధీరునిఁ జేయుపత్నీలలామ
పతితాత్ము నైనను బావనుగాఁజేయు గుణవతి ముద్దులకూఁతు రరయ
నవివేకు నైన విద్యావంతునిగఁ జేసి గురురూప మొనరించు కోడలన్న
నిట్టిసంపత్తి గల మిమ్ము నెఱిఁగి భక్తిఁ
గొలిచితిని వేగ నాకేమి కొదవయింక, భద్ర. ౯౦

దయశాలితల్లి యుదారసాహసుఁ డప్ప భూభారకుఁడు శయ్య పుష్పబాణుఁ
డరయఁబుత్రుఁడు శీతకిరుఁడు మఱంది వాసవసూను డిష్టుఁ డైశ్వర్య యుతుఁడు
నెచ్చెలి దేవమౌని దలంప మనుమఁడు రత్నాకరం బిలు రమణ నెన్న
రిణశూరుఁ డన్న సారసనేత్రి వర్ణింప నవతారమూర్తి వీవవనిలోన
నిట్టి మిముఁగొల్చునామది కితరబుద్ధు
లమర నేర్చునె యెన్నిజన్మములనైన, భద్ర. ౯౧

వరుస విద్యలు చెప్ప వదినె సరస్వతి యాయ పుదయసేయు నన్నయజుఁడు
ముదమీయ నక్షత్రములు మేనయత్తలు మాకిప్పుడింక జందమామమామ
యరసి పాపముఁ బాప నప్ప దివిజగంగ మైశ్వర్యమొసఁగ శ్రీహరుఁడు బావ
మాతల్లి ముల్లోకమాత కల్మషదీనపోషకుఁడవు తండ్రి పోసఁగ నీవు
ఇన్నియును నింట గలుగుట నెఱిఁగియితర
దైవముల వేఁడనా కేల దైవరాయ, భద్ర. ౯౨

బలుసాకు మెక్కి ద్రౌపదిచేత వనములోఁ బాండవావలిని గాపాడినట్లు
నరకిఁ దెచ్చిన పక్షి మాంసంబు భుజించి చెంచుముద్దియను రక్షించినట్లు
అడిగి తెచ్చిన మక్కుటుకులు భక్షించి చెలఁగి బాఁపని ధన్యుఁ జేసినట్లు
పెట్టఁగానని తౌటిరొట్టెకు బతిమాలి ముసలియవ్వకుఁ గీర్తి యొసఁగినట్లు
పూనపాటి నృపాలురఁ బ్రోవఁదలఁచి
తెమ్మకొంటిరో మీ ఖర్చు నిచ్చములకు, భద్ర. ౯౩

గోత్రికులని పాలు కొట్టిపోలేక మీయంశభూతులటంచు నడిగినావొ
పేరుమోసినకట్న మారసికొంటివో శూరులనుచు నండఁ జేరినావొ
మీ నాఖరులలోన మాతిమన్నింటుఁ దెచ్చె నని చూపివ్యయమున కలిగినావొ
స్థలము వంశంబు మీ రొరులని పోలికెఁ బలుకష్టసుఖంబులఁ దెలిపినావొ
యెట్టుదయచేసిరయ్య మీ వట్టుమీకుఁ
బూనపాటికులోద్భవు బానమొఱఁగి, భద్ర. ౯౪

రవికులోత్తమ దశరథ రాజనందన తాటకామదవిమర్దన మునీంద్ర
మఖపరిపాలన, మారీచహర, యహల్యాశాపమోచన, హరశరాస
నవిభంగ జానకీనాయక భార్గవరామ గర్వాపహార సుగుణాఢ్య
పితృవాక్యపాల విపినశైలసంచారక కురంగభంగక కపిపపాల
వాలిమదభేద వారిధిబంధన......
దశముఖకులవనదావ త్రిదశవంద్య, (?) భద్ర. ౯౫

సద్ధర్మచారిత్ర...........శ్రీధరపుణ్యగాత్ర సీతాకళత్ర
కరుణాలవాల శ్రీకరభక్తపాల సన్మునిమానిజాల యంచితసుశీల
పరమపవిత్ర శంబరవైరిచిత్ర వాసరమాన్యగోత్ర విశాలనేత్ర
రఘుకులదీప నిర్గళితకంకర చాప సుందరరూప నిరుపమప్రతాప
రణజయాలాప దైత్యమర్దనకలాప
మానిమానసనసారసమత్తమధుప- భద్ర. ౯౬

రణభీమ దైత్యమారణహోమ పుణ్యకారణనామ వినుతచారణలలామ
వనచార కలితపావనశూర మానిభావనపూర వీరరావణకుఠార
జనరక్ష కృతపుణ్యజనశిక్ష వరభక్తజనపక్ష సత్ప్రియోజననిరీక్ష
జితదోష మానిపూజితశేషశయన వారధిశోష పార్థసారథ్యవేష
సరసగుణధామ రవికులసార్వభౌమ
దశరథసుపుత్ర దేవ సీతాకళత్ర, భద్ర. ౯౭

వరరూపలావణ్య వైభవార్తశరణ్య దేవాగ్రగణ్య పార్థివవరేణ్య
ఘననీరదనిభాంగ ఖగనాయకతురంగ విజితహేమకురంగ వృజినభంగ
మానిమానసభృంగ మథితఘోరభుజంగ పరిపాలితప్లవంగ ప్రణుతగంగ
భక్తవనజమిత్ర పావనచారిత్ర శతముఖస్తోత్ర కౌసల్యపుత్ర
ధర్మగుణసాంద్ర రఘుకులతారకేంద్ర
సవనసంరక్ష యాశ్రితజనసుపక్ష, భద్ర. ౯౮

జలజాక్ష ఘనరాక్షసవిశిక్ష మునిపక్ష రణశూర వనచార రఘుకుమార
యతితోష మునివేష సురపోష మృదుభాష రఘుపుంగవ భుజంగరాజభంగ
శరచాపధర పాపహర భూపకులదీప రతిరాజజయతేజ హితసమాజ
మురభీమ సురసోమ వరనామ గిరిధామ సురపుంగవశుభాంగ సుప్రసంగ
భక్తపరిపాల గుణజాల భవ్యలీల
దివ్యమంగళవిగ్రహ దీనరక్ష, భద్ర. ౯౯

శరణు త్రిలోకరక్షణ మానిసన్నుత శరణు సద్భక్తరంజనచరిత్ర
శరణు విశ్వామిత్ర సవనసంరక్షణ శరణు గౌతమపత్నిశాపహరణ
శరణు మారీచభంజన వార్ధిబంధన శరణు ప్లవంగపోషణముకుంద
శరణు వైకుంఠవాస విశాలలోచన శరణు ఇక్ష్వాకువంశజ మహాత్మ
శరణు వాసవనుత శేషశయన శరణు
శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గహస్త, భద్ర. ౧౦౦

రామదాసాదుల రక్షించినట్టులు నెలమితోడఁ గుచేలు నేలినట్లు
ప్రహ్లాద నారద ప్రభృతిఁ బ్రోచినయట్లు నరవితో ముచికుందు సాఁకినట్లు
అలద్రౌపదికి వల్వలాదుకొన్నట్టులు గజరాజు నవనిలోఁ గాచినట్లు
శబరివిందుకు సంతసమ్ము నొందినయట్లు మహిఁ ఘంటాకర్ణు మనిచినట్లు

నన్ను దయనేలు నేరము లెన్నకవని
మూఢచిత్తుఁడ నవివేకములు హరించి, భద్ర. ౧౦౧

సర్వధా రను పేరిసంవత్సరమునను ధంసాకు వెఱచి యిద్దరికి వచ్చి
పోలవరంబులోఁ బొలుపొంద నైదేఁడ్లు వనవాస మొనరించి వరుసతోడ
శాక్తేయమతయుతు సంహార మొనరించి మంత్రాంగశక్తి యిమ్మహినివెలయఁ
దగఁ బూసపాటి సీతారామరాజు విజయరామరాజుల నరసముగను
విజయసంవత్సరంబున విజయముగను
భద్రగిరికేగి తానయ్యెభద్రముగను, భద్ర. ౧౦౨

మొదలఁ గావ్యము లేశమును బఠింపఁగలేదు శబ్దజాలముల వాసనయెఱుంగ
ధరవిభక్తిజ్ఞానసరణి యేమియులేదు లక్షణశక్తి చాలదు తలంప
గ్రంథశోధకుఁడను గాను వ్యాకరణసూత్రము లవలేశమాత్రము నెఱుంగ
నవని నీదివ్యనామామృతాసక్తిచేఁ బూనితి నీకావ్యబూటకంబు
మున్న నన్ను మరామరాయన్నఘనుని
ఇగిది దయఁ జూడవలయు నాపదలు ద్రోలి, భద్ర. ౧౦౩

నదులు మున్నీటకై యుదనిచ్చి పాఱుచో నెదురేగు మీనము ల్గుములుగూడి
వనవసంతాగమదినములఁ గోయిల్ మొగమిచ్చి పల్లును వగలు గులుక
నరవి మేఘోత్పత్తిసమయంబున నెమిళ్ళు పురివిచ్చియాడు నంబరముగాంచి
సిరిగల్గువేళలఁ బరమదయాళులై పురిబంధుజనములు పూజచేతు
రితరకాలంబులను వార లెగ్గుసేతు
రేమి వివరింతు మాయల సామినేఁడు, భద్ర. ౧౦౪

రమణతోడుత నిభరాహిముఖానుని నేల పుట్టించెనో యిలను బ్రహ్మ
పుట్టించెఁ గాక యీపుడమిలోపల నేల ఫాజిలుబేగని బల్లఁజేసెఁ
బల్లఁజేసినవాఁడు కదవిచాలయొసంగి లీల జాల్టుంగు పేరేల తెచ్చెఁ
దెచ్చినవాఁ డేల దృఢచిత్తుఁగాఁ జేసి ధంసా యను కితాబు ధరణి నొసఁగ
నొసఁగి మిముగెల్చు సాహస మొనర నేల
చేసెనో యని మదిఁ జింతసేయవలదు, భద్ర. ౧౦౫

రమణఁ గౌండిన్యగోత్రపవిత్రుఁడను లింగనకుఁ బౌత్రుఁడను పెద్దనకును బుత్ర
వరుఁడఁ బేరయనామధరుఁడ భల్లావంశ వార్ధిసోముఁడ బుధవర్గ మలర

వలనవేంచేసిన వసన యాస్పదముగా మదిలోన భావించి ముదమెలర్ప
ఘనత వ్యాజస్తుతిగా నొనర్చితి నీనశతక మష్టోత్తరశతము గాఁగ
చిత్తగింపుము హంసంబు క్షీరములను
గ్రాహ్యమొనరించుచందంబు గడలుకొనఁగ, భద్ర. ౧౦౬

కేశవ మాధవ కృష్ణ హృషీకేశ నారాయణ ముకుంద నారదనుత
పద్మనాభాచ్యుత ప్రద్యుమ్న శ్రీధర వామన గోవింద వాసుదేవ
విష్ణోనిరుద్ధ త్రివిక్రమా ధోక్షజ నారసింహ జనార్దన మధుసూద
న యుపేంద్ర సంకర్షణ పురుషోత్తమ హరే దామోదరానంత దానవాంత
యఖిల లోకైకనాథ దివ్యాంఘ్రిపద్మ
ములకుఁ బ్రణమిల్లెదను ముదమలర నేను
భద్రగిరివాస శ్రీరామభద్ర దాస
పోషబిరుదాంక రఘుకులాంబుధిశశాంక. ౧౦౭

జయ రఘుకులదీప జయ దశరథపుత్ర జయ భరతాగ్రజ జయ ముకుంద
జయ తాటకాంతక జయ మఖపరిపాల జయ యహల్యాపోష జయ యుపేంద్ర
జయ హరధనుఃఖండ జయ జానకీనాథ జయ భృగుసుతభంగ జయ కృపాబ్ధి
జయ వనసంచార జయ వాలిమర్దన జయ వార్ధిబంధన జయ మురారి
రావణాంతక సాకేతరమణ నీదు
వలన శతకము వినువారి వలన లుడుగు
భద్రగిరివాస శ్రీరామ భద్ర దాస
పోషబిరుదాంక రఘుకులాంబుధిశశాంక. ౧౦౮

శ్రీ

వరదరాజశతకము.

—। కృష్ణకవిప్రణీతము ।—

రేఫప్రాసయుతచంపకమాలావృత్తములు.

సురనుత మంజుభాష వరసుందరవేష స్వభక్తపోష యా
సురమదశోష సర్వగుణశోభితభూష కృపావిశేష నే
శరణని వేఁడిన న్వినవు సాహసమా చలమా యిదేమి మం
దరధర కుందసుందరరదా వరదా మురదానవాంతకా. ౧

హరిహయుఁ డాదియౌ సురల కందనివాని విరించి మానులు
న్మొరలిడువాని దాసజనముఖ్యులు గొల్చెడువాని దీనుల౯
నరగునఁ బ్రోచువాని నిను సన్నుతిసేతును నన్నుఁబ్రోవు మం
దరధర కుందసుందరరదా వరదా మురదానవాంతకా. ౨

స్ఫురదరవిందనేత్ర యతిశోభనగాత్ర గిరీశమిత్ర సా
గరతనయాకళత్ర వరగర్వమదాసురజైత్ర భారతీ
వరనుతవక్త్ర యోగిజనవందితపాత్ర సువర్ణవస్త్ర మం
దరధర కుందసుందరరదా వరదా మురదానవాంతకా. ౩

గరుడతురంగ శత్రుజనగర్వవిభంగ రమాంతరంగ నే
మొరలనిడంగ నీ కదియు ముద్దా భుజంగశయాన నీకు నేఁ
బరుఁడనె మానినంగ రిపుమద్మతంగజ దోషహారి మం. ౪

వరసఖ దైత్యమర్దన నారదసన్నుత యప్రమేయ శ్రీ
ధర కరుణాపయోనిధి సుదర్శనసాయక వాసుదేవ సా
దరమతి నన్నుఁబ్రోవఁగదె తాపసహృత్కమలాంతవాస మం. ౫

కరకరిఁ జూడ మేర యదిగాదు దయాపర నీదునామ మే
నిరతము సంస్మరించెదను నిశ్చలుఁ డంచని ప్రోవకుండిన౯
వరదుఁడ వన్నమాట కదివైబగునే తగునే రమేశ మం. ౬

సరసిజనాభ వామన ప్రసన్న నిను స్మరణంబు వేఁడినం
బరమకృపాకటాక్షమునఁ బారఁగఁజూడ వదేమిచోద్యమో
హరిహరి నీదుమానసము హా శిల యౌట యెఱుంగనైతి మం. ౭

కరముల నొగ్గి వేఁడి పదకంజము లే మది నమ్మియుండి యీ
చరితము లాలకించుచును శౌరి యటంచని పాటపాడుచున్
స్థిరమతిఁ గొల్చియున్న మదిచింతలు బాప వదేసి బాసు మం. ౮

సరిసరి చాలురా యిటులు సాహసమేలర నమ్మినానురా
విరసము మానరా యిఁకను వేఁడుక నెంచక ప్రోవవేమిరా
సురనుత రార నామనవి సొంపుగ వింపుగ నాలకింపు మం. ౯

చిరమతినై భజింప నను జిక్కులఁ బెట్టియు స్రుక్కఁ జేసినన్
స్థిరమతి నెవ్వరయ్య యిఁకఁ జేరిచి ప్రోచెదు వార లక్కటా
దూర వని నిన్నె నమ్మితిని దోసిలియొగ్గితి నేలుకొమ్మా మం. ౧౦

వరగుణసాంద్ర యోగిజనవందిత భోగసురేంద్ర నీపదాం
బురుహయుగంబు నమ్మినను బ్రోవక వంచన నెంచఁబోకు శ్రీ
హరిహరి నీకిదే యిడెద నంజలి చేకొను మేరుధీర మం. ౧౧

గురుఁడవు తల్లి దండ్రి పతి కూరిమిబంధుఁడు దేవుఁ డంచు నే
నిరతము నమ్మియున్న నిఁక నీ విటు సేయుట పాడియౌనె యో
వరద పరాత్పరా దురితవార్ధి మునుంగకయుండఁ బ్రోవు మం. ౧౨

పరసతులన్ హరించితిని శాస్త్రమెఱుంగక నిక్కి త్రుళ్లితిం
బరధనము న్వినం గొనితి బ్రాహ్మణముఖ్యుల నిందచేసితిం
బరహితమెంచలేని బహుపాపిని నెట్టులనైనఁ బ్రోవు మం. ౧౩

మురుగులు గొల్సులుం బతకము ల్మొలత్రాళ్లును నుంగరంబులు
న్సరిపెణలుం గిరీటములు సాలువు లుత్తరజన్నిదంబులు
న్నరుభుజకీర్తులే నడుగ నొక్కట నీపదభక్తి నిమ్ము మం. ౧౪

హరులను గోరలేదు బిరుదావళు లిమ్మని వేఁడలేదు నే
నరదము లిమ్మటంచు నిను నడ్డముగా నరికట్టలేదు నా
మొఱ విని ప్రోవుమంటి నిఁక మోసము చేయకుమీ యటంటి మం. ౧౫

మరణము నొందు నాసమయమందునఁ గాలుని కింకరాళి నా
నరసను నిల్వ రోగములు చాలఁ బెనంగఁ గఫ ముగట్ట నే
స్మరణ యొనర్తునో పలుకఁజాలనో యిప్పుడె చేతుఁ బ్రోవు మం. ౧౬

శిరము సుదర్శనాయుధుఁడుఁ జిందము గేరు గళంబు నచ్యుతుం
డురము గదాధరుండు భుజయుగ్మము నాహరి నాభిఁ బంకజో
దరుఁడును బాదయుగ్మము ముదంబున శ్రీధరుఁ బ్రోవఁజేయు మం. ౧౭

పురములు సంచరించు నెడ భూములు గ్రుమ్మరువేళ గ్రామముల్
దిరిగెడువేళఁ బల్లెలను దీవ్రముగాఁ జరువేళ రోగముల్
గురుకోసఁగం బిశాచగణక్రూరమృగాదులఁ జేరనీకు మం. ౧౮

దురితవిదూరుఁ డంచు మది దుఃఖములెల్లను ద్రుంతువంచు న
న్గరుణను బ్రోతువంచు నిఁకఁ గష్టముఁబెట్ట వటంచు నమ్మితి
న్నితరము దాసుడై నెపుడు నీకృపఁ జూపుచు బిరానఁ బ్రోవు మం. ౧౯

హరుఁ డసురారికి వ్వరము నర్థివిఁ వేఁడ నొసంగి హస్తముల్
శిరమున నుంచిచూతునన శీఘ్రమె పర్విడి దొండకాయలోఁ
జొరఁబడ దానవుం దునిమి శూలినిగాచిన రీతిఁబ్రోవు మం. ౨౦

సరసిజగర్భుకై సకలసంపద లెల్లను మాని యుంచవై
నరగున సృష్టికారణము సాహన మేర్పడ బోధసేయు నీ
చరితము లెన్నఁగాఁ దరమె శౌరి మురారి హరీయఘారి మం. ౨౧

పరమదయాకరుండవఁట భక్తజనావళిఁ బ్రోతువంట నీ
కరుణకు లోకము న్మనులఁ గాచుకయుండెదరంట వేదము
ల్వరుస నుతించునంట యిటువంటి మహాత్ముని జేరికొల్తు మం. ౨౨

మొర వినలేవొ నీచెవులు మూసుకయుందువొ లేక వింటివో
కరుణఁ దలంచవో దురితకర్ముఁడు వీఁడని యెంచుకొందువో
మఱపున నుందువో తనదుమర్మముగందువొ సాధ్యహార మం. ౨౩

నరగున రావదే నను ససంభ్రమ మొప్పఁగఁ జూడవే మదే
నిరతము వాదె నాపయిని సేర మదే జగదేకవీర దే
వరకును దాసుఁ డంటి గదె వైరమదే మదిరాదె ప్రోవ మం. ౨౪

దొరతనమా నమామి యని దోసిలి యొగ్గియు నిన్ను వేఁడినన్
గరువతనమ్ము ప్రోవఁ దత్తి గాదని యుండు టిదేమిక్రోధమా
బిఱబిఱరమ్ము నాయెడల భేదము కౌస్తుభధామ రామ మం.

వరుఁడను గానురా యిఁక నెపం బిడఁగ న్నను గావవేమిరా
విరసము మానరా యిటులు వేడుక చూచుట పాడిగాదురా
నరనత నేలుకోర యిదె సాఁగిలి మ్రొక్కెదరా సుధీర మం. ౨౬

మరుజనకా వరాక యిఁక మన్ననఁ జూడక రాక వేడుకా
విరసముకా నరేకదర వేఁచుటకా ననుఁబ్రోవకుంటి గా
మఱచుటకా నిరంతరము మర్మము చూచుటకా చిరాక మం. ౨౭

త్వర నిటు రమ్ము నాయనవి లక్షణమే కృపఁ గొమ్ము వింతగా
దురితము లెల్లఁ జిమ్ము నను దుష్టుఁడటం చనఁబోకుసుమ్ము నే
నరులను వేఁడ నమ్ము నిను నాసకలం బనియుండు లెమ్ము మం. ౨౮
శర ణని యంటి నెల్లపుడుఁ జక్కనిభక్తిని వేఁడుచుంటి నీ
కరుణకుఁ బాత్రుఁడంటి నిఁక గాసిని బెట్టకు మంటి నిన్ను నే
మఱిమఱిఁ బాడుచుంటి నవమానము మానుమటంటిఁ బ్రోవు మం. ౨౯
పరుగున రా వదేమి నను బాధలఁ బెట్టు టిదేమి పిల్వఁగా
మొఱ విన వేమి ప్రోవకను మోసము చేసెదవేమి శౌరి నా
నరసకు రా వదేమి నెఱసాహస మేమిర ప్రోవవేమి మం. 3౦
గరుడునిపై వసించి వరకౌస్తుభహారముఁ దాల్చి గట్టిబం
గరువలువన్ ధరించి సొబగైనకిరీటము నుంచి చక్రమున్
దరము నమర్చి దాసుని ముదంబునఁ బ్రోవఁగవచ్చి నిల్వు మం. 3౧
త్వర ననుఁ బ్రోవకుండినను దాక్ష్యని యాన ఫణీంద్రునాన నీ
పరమపదంబునాన సిరికంట వెలందులయాన యింకనీ
చరణములాన ద్వారకుల జంటలయాన నిజంబునమ్ము మం. 3౨
కరుణను జూడరా బిరుదు గట్టితి వల్లది కల్లగాదురా
యరమర మానరా కలుషహారివి నాదురితంబు మాన్పరా
నిరతము నమ్మినాఁడ నను నేరము లెన్నకురా సుధీర మం. 33
మఱవకు నన్ను నద్గుణుఁడ మర్త్యుని ద్రోహిని నీచకృత్యుఁడం
బరధనదారలంగొనెడు పాపిని గోపిని నీపదాబ్జమే
యిర వని నమ్మినాఁడ మది నిష్టముచేసుక ప్రోవుమయ్య మం. 3౪
వరమునిగేయ సర్వసురవందితకాయ సునామధేయ నీ
వరమరసేయ నెవ్వరిఁక హా నను జేరఁగఁ దీతురయ్య నా
మొఱ వినదాయెనా యిటులు మోసముచేయకు భాగధేయ మం. 3౫
వారుణిఁ గృతార్థుఁ జేసితివి యబ్జజునిం ఘనుఁ జేసి తౌర యా
హరిహయు కోర్కెఁ దీర్చితివి యందఱకన్నను నన్ను నొక్కఁ గ
న్నరసియుఁ బ్రోవవయ్య బిరు దప్పను చెల్లును దేవరాయ మం. 3౬
*గురుతర మీనమై జలధిఁ గొబ్బునఁ జొచ్చియు సోమకాసురుం

* ఇక్కడనుండి దశావతారవర్ణనము.

బరువడి వ్రచ్చి వేదము లపారకృపామతిఁదెచ్చి ధాతకుఁ
సురలునుతింప నిచ్చిన యశోనిధి నిన్ను నుతింపనేర మం. ౩౭
సుర లసురుల్ మహానగము సొంపుగఁ దెచ్చి సుధాబ్ధినుంచి వే
నరకను ద్రచ్చుచుండ నది సంద్రము నందు మునుంగఁ గూర్మమై
నరగున వచ్చి వీఁపున వెసన్ ధరియించి సురాళిఁ బ్రోచు మం. ౩౮
వరబలమత్తత న్విబుధవర్గము భీతిలుచుండఁ గ్రూరుఁడై
ధరణిని మ్రుచ్చిలించుకొని ధైర్యములోఁ జను హేమనేత్రునిం
ద్వరను వరాహరూపమున దైత్యునిద్రుంచి విధాతఁ బ్రోచు మం. ౩౯
కరుణ యొకింత లేక సుతుఁ గాసిలఁ జేయుచు నున్న దానవుఁ
ధరనిఁక నుంచరా దని ముదంబునఁ గంబము నందు శ్రీనృకే
సరివయి పుట్టి రక్కసునిఁ జంపియు బాలుని గాచినట్టిమం. ౪౦
సురపతి రాజ్యసంపదలఁ జూఱగఁ గొన్న బలీంద్రుచెంతకు
న్నరగున నేగి వామనుని చందము తోడఁ బదత్రయంబువే
నరకను వేఁడి కైకొని రసాతలమందున వానిఁ ద్రొక్కు మం. ౪౧
కరమున ధరించి సర్వజనపాలుర నెల్లను భీకరంబుగా
నిరువదియొక్క మారులు వధియించి పితాళ్లకుఁ బ్రీతిసేయు నీ
వరబలమెంతు నే భువనవందిత భార్గవవంశరామ మం. ౪౨
ఖరకరవంశజాతుఁ డయి కౌశికుయాగము గాచహల్య శా
పరహితఁ జేసి రుద్రువిలు భగ్నమొనర్చియు సీతనెలి యా
సురులను రావణుం దునిమి సొంపుగరాజ్యము నేలురామ మం. ౪౩
కరకమలంబునన్ హలముఁ గ్రక్కునఁబూనియు దానవావలిం
బొరిగొని హస్తినాపురము బోర్లఁబడంగను జెల్లగించు నీ
వరబల మెన్నవాతరమె వారిజనేత్ర ప్రలంబహంత మం. ౪౪
సరసిజనాభ యోగిజనసన్నుత యాదవవంశమందు నీ
వరమరలేకపుట్టి స్వకులాంగనల న్రమియించి దుష్టులం
బొరిగొని కంసుఁ గం దునిమి పుణ్యులఁ బ్రోదిన యదుకృష్ణ మం. ౪౫
నరగునఁ బూతనం గెడపి చక్రముఁ దన్ని తృణాసురు న్వడిం
బొరిగొని ధేనుకాసురుని పొంక మడంచి ప్రలంబుఁ డాదియా
సురులవధించి గోపకుఁ సుందరుల న్రమియించినట్టి మం. ౪౬

బుచేలువున నున్నిద్రప్రాణికంబై యత్యద్భుతం బగు నొక్క కాళిందీతీరకాంతారంబు ప్రవేశించి. ౧౭

—శ్రీకృష్ణుఁడు వేఁట సలుపుట—

క. పలుదెసలఁ గావు లునిచెన్, బలియుల మృగయులను వీరబలశాసనుఁ డా
జలజాతవత్రనయనుఁడు, బలశాసనతనయుఁ బనిచి వటువేగమునన్. ౧౮

గీ. అతులచాతుర్య మొదవంగ నమ్మహాత్ముఁ
డమర ఘటియించె నవుడు పూర్వాదులందు
సంభవత్తత్త్వమయసంజ్ఞ*నరగఁ జేసి
సకలవిబుధులు వినుతింప సద్వ్య(వ)స్థ. ౧౯

క. దిక్కులఁ గ్రమ్మి ధటుల్ రొదలొక్కుమ్మడిఁ జేయ మృగము లురవడి బెగడెన్
మిక్కుటపుసూ'విశాఖ్యలఁ, బెక్కండ్రనీతకవులు బెదరెడుమాడ్కిన్. ౨౦

క. జలజాక్షునుఱది లెమ్ములు, బలుమృగముల వెదకివెదకి పడఁజేసిరి దో
ర్బల మలర శాబ్దికోత్తము, లలయవశబ్దముల నెమకి హరియించుక్రియన్.

గీ. అలసనత్త్వంబులనసత్త్వములఁ గ్రియా †వ
రాళయముల స్వరాదుల నవ్యయములఁ
దా నిపాతంబులుగఁ జేసి ధరఁ దదంత
సంగ్రహోయత్తమతి యైనసాధుమౌళి. ౨౨

గీ మాన్యుఁ డైనట్టి యాధ్వనిమార్గవేది, లక్ష్యమూలంపుధ్వని నవలంబనంబు
చేసి హరియించె మిక్కిలి వాసిగాంచు, తనకృతిత్వము మర్మవేత్తలునుతింప.

క. కరమరుదు కృష్ణమేఘం, బురుతరశరవర్షవైభవోదగ్రముగా
ఖరవైశ్వానరకీలలు, విరళతలే కన్నియెడల వే కననయ్యెన్. ౨౪

గీ. అవ్యయప్రకాశ మ‡విభక్తికోజ్జ్వలం, బగళితోరుసత్త్వ మంతకార్య
కరము నాదు మెలఁగ సురుచిరతద్ధిత, కృద్గణంబు దహనకీలితంబు. ౨౫

వ. ఇటు మృగయావిహారంబు కొంతప్రొద్దు గడపి చాలించి యమ్మింముమాయలాఁడు రాజార్హంబు లగు నామిషంబులతోఁ బరివారంబు హరిప్రస్థంబునకుఁ బోవఁ బంచి విశ్రాంతివ్యాజంబున సర్జునానుచరుండై కమలాననవరమహంససీలకంఠసంసేవితం బై శుకముఖసుకవికరసముకభోగయోగ్యంబై తనుభవశ్రాంతిసంస్వాపహరణప్రవణం బై శరద్రాకాశశాంకకళంకచ్ఛా

*అలరఁజేసి-మూ †పరాశ్రయములు-మూ. ‡విభక్తికోజ్జ్వలం-మూ.

యాచోరప్రభాభరంబై తెలిదీవివైఖరిం బరిహసించు నొక్కకాళిందీనదీ
సుందరపులినతలంబున విశ్రమించి. ౨౮

క. కనియెం బద్మదళాక్షుఁడు, కననివిననిమేలుసుమముఁగల ప్రియురాలిం
గనికనఁగరాని చంచలఁ, దనులత యచలంపుకోచిఁ దల మనుదానిన్. ౨౯

— శ్రీకృష్ణుండు కాళిందిని జూచుట —

క. ఉపమానభావమును దన, కపకారముగాఁగఁ దలఁచు నవఘన మగుచుం
దపముఁ బలు *కాఁకఁ దనరై, తపియింపుచునుండునట్టి తపనతనూజన్.

క. కనికని నిరతిశయానం, దస్థిత్వ(ము) గాంచి యేని కమలదళాక్షుం
డెనలేనిముదముఁ గొనుచున్, మనమునఁ గాళిందిరూపమహిమము వొగడున్.

గీ. ఏతదపఘనసంగతి నెట్టిముదము, †విషయువర్గంబుఁ గైకొని వెలసె దానిఁ
గాంచుఁబున రేతదంగసంఘటనగలుగు, భాగ్యమెన్నఁటికబ్బునప్పటికిమగుడ.

చ. సరసిరుహాననంబుఁ గొని సన్ముఖసీమ గృహీతవాచమై
బరఁగఁగ శ్రోత్రియత్వమునఁ బాటిలి పూర్ణతపంబుసేయుఁగా
సరసిజగర్భ! యీయువిదచక్షుఁదనం బొనగూర్చునేర్పు నీ
కరుదు ఘటిల్లెఁ గా కరయ నల్పతపంబున నిట్టి దబ్బునే. ౩౧

ఉ. సారసగంధిమధ్యమము సంఘటియింపఁగ యోగ్యవస్తుసం
భారము లేమినో యిది యభావముచేసితె పద్మజాత నీ
నేరుపు నెట్టు లెన్నఁగొన నేరఁగ నయ్యెద దానిమీఁదటం
జేరి వసింపఁజేసితివి సిబ్బెపుగుబ్బలు గొప్ప‡క్రమ్మడిన్. ౩౨

గీ. ప్రస్ఫురద్వ్యక్తిసంబంధబలముకలిమి, నుల్లసించె నలంకృతు లెల్లఁ గాన
లలనయుత్తమకావ్యంపులక్ష్మి యనుచు, నవనిరసికులుగొనియాడుటరుదుగాదు.

గీ. అమథనావిలసింధుమధ్యప్రభూత, పద్మవాసిని యాశరత్పద్మనయన
వ్యక్తిసుందర§తాన్యకృతాఖిలోరు, భూషణాత ముఖ్యకృతిలక్ష్మిఁ బోలునింతి.

సీ. ఇది మన్మథోన్నత్యహేతు వౌటఁ దలంప మదికింపులొనరించుమరున దంతి
దంతిగా దిది మృదుత్వంబు చాలఁ జెలంగ మరునిచేతమెలంగు విరులబంతి
బంతిగా దిది కెందుపట్టుగా మిం చెలుంగ సోఁకలీనెడు మేలుసోగమెఱపు
మెఱపుగా దిది సిల్కుడొలుపుమై దనరారమానసప్రియభావ మానునంచ

*కాఁతి-మూ. †విషయ-మూ. ‡క్రొమ్ముడిన్-మూ. §తాశ్యకృతా-

యెంచఁగా దిది ఘనరుచినందికొనఁగ, మధురనాదానువృత్తిచే మాన్యపికము
పికముగా దిది తెలికంటిబెళుకు లెనయ, నతులసౌందర్యదివ్యరత్నాకరంబు.

వ. మఱియుఁ గబరీజలధరమాలికయు నలికచంద్రరేఖయు నిరీక్షణచంచరీకావ
ళియు భ్రూమనోరమయుఁ గపోలశోభావళియు నాసికాకనకమాలయుఁ
గర్ణశ్రీకలితయు నధరమధుసుతియు హాసకౌముదియు సుముఖశాలినియుఁ
గంధరామత్తకోకిలయు వాగమృతధారయు దంతమౌక్తికమాలయు బాహాకు
సుమితలతయు హస్తాంబురుహయుఁ గుచబంధురయుఁ దనుమధ్యాంచితయు
రోమాళిభుజంగవిజృంభితయు నాభీవిపులయు జఘనమకాభిరామయు నూ
రుదండకమండితయు జంఘాప్రభోపరంజితయుఁ బాదలలితయు నంగలతా
చపలయు గుణమణినికరయు నగుచు వృత్తరత్నాకరకృతి నగుచున్న ది
వ్యాంగనకాంత, యేముద్దుగుమ్మకైన నసహ్యగా *నమ్మమ్మ యని మనమ్మున
ఘనంబుగాఁ గొనియాడుచు నక్షితవయావృందు దండనుండు నాఖండల
నందను వీక్షించి యిచ్చంచలాక్షి యుదంతం బాద్యంతమ్ముఁ దెలిసి రమ్మా
పొమ్మా యని వినోదంబుగ ముదంబుగాఁ బలిచిన. ౩౬

—శ్రీకృష్ణుండు కాళిందికడ కర్జునుని బంపుట—

క. సిరికి నలవడనిశోభా, భర మిాయింతికి నెనంగుఁ బద్మాక్షునకే
తరుణి యిది గృహిణి గాఁ దగు, నరుణా శిరమెక్కి యుండు టబ్బు ఘనోల్లన.

గీ ఇట్టిసౌందర్య మొనరించునట్టిధాత
కమరు నక్షీర్తి యీాయింతి హరికిఁ గూర్చ
మిక్కుటంబుగ జగములో మెఱయుఁ గాని
యన్యునకుఁ గూర్చ నయశోబ్ధి నది యడంగు. ౩౭

క. ఈగతి నద్భుతరసనం, రౌగిహృదంతరములోన నులిదఁ బొగడుచు న
†భోగిశతల్పునను పున, నాగుణధుర్యుండు వేగ నరుగుచు నచట. ౩౮

సీ. నథయందుఁ బండితనంస్తృతవాణిక్రైవడి మహానరసిజోఖలను హంసి
వలె నభఃస్థలమున జిలుగుఁజందురుపోగవడువున నవమేఘపటలి మెఱపు
చెన్నున నాలయసీమఁ బ్రదీపంపుఁ గళికవైఖరి బోదె నలరుతీవె
చెలువునఁ దనుపున ఫలశాఖపోలికఁ, ‡బరమకావ్యంబున వ్యక్తిమాడ్కిఁ

---

* నమ్మును-మూ. † భోగిపర్యంతమునను పున-మూ. భోగిపరి యుండు అని కవిభావమేమో. అది యసాధువు. ‡ పరము-మూ.

బులినతలమున మెలఁగెడుపొలఁతిఁ జేరి, తరళలోచనవలనిసత్కార మంది
తుందిలానందమునఁబొందిసుందరదన, వదనమీక్షించిమాధుర్య మొదవఁబలికె.

క. కలికి నీనామ మెయ్యది, జలజానన కన్నవారిన-జ్ఞలు కీద్రు
క్షులు హేతువేమి నీవీ, పులినంబునఁ దపము సేయఁబూనెదు మరికిన్. ౪౧

గీ. తేఁటియంటనికుసుమంబు తేట దోఁచు
నీదురూపంబు గనుఁగొన్న నిర్మలాంగి
యర్హవరకాంక్ష దేవతాప్రార్థనంబు
సేయుచుండెద వని నాదుచిత్త మొదవె. ౪౨

గీ. తన్వి యిచ్చుటఁ బరమసాధనతఁ గాంచుఁ
దనువిలాసంబె యితరసాధనము లేల
యరసి చూడుము పండితురాలవైన
ఘనఫలావాప్తి *బోధనకన్నఁ గలదె. ౪౩

క. నా విని తమ్ములనేలెడు, దేవునిగారాపుఁబట్టి తేటమొగమునన్
ఠీవి నునునగవుసిగ్గులు, తావుకొని మెలంగ నింద్రతనయుని కనియెన్. ౪౪

గీ. †జ్ఞాతృతాధర్మమున కధిష్ఠాన మరయ
నీకురూపంబు ‡గాకున్న మేదినీశ
యాభిరూప్యప్రసిద్ధమాహాత్మ్యమునకు
నధికరణ మాట మాననీయత వహించు. ౪౫

ఉ. కావున నాయుదంత మవికారగుణాకర చిత్తగింపు మే
దేవుఁడు సాయగేస్తుఁడయి తెల్విఁ జగంబుల కెల్ల §నీను న
ద్దేవుఁడు నన్నుఁ గన్నతఁడు దీమరిపాలిరమాధినాథుఁడౌ
దేవునిఁగా వరించుకొను ధీ కొని యిట్టి వ్రతంబు సల్పెదన్. ౪౬

గీ. అసితరుచి యమునానది కధిప నేను, జన్మదేశైకతనె సహజన్మఁగాను
నామధేయంబుచే నేని నరవరేణ్యా, తత్సహోదరిఁగా నన్నుఁ దలఁపవయ్య.

గీ. కర్ణిమిత్రదయాంభోధి నీరజాక్షుఁ, డనఁగ నెఱిసన్మి మదిలోన వతని నునిచి
నాయథాశక్తిఁ గొల్చుచున్నాను నేను, భాగ్యమెట్టున్నదో కానిపార్థివేంద్ర.

క. ఎన్నఁడు పద్మాక్షుఁడు ప్ర, సన్నుండయ్యెడునొ కోర్కె సఫలతఁగొను టెం
తెన్నఁటికో తెలియదు నిన్, గన్నారం గంటిఁ గంటిఁ గన్నా సుఖముల్.

* బోదన-మూ. † జ్ఞాతతా-మూ. ‡ గాకున్న-మూ. § నీను.

గీ. అనుచుఁ గన్నీరునించుచు నాననంబు, మిగులవాంచినయాతీవెమెఱుఁగుఁబోఁడిఁ
జూచి తలయూఁచి యానందవీచిఁ దేలి, ప్రాఁచిదొరబిడ్డ యా*చైత్రరోచి కనియె.

గీ. నిరతిశయ మైననీమేని నెఱిమెఱుంగు, నిర్మలంబైన నీభక్తినిష్ఠఁ గూడి
రయము విరాజిల్లఁ దక్షరగ్రహముఁ గూర్చ', దక్షరగ్రహములవకు నత్త్వవులకు.

క. అని పల్కి ఱలికి యనుమతి, గని తూరుపువాఁటి వేల్పుఁ గనినయుదారుం
డనితరలబ్ధామోదం, బని తలయూఁచుచును వేగ హరిఁ గనవచ్చెన్. ౧౨

క. †వచ్చిన పచ్చెలు వచటికి, వచ్చి(న)కార్యంబు రూపవైఖరి మదిలోఁ
బొద్బింబు లేనిభక్తియు, ముచ్చటకడి యడుగ సకలమును వినుపించెన్.

చ. దెలికలవార్త యిట్లతఁడు చెప్పినఁ దప్పక యాలకించి యా
జలరుహపత్రలోచనుఁడు చక్కఁగ లేనగుఁబువ్వునీటిచే
నలఁతఁ దొలంగుప్రేమమున నాననపద్మము కన్నుదోయి మే
లొలయఁగ నింతిఁ జూడ మది కొప్పగునం దొగి నేగి యచ్చటన్. ౧౪

—శ్రీకృష్ణుఁడు కాళిందిం గొనిపోవుట—

క. శృంగారైకాశ్రయమా, నంగననెమ్మేను చూచి హరి నవరసపా
రంగత ‡మగుననుభూతిచె, లంగఁగఁ దా మెలఁగె నబ్బురంబు దలంపన్.

సీ. నీలాభ్రమునఁ జాలు నెఱికపుజిగిజాలు మేలు నవ్వఁగఁ జాలు మేనివానిఁ
జలత లేక లసించు తొలివాఁటిబలుమించు నొప్పు నేరము లెంచు నొల్లెవానిఁ
దొలుత వేళ నెసంగు జలజాతములరంగు గలకన్నుల బెడంగు గనెడువాని
నమృతధారలు చిల్కు నట్టిచందురుకుల్కు, నగెడు నవ్వులతల్కు మొగమువాని
లచ్చి పేరాదిగలపేరు మచ్చవానిఁ, గౌస్తుభకిరీటముఖభూష్యాభరణవాని
సుడికి నీడగు నొకవాలు వడయువాఁ, డిందుకన్యానఁ గన్నగోవిందుఁ గనియె.

గీ. కనియు క్రొనసితరహృద్ధ్యానఘటితనర్త, దేశనంతరదీవ్యత్తదీయదివ్య
రూపజాలంబులోనఁ దద్రూపమపుడు, మిళితముగఁ గొంత సేపింతి మిన్నకుండె.

క. అంతటఁ గాంతకు లక్ష్మీ, కాంతుని నిజరూపగరిమ గనవయ్యెఁ దదే
కాంతి(క)దృష్టిప్రభావత, కాంతఁ బురందరునికట్టి పోనఁగుట చేరన్. ౧౮

చ. హరి నిజరూప మాత్మ ముదమారఁగఁ గాంచినకాంచనాంగికిం
బరిచితిఁ జెందవయ్యె నభివాదనవార్తలు నంస్తవక్రియల్

---

*చిత్రరోచి- †వచ్చి యున్నవలనవచటికి ‡ మగుననుభూతి క్రొననీరశవ్యా-మూ.

కరము మనంబులోపల సఖుండనిభక్తి కుదిర్చ లజ్జకున్
హరిహరి యాటుఁ గవని చుట్టికచాకచి నఘుటిల్లఁగన్. ౫౯

గీ. వెలఁది "యభ్యాగతః స్వయం విష్ణు"రితి వి
చారసాంగత్య మొనరఁగఁ జలదపాంగ
వీక్షణాంభోజమాలికావిసరములను
బూజ యొనరించె నాజగత్పూజితునకు. ౬౦

గీ. కృష్ణునరుది దనచెంతఁ గీలుకొనఁగఁ
జూపుముఖచంద్రుఁ డప్రకాశత వహించె
నిమదక్రేఁగంటిచూపులు నీలవేణి
రుచివిలాసంబు దన్మిత్త్రరుచి గొనంగ. ౬౧

గీ. అంబుజాననదనుఁ జకోరాక్షి యనుట, నిజముగాఁ జేయఁదలఁచి యోసీరజాక్షు
వదనచంద్రుని బాయ కవ్వారిగాఁగ, బారుకొనఁజేసెఁ దనదృక్చకోరకముల.

చ. అపుడు ముకుందుఁ డింతిఁ గని యంబుజమిత్త్రతనూజ నీదు ని
త్తపము ఫలించె రమ్మనుచుఁ దబ్బిల లేనగుమోము గ్రమ్మఁగాఁ
* దపనతనూభవం జెనుట తద్దయుఁ గృష్ణ రథంబునిడఁ దాఁ
గృపనిముకొంచు ధర్మజునికేళిపురంబున కేఁగె నిమ్మఁగన్. ౬౩

కం. అచ్చట నారాజనకస్మచ్చట దెలియంగఁ జేసి భూపతిమదిలో
ముచ్చట దీరఁగఁ గొన్నాళ్ళచ్చపుఁ బ్రేమమున నిలిచి యనుపతియాంతన్.

కం. పురమున కేగుతలంపున, నరవరునానతి గ్రహించి నలువారఁగ న
న్నరుఁ డోష్ఠ్రాని చతువేష్టల్, పురణింపఁగ డాయఁజేరి భూపతిఁ బలికెన్

గీ. అనఘుకృతి యపార్థ మగునేని యండిత
హృదయమునకుఁ బోలె హితము గాదు
నాకుమదికి నెపుడు నరుఁ బంపు మటుగాన
నన్నుఁ బంపి రాఁగ నరవరేణ్య. ౬౬

వ. ఇట్లు బావయగు తొవకొమ్మత్తొలంగుడు బావబిడ్డబిడ్డనిచే †సోమాసుల
పెట్టుంబెట్టుపట్టి తనవెనుకటి రాకకు నాకతివడసి యతంపు రా ‡వయ్యోద్ధ
కేల్గొరబిడ్డ ప్రామిష్ఠ సామ్రుబరణి గన్నకన్నెఁ గొని నిజపరివారపరివృ
తుండై కదలి సంద్రంపుటగడిత పడయు బెడంగుప్రోలుమేలుబాతికిం జని

* తపనతనూభవకా జయ ఋ. రూ. † సోమా ౧౦ ‡ సత్యానకేష్ణాజిష్ణ

యెంతయు సంతోషంబార నయ్యుదంతంబు నిజాంతరంగములకు నెఱింగించి తదనుమతి రిక్షనుడువులఁ దెలియం బ్రోడతోలిపుట్టువుజన్నిదంపువారులఁ బౌరుల రావించి నిరస్తదోషతిమిరంబును సుగుణవర్తియు సుగ్రహాస్నేహంబు నగు నొక్కసుప్రకాశ వివాహముహూర్తం బేర *ద్వాసరభాసురం బని నిశ్చయింపించి సర్వజనులం దసముచ్ఛనంబునకు రా నియమించి మీఁదటి †తర్కచక్రవర్తిం బిలిపించి తత్ప్రాలంకారంబునకు నియోగించిన. ౬౭

గీ. అన్నివింతల కాస్పదం బగుపురంబు, నందు నేవింత ఘటియింప నలఁదు నేర్చు
నయిన నత్తఱిఁ బౌరకృత్యం బొనర్చె, నతులచాతురిఁ గొన్నిపదార్థములకు.

వ. అంత. ౬౮

సీ. వేవెలుంగులు గల్గు విన్నాణి వేలుపు ముపోఁకుములు నిల్చ గొప్పగద్దె
ముత్తోంటివలుకులు మొనయు వేసము వాఁడు తమ్ములనగియుచుతిథ్థుతేఁడు
సుడివాలు పేరింటిపులుఁగు నేడునొయూరి పండ్రెండురూపులబలిమికాఁడు
కడలియిల్లటపల్లు బెడఁగు బల్లుడికన్న పగలుగావించు నేర్పరుల మేటి
లెక్కపేరింటిగుల్లుంబుదక్కుజోదు, చుట్ట మంతటి కనఁ దగుదిట్టసామి
చాయకైవడి వెన్వెంటఁ జాయరాగఁ, గూఁతు పెండ్లికిఁ జనుదెంచెఁ గూర్మిమిగుల.

గీ. పెండ్లియఖిల ప్రమోదంబుఁ బెనుచుజగతి, సకలజగములతండ్రిపెండ్లి మనసఁగఁ
బిలువకున్ననుఁ బిలిచిన నెలమి రాక, యుండువారు జగంబుల నెందు టరిది.

క. పంకజలోచనునవ్వారి, సంకోచాభావ మొనర సర్వజనంబుల్
పొంకముమీఱి మెలంగఁగఁ, బంకజనాభోదరంబుభాతిం గనియెన్. ౭౨

సీ. చతురాగమానూనసారస్వతస్ఫూర్తి లోకచోట నానంద మొదవఁజేయఁ
‡జతురాత్మకతినదర్శన ఘోషవైఖరి లోకచో మోదంబు నిక్కఁజేయఁ
జతురుదాత్తకవిత్వసాధునిస్వానంబు వీనుల కొక్కెడ వింత యొసఁగఁ
జతురభినయసమంచన్మేదురధ్వను లోకవంక సంతసం బొప్పఁజేయఁ
జతురనల్పమహావాద్యవితతినాద, మంజిమం బొక్కదిక్కున ముదికుసర్వ
సద్దిరద్దిర యోహోహో హెయాంభళిర, యవుదునాదాత్మ బ్రహ్మమయ్యె బురము.

క. అతిరిక్తవ్యక్తులకైవడి, నకృతాఖిలదోష యోగ మయి సుగుణాబై
తుకవులవక్కులు ముదమిడ, సకలజనుల కచట బ్రహ్మానదనలె నేమో. ౭౪

*ద్వాసర. †తర్కచక్రవర్తి. ‡జతురాత్మకదర్శనఘోష.—మా.

ఉ. సందడి జాల భూ(వ)వరసంతతభూషణపద్మరాగముల్
పొందగు సందునం జివురుబోఁడె లటంచు గజంబు లూని యా
స్వాదుచు మీఁదికింబఱుప నూర్ధ్వకరంబున నిల్చె నవ్విరా
నందులు లేక తప్పుచులు సాఁకును రక్తవితానరోచులన్. ౭౭

సీ. వితతవజ్రోపలావిరళకీలితములై యున్న వీథులు పంకమునకుఁ జొరవు
బహుళమహోదారభద్రేభదానవారాపగాపూర్ణంబు లయ్యె నిపుడు
బహుళమహోదారభద్రేభదానవారాపగల్ పయిఁగ్రమ్మ సమితనృపతి
సంబాధహేతుకసంఘర్షణచ్యుతచారుసౌవర్ణభూషణరజంబు
లెనయు నవి పంకమై *నెరెటేర్లఁబోలఁ, దక్షిణంబునఁ దద్వృత్తిఁ దాల్చెవీథు
లంతటనపంకతవహించె సమిత †జన్మి, బహుళసమ్మర్దజనితోష్మ బలముకతన.

గీ. లక్షణాఢ్యగుణస్థూలలక్షులందుఁ, దనరె స్వసమర్పణము పరార్థంబుగాఁగ
సకలకృతలక్షణులయందు నధివసించెఁ, జెన్నుగ స్వసిద్ధికై పరార్థేప్స మచట.

క. చిత్రవ్యక్తుల నట వాఙ్చిత్రాభి‡వ్యక్తు లేమి చిత్రం బగునే
చిత్రవ్యక్తులఁ జిత్రము, చిత్రధ్వనిమయుత నర్థచిత్రత మెఱయన్. ౭౮

— శ్రీకృష్ణుని మంగళస్నానము. —

ఉ. అంతట గర్గముఖ్యు లగునట్టి మహీసురు లెల్ల వచ్చి శ్రీ
కాంత సమీపవర్తి యయి కానఁగనయ్యె ముహూర్తవేళ మీ
రింతట జాగు మానఁ దగు నిచ్చ శుభార్థపుమజ్జనంబుపై
నింత వసింపఁ జేయు మన నీహిత మొప్పఁగ మాధవుం డొగిన్. ౭౯

క. అంజనగిరితుల్యుం డని, రంజనుఁడు జగంబు లెల్ల నంజలు లిడఁగాఁ
గుంజరగతి వచ్చుచు న, భ్యంజనమున కతులపీఠి నాసీనుఁడుగన్. ౮౦

ఉ. వన్నెలు మీఱఁగఁ గొన్నచెలువం గొని పొంగుచు నస్మదాదులం
గన్నయనాదిపూరుష యఖండమహోదయ యిట్టిపెండ్లి నీ
కెన్నఁగఁ దన్మహామహిమనే కద గాన ధరింపు మామె నం
చన్నలినోద్భవాదిసుర లచ్యుతునాఁదలఁ బెట్టి రక్షతల్. ౮౧

చ. దరము దరంబు నిచ్చు రొదఁ దాల్చను దా సరిగాదు వీణ వ
ల్లరియుఁగ మేళవింప నగు నస్ఫురితాక్షర మద్ది సాటియే
సురుచిరవర్ణసన్మధుర సూక్తిగళంబుల కంచు నెంచ న
వ్వరమునిచెంత నంగనలు పాటలు పాడిరి నేర్పు మీఱఁగన్. ౮౨

* నెరెటిర్లబోల. † జన్మ. ‡ వ్యక్తిలేమి.